www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
గురువారం 10 జూలై 2025
సంపుటి :07 సంచిక : 44 , పేజీలు : 12 వెల:రూ.5/-



## నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే తన లక్ష్యం

- అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు జూలై 09:**
బేలాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం

# నమ్మి ఓట్లేస్తే సీమకు నీళ్ల తరలిస్తారా




- నీటి వాటాలపైమీరేం చేశారో..మేమేం చేశామో తేలుద్దాం
- అసెంబ్లీ కాదంటే..మీ ఫామ్ హౌజ్‌లో చర్చకు మేం రెడీ
- నిపుణులను కూడా పిలుద్దాం..వారి సమక్షంలో చర్చిద్దాం
- మాజీ సిఎం కెసిఆర్‌కు సిఎం రేవంత్ సవాల్

**హైదరాబాద్,జూలై9( వెలుతురు):**
తెలంగాణ ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే ..వారిని వంచించేలా కేసీఆర్ నీళ్ళు రాయలసీమకు ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ జాతిపిత అని చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు కదా.. తెలంగాణలో ఆయనకట్టు– ఎందుకు తగ్గించారని ప్రశ్నించారు. నల్గొండకు కోతలు... రంగారెడ్డి కి నీళ్ళు ఇవ్వలేదన్నారు.. గోదావరి నీళ్ల రాయలసీమ తీసుకుపోతే తప్పులేదని అన్నారని చెప్పారు. పొద్దున్న క్లబ్.. రాత్రి ఐతే పబ్బుల్లో చర్చ చేయాలని చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు.. కేసీఆర్.. మీ సుదీర్ఘ అనుభవం తీసుకుంటామని సీఎం పునరుద్ఘాటించారు. మీరు ఏ రోజు చెప్తే.. ఆ రోజు సభ పెడతామని.. స్పీకర్ అనుమతితో నిపుణులను పిలిచే వెసులు బాటు చేస్తామన్నారు. రాజకీయాల్లో ఎలా ఉన్నా.. నిపుణుల అభిప్రాయాలు కూడా సభ నుంచి ప్రజలకు తెలియాలన్నారు.. కేసీఆర్.. ఎప్పుడు అంటే అప్పుడు సభ పెడతామని పునరుద్ఘాటించారు. 9 ఏళ్లలో మీరు చేసిన నిర్ణయాలు.. ఏడాదిన్నర లో మేము చేసిన ప్రయత్నాలు సభలో చర్చ పెడదామన్నారు. మంచి వాతావరణంలో చర్చ చేద్దామని.. ఎవరి గౌరవానికి భంగం కలగకుండా చూసే బాధ్యత తనదని సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్...మీరు రండి. నిపుణులను పిలుస్తాం. మా డాక్యుమెంట్ సభలో పెడతాం. మీరు సూచన చేయండి..



## జగన్‌తో కలసి తెలంగాణకు మరణశాసనం

- ములాఖత్‌లతో కృష్ణా జలాల వాటాకు తిలోదకాలు
- జగన్‌తో అంటకాగి ప్రయోజనాలు దెబ్బతీసిన కెసిఆర్
- బేసిన్లు లేవు..భేషజాలు లేవంటూ కొంపముంచిన గులాబీ బాస్
- ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో సిఎం రేవంత్ వ్యాఖ్యలు
- పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడంతోనే సమస్యలన్న ఉత్తమ్

అవసరం అనుకుంటే మార్చుకుంటాం. కేసీఆర్.. ప్రతిపక్ష నాయకుడు. ఆయన ఆరోగ్యం బాగుండాలి అని నేను కోరుకుంటున్న. ఆయన కొడుకు మాత్రం నేనున్న అంటారు. మీ కుటుంబ సభ్యుల లొల్లి ఉంటే కుల




## ఆర్ బి వి ఆర్ ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ లో శిక్షణ పొందిన ఏ.ఎమ్.వి.ఐ ల పాసింగ్ ఔట్ పెరేడ్

- RBVRR తెలంగాణ పోలీస్ అకాడమీ లో శిక్షణ పొందిన 96 మంది AMVI ల పాసింగ్ ఔట్ పెరేడ్ లో ముఖ్య అతిథిగా హాజరైన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్..
- AMVI ల నుండి గౌరవ వందనం స్వీకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ..

**హైదరాబాద్ వెలుతురు జూలై 09:**
రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి రవాణా శాఖ లో పలు కీలక పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు తీసుకుంది ఇప్పటికే 113 AMVI పోస్టులు, 54 రవాణా కానిస్టేబులు పోస్టులు ,10 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు ప్రక్రియ పూర్తయింది.. 113 AMVI పోస్టులకు 96 మందికి మార్చ్ 11.2025 న శిక్షణ ప్రారంభం.. నాలుగు నెలల శిక్షణ తర్వాత నేడు 96 మంది AMVI



## ఫలించిన సిఎం రేవంత్ అభ్యర్థన


- తోణం యూరియా సరఫరాకు నడ్డా ఆదేశం



**న్యూఢిల్లీ,జూలై9( వెలుతురు):**
యూరియా కోటా పెంచాలని ఇటీవల దిల్లీ పర్యటనలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తిపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఎరువుల కొరత లేకుండా రాష్ట్రానికి సహకరిస్తామని తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర అవసరాల మేరకు ఎరువులను సరఫరా చేయాలని కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా ఆదేశాలు జారీ చేశారు. యూరియాను సాగేతరాలకు మళ్లించకుండా చూడాలన్నారు. అన్ని జిల్లాలకు యూరియా పంపిణీ చేసేలా చూడాలని సూచించారు. అలాగే, రాష్ట్రంలో యూరియా

## ఆధ్యాత్మిక జీవనంతో పాటు.. ప్రకృతి వ్యవసాయం

- రాజకీయాల నుంచి తప్పకున్నాక అదే నా ప్రాధాన్యం
- హోంమంత్రి అమిత్ షా ఆసక్తికర వ్యాఖ్యలు



## నమీబియా పర్యటనలో మోడీ

- ఆ దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం

**న్యూఢిల్లీ,జూలై9( వెలుతురు):**
నమీబియా పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారాన్ని అందుకున్నారు. 'ఆర్డర్ ఆఫ్ ది మోస్ట్ ఏన్షియంట్ వెల్‌విట్షియా మిరాబిలిస్' పురస్కారాన్ని నమీబియా అధ్యక్షురాలు నెతుంబో నంది-ద్వైత్వా బుధవారం ప్రధాని మోదీకి అందజేశారు. ఈ అవార్డు అందుకున్న తొలి భారతీయ నేత మోడీ కావడం విశేషం. 2014లో అధికారం చేపట్టినప్పటి నుంచి మోదీకి ఇది 27వ అంతర్జాతీయ పురస్కారం. ఐదు దేశాల పర్యటనలో భాగంగా చివరిదైన నమీబియాలో ప్రధాని మోదీ ప్రస్తుతం



## కర్నాటక సిఎం మార్పు ఊహాగానాలు

- ప్రియాంకతో డికె శివకుమార్ భేటీ



**న్యూఢిల్లీ,జూలై9( వెలుతురు):**
సిఎం మార్పుపై ఊహాగానాలు చెలరేగుతున్న వేళ కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బుధవారంనాడు న్యూఢిల్లీలో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ప్రియాంక గాంధీని కలుసుకున్నారు. కర్ణాటకలో సీఎం మార్పు అంశంపై కొద్దిరోజులుగా పార్టీలో రాజకీయాలు వేడెక్కుతున్న నేపథ్యంలో డీకే సమావేశం ప్రాధాన్యతను

## పారదర్శకంగా మైనింగ్ ప్రక్రియ

- మైనింగ్ ఆదాయంపై పూర్తి అకౌంటబులిటీ
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్య

**న్యూఢిల్లీ,జూలై9( వెలుతురు):**
ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకున్న చర్యల ద్వారా మైనింగ్ పక్రియ మొత్తం పారదర్శకంగా జరుగుతోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మైనింగ్ ద్వారా వచ్చే ప్రతి పైసకు అకౌంటబిలిటీ ఉంటుందని ఉద్ఘాటించారు. గతంలో ఇల్లీగల్ మైనింగ్ జరిగేదని విమర్శించారు. బుధవారం ఢిల్లీలో డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ వర్క్‌షాప్‌లో



## కల్తీకల్లు ఘటనలో మరొకరు మృతి

- ఐదుగురు నిర్వాహకుల అరెస్ట్
- మృతుల కుటుంబాలకు కోటి పరిహారం ఇవ్వాలన్న ఈటెల



**హైదరాబాద్, జూలై9(వెలుతురు):**
కల్తీ కల్లు కేసులో ఐదుగురు నిర్వాహకులను బాలానగర్ ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కల్లు కాంపౌండ్లు నిర్వహిస్తున్న నగేశ్ గౌడ్, బి. శ్రీనివాస్ గౌడ్, టి. శ్రీనివాస్ గౌడ్, టి.కుమార్ గౌడ్, తీగల రమేశ్‌పై కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. నిర్వాహకులకు సంబంధించిన ఐదు షాపులను

## అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం




- నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్కుకోసం 790 ఎకరాల స్థల సేకరణ
- హడ్కో నుంచి తీసుకున్న రుణాలకు గ్యారంటీ
- మంచినీటి సరఫరాకు రూ.10వేల కోట్ల రుణాల సమీకరణ
- ధాన్యం పాత బకాయిల చెల్లింపులకు రూ. 672 కోట్లు విడుదల
- ఎపి కబినేటీ నిర్ణయాలు మీడియాకు వెల్లడించిన మంత్రి పార్థసారథి

**అమరావతి,జూలై9( వెలుతురు):**
ఏపీ మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం ఏర్పాటు–, నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కు, సరిహద్దుల విస్తరణ తదితర నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. బుధవారం రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. హడ్కో నుంచి తీసుకున్న రుణాలకు గ్యారంటీ ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. తోట చంద్రయ్య కుమారుడికి ఉద్యోగం ఇవ్వాలనే ప్రతిపాదనకు మంత్రివర్గం అంగీకారం తెలిపింది. అమరావతిలో వరల్డ్ ఎకానమీ ఫోరం నిర్మాణ ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసింది. కుళాయి నీరు అందించేందుకు రూ.10వేల కోట్ల రుణాల సమీకరణకు క్యాబినెట్ అనుమతి

## మామిడి రైతులను పట్టించుకోని ప్రభుత్వం

- కనీస ధరలు చెల్లించకుండా మోసం
- ఏ పంటకూ గిట్టుబాటు ధరలు రావా
- రైతులు రాకుండా ఆంక్షలు విధించడమేంటి
- బంగారుపాళ్యం పర్యటనలో మండిపడ్డ జగన్



## మంత్రుల తీరుపై సిఎం చంద్రబాబు అసహనం

- బాగా పనిచేయకుంటే మాజీల జాబితాలో చేరుతారు
- కేబినేట్ భేటీలో ఘాటుగానే హెచ్చరికలు




**అమరావతి,జూలై9( వెలుతురు):**
మరోమారు మంత్రులకు సిఎం చంద్రబాబు ఘాటు హెచ్చరికలు చేశారు. ప్రజల్లోకి వెళ్లాలని, ప్రభుత్వ కార్యక్రమాల అమలను పరిశీలించాలన్నారు. లేకుంటే మాజీలు కాక తప్పదన్నరు. ఈ మేరకు కేబినెట్ భేటీలో సీఎం చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. కేబినెట్ మంత్రులు.. ఇక రోజులు లెక్కపెట్టుకోండి అని హెచ్చరించారు. ప్రజా సమస్యలపై సరిగ్గా స్పందించ కున్నా.. కార్యకర్త, నాయకులకు గౌరవం ఇవ్వకున్నా.. మీ ప్లేస్‌లో కొత్తవారు వస్తారని మంత్రులకు స్పష్టం చేశారు. ఇక నుంచి మీరు 1995 సీఎంను చూస్తారని

## నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే తన లక్ష్యం ద



ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల జిల్లా ఇన్చార్జి మంత్రి షెడ్యూల్ బిజీ ఉండడం కారణంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించలేకపోయామన్నారు.. కానీ వర్షాకాలం సీజన్ నేపథ్యంలో ప్రజలకు ఇబ్బంది కలగదు అని ఆలోచనతో ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించామని వివరించారు. పెండింగ్లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. పిహెచ్సి భవనాన్ని సందర్శించినప్పుడు కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు మాట్లాడేటప్పుడు ఆలోచించి మాట్లాడాలని హితోవ పలికారు. ఆదిలాబాద్ కు మంచి జరగాలని తన ఆలోచనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కృషితో ఇప్పటికే జిల్లాకు కార్పరేట్ స్థాయిలో సూపర్ స్పెషాలిటీ, పేషంట్ కేర్ ఆసుపత్రులను ఏర్పాటు చేశామన్నారు.. కార్యక్రమంలో మండల నాయకులు ఇంద్రజిత్ మురళీధర్. దత్తానికం రాము రాకేష్ నవీన్ మోరేష్ గణేష్ విజయ్ అశోక్ రెడ్డి కర్ణాకర్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు

## ఆర్ బి వి ఆర్ ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ లో శిక్షణ పొందిన ఏ.ఎమ్.వి.ఐ ల పాసింగ్ ఔట్ పెరేడ్

ల పాసింగ్ పెరేడ్.. నాలుగు నెలల శిక్షణ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన AMVI లకు అవార్డులు ప్రధానం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యక్రమంలో పాల్గొన్న స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, RBVRR తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్తి ,రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ , జేటీసిలు ,రవాణా శాఖ అధికారులు ,పోలీస్ అధికారులు తెలంగాణ పోలీస్ అకాడమీ లో శిక్షణ కార్యక్రమం AMVI మోటార్ వాహనాల చట్టం, తెలంగాణ మోటారు వాహనాల పన్ను చట్టం దాని కింద రూపొందించబడిన నియమాలు వంటి వివిధ చట్టపరమైన నిబంధనలలో శిక్షణ పొందారు. మోటారు వాహనాల చట్టం కింద రూపొందించబడిన వివిధ అనుబంధ నియమ నిబంధనలో కూడా శిక్షణ పొందారు. AMVI లు భారత న్యాయ సంహిత 2023, భారత నాగరికత సురక్ష సంహిత , భారతీయ సాక్షా అదినియం, అనే మూడు క్రిమినల్ చట్టాలలో శిక్షణ పొందారు AMVI లు రోడ్డు భద్రత మరియు రోడ్డు ప్రమాద తనిఖీ రోడ్డు ప్రమాదాల సాంకేతిక విశ్లేషణ, కమ్యూనికేషన్ నైపుణ్యాలు ఒత్తిడి ఎదురుకోవడంలో కూడా శిక్షణ పొందారు.. అకాడమీలో ఏఎంవిఐలు శారీరక దృఢత్వం ఆయుధాల వినియోగంపై శిక్షణ పొందారు రవాణా శాఖలో చేరడానికి AMVI లు సంసిద్ధతను అంచనా వేయడానికి అకాడమీ శిక్షణ ముగింపులో మూల్యాంకన పరీక్షలను నిర్వహించడం జరిగింది రాబోయే రెండు నెలల్లో AMVI లకు మోటార్ వాహనాలలో నూతన సాంకేతికతలు పరిపాలనాపరమైన విషయాలు మరియు క్షేత్రస్థాయి సందర్శనలపై శిక్షణ ఇవ్వబడుతుంది మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ నాలుగు నెలల శిక్షణ పూర్తి చేసుకున్న AMVI లకు శుభాకాంక్షలు.. ఈరోజు సమాజంలో మీరు గౌరవ ప్రదంగా ఉన్నత స్థితిలో ఉన్నారు.. మీరు మీ తల్లిదండ్రులకు గౌరవాన్ని తీసుకొచ్చారు అభినందనలు రాజ్ బహుదూర్ వెంకట రామిరెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీ అంటేనే ప్రత్యేక గుర్తింపు ఉంది.. మీరు ఇక్కడ శిక్షణ పొందారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజా పాలన ప్రభుత్వం లో అనేక ప్రజయుత కార్యక్రమాలు తెచ్చింది.. తెలంగాణ రవాణా శాఖ ప్రత్యేక గుర్తింపు సాధించింది పోలీస్ అకాడమీ లో ప్రత్యేక శిక్షణ తీసుకున్న AMVI లు రోడ్డు ప్రమాదాలు నివారించడానికి మీ శక్తి ఉపయోగించారు.. డెత్ రేట్ తగ్గించాలి ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కల్పించాలి ట్రాఫిక్ ఉల్లంఘన చేస్తున్న వారిపై ఎన్ ఫోర్స్మెంట్ చేస్తూ కఠినంగా వ్యవహరించాలి.. రవాణా శాఖ లో అనేక సంస్కరణలు తీసుకొచ్చి ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తున్నాం AI తీసుకొచ్చి వెహికిల్ ఫిట్నెస్ చేస్తున్నాం మీరు రవాణా శాఖ డిపార్ట్మెంట్ లోకి రావడం వల్ల శాఖ మరింత పటిష్టం అయింది.. దేశ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలలో గాయపడితే క్యాష్ లెస్ ట్రీట్మెంట్ తీసుకొచ్చింది రోడ్డు ప్రమాదాలు నివారించేలా చర్యలు తీసుకోవాలి ఇప్పటికే ఉన్న 300 కి పైగా విధుల్లో ఉన్న వారికి రెండు నెలల చొప్పున శిక్షణ ఇవ్వాలి క్రమశిక్షణ తో ముందుకు పోతూ మన కన్నవారికి ఊరు కి మంచి పేరు తేవాలి చట్టాల గురించి ,న్యాయ సంహిత కోడ్ ల గురించి వారికి అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలి 113 మంది AMVI లు నోటిఫికేషన్ రాగా 96 మంది శిక్షణ పొందారు. శిక్షణ తీసుకున్న వారిలో రైల్వే పోలీస్ ఇతర విభాగాల విధులు చేసిన వారు కూడా ఇక్కడ శిక్షణ పొందారు హైదరాబాద్ నగరంలో ఈవి , CNG, LPG వాహనాలకు ప్రాధాన్యత ఇస్తున్నాం దేశంలో రవాణా శాఖ లో నియామకం అవుతున్న వారందరికీ మీరు రోల్ మోడల్ గా ఉండాలి జిల్లా అధికారులతో సమన్వయం చేసుకుని విధంగా మంచి పేరు తెచ్చుకుంటూ పని చేయాలి గ్రామీణ ప్రాంతాల రైతుల బిడ్డలు వారు అవధులు లేని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.. ముఖ్యమంత్రి పక్షాన, రాష్ట్ర కేబినెట్ పక్షాన మీకు శుభాకాంక్షలు అభినందనలు తెలుపుతున్న..

## ఫలించిన సిఎం రేవంత్ అభ్యర్థన

వినియోగం పెరగడంపైనా నడ్డా ఆందోళన వ్యక్తం చేశారు. 2024-25లో యాసంగిలో యూరియా అమ్మకాలు 21శాతం పెరిగాయన్న ఆయన.. సేంద్రియ సాగు ప్రోత్సాహానికి కేంద్రం సహకారం అందిస్తుందన్నారు. ప్రణామ్ పథకం ద్వారా రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు ఉంటాయని చెప్పారు. రైతులను ఈ దిశగా చైతన్యం చేయాలన్నారు. సేంద్రియ ఎరువుల ద్వారా సాగు విస్తీర్ణం పెరగాల్సి ఉందన్నారు. రసాయన ఎరువుల వాడకం తగ్గాల్సిన అవసరం ఉందన్నారు. అతిగాయూరియా వాడకం కూడా అనర్థాలకు దారితీయగలదన్నారు.

## ఆధ్యాత్మిక జీవనంతో పాటు.. ప్రకృతి వ్యవసాయం

**న్యూఢిల్లీ,జూలై9( వెలుతురు):**

రాజకీయాల నుంచి తప్పుకున్నాక ఆధ్యాత్మికకార్యక్రమాలతో పాటు, ప్రకృతి వ్యవసాయంతో కాలం గడుపుతానని కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజా జీవనం నుంచి వైదొలిగిన అనంతరం భవిష్యత్ ప్రణాళికపై స్పష్టత ఇచ్చారు. వేదాలు, ఉపనిషత్తులు చదవడంతో పాటు- ప్రకృతి వ్యవసాయంపై దృష్టిపెడతానని చెప్పారు. గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల సహకార సంఘాల మహిళలతో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. రిటైర్మెంట్ తర్వాత వేదాలు, ఉపనిషత్తులు చదవడంతోపాటు-, ప్రకృతి వ్యవసాయానికే సమయాన్ని కేటాంచాలని నిర్ణయించుకున్నా. రసాయన ఎరువులతో పండించే పంటలతో వివిధ ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ప్రకృతి వ్యవసాయం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. శరీరాన్ని వ్యాధులకు దూరంగా ఉంచడంతోపాటు- వ్యవసాయ ఉత్పాదకతను పెంచుతుందని అమిత్ షా పేర్కొన్నారు. సహకార శాఖ మంత్రిగా తన ప్రయాణం ఎంతో అద్భుతంగా ఉందని అమిత్ షా పేర్కొన్నారు. హోంశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు ముఖ్యమైన శాఖ ఇచ్చారని అందరూ అన్నారు. కానీ, సహకారశాఖ మంత్రి బాధ్యతలు అప్పగించినప్పుడు మాత్రం.. హోంశాఖ కంటే పెద్ద శాఖ ఇచ్చారని నేను భావించా. ఎందుకంటే ఈ శాఖ దేశంలోని రైతులు, పేదలు, గ్రామాలు, పశుసంపద కోసం పనిచేస్తుందని కేంద్ర మంత్రి వివరించారు.

## నమీబియా పర్యటనలో మోడీ

పర్యటిస్తున్నారు. ప్రధాని హోదాలో ఆ దేశాన్ని సందర్శిస్తుండటం ఇదే మొదటిసారి. ఇక్కడ పర్యటిస్తున్న మూడో భారత ప్రధాని కూడా ఆయనే. ఈ క్రమంలోనే నమీబియా అధ్యక్షురాలితో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించారు. ఆరోగ్య సంరక్షణ, ఇంధనం తదితర రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకునేందుకు ఇరుదేశాలు నాలుగు ఒప్పందాలపై సంతకం చేశాయి. ఈ నెల 2 నుంచి ప్రధాని మోదీ ఐదు దేశాల పర్యటన ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్ దేశాల్లో పర్యటించారు. ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఆయా దేశాల నేతలతో చర్చలు జరిపారు. బ్రెజిల్లోని రియో వేదికగా నిర్వహించిన బ్రిక్స్ సదస్సులో పాల్గొన్నారు. ప్రస్తుత పర్యటనలో అర్జెంటీనా మినహా మిగతా నాలుగు దేశాల అత్యున్నత పురస్కారాలను అందుకోవడం విశేషం.

## కర్నాటక సిఎం మార్పు ఊహాగానాలు

సంతరించుకుంది. ప్రియాంకతో సమావేశంపై డీకేను అడిగినప్పుడు ఆయన మర్యాదపూర్వక భేటీ అని అన్నారు. ఐదేళ్ల పాటు- తానే ముఖ్యమంత్రిగా ఉంటానని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇటీవల తేల్చిచెప్పారు. డీకే, తానూ కలిసి పనిచేస్తున్నామని, పార్టీ ఐక్యంగా ఉందని చెప్పారు. డీకే శివకుమార్ సైతం తనకు మరో దారి లేదని, అధిష్ఠానం నిర్ణయానికే తాను కట్టుబడి ఉంటానని చెప్పారు. కాగా, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో విజయానంతరం చెరో రెండున్నరేళ్ల సీఎంగా ఉండేందుకు ఈ ఇద్దరు నేతల మధ్య అవగాహన కుదిరిందనే ప్రచారం మొదట్నించీ జరుగుతోంది. అయితే అలాంటిదేమీ లేదని ఇరువురూ బహిరంగంగా చెబుతున్నప్పటికీ పార్టీ వర్గాల్లో మాత్రం రొటేషనల్ చీఫ్ మినిస్టర్ ఒప్పందంపై ఎడతెగని చర్చ ఇప్పటికీ జరుగుతూనే ఉంది.

# నమ్మి ఓట్లేస్తే సీమకు నీళ్ల తరలిస్తారా

పెద్దల్లో.. ఇంటి పెద్దల్లో కూర్చొని మాట్లాడుకోండి. ఎర్రవల్లి ఫామ్ హౌస్ కి మా మంత్రులను పంపిస్తా. కేసీఆర్ ఆరోగ్యం సహకరించక పోతే కుర్చీలో కూర్చోండి. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో మాక్ అసెంబ్లీ పెడదాం. మంత్రులు వద్దు అంటే... నేనే వస్తా. క్లబ్బులు.. పబ్బులకు మేము దూరం. చదువుకునే రోజుల నుండి మేము దూరం. గంజాయి బ్యాచు లను అణచివేతకు మెమో వ్యవస్థ ఏర్పాటు చేశాం. ఐతే అసెంబ్లీ.. లేదంటే మండలి... కాదు కూడదు అంటే ఎర్రవెల్లి ఫార్మ్ హౌస్ కి వస్తా. కానీ పబ్బులకు రాను. ఎవరు పెరిగిన వాతావరణం... వాళ్ళను అటు- ఆలోచించేలా చేస్తుంది. మేము ఊర్లో పెరిగినం. హరీష్ రావు.. శ్రీధర్ బాబుకి ఫోన్ చేసి బెదిరిస్తున్నారు. ప్రజా భవన్...ప్రజలది. మేము వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడటం లేదు. పాత పది జిల్లాలలో ప్రజలకు వివరించేలా సమావేశాలు పెట్టండి. కడియం శ్రీహరి.. కేకే.. కోదండరాం లాంటి వాళ్ళు చర్చ చేయండి. ఏపీ సీఎం వరద జలాల తీసుకు పోతాం అంటున్నారు. మా నల్గొండ కు..రంగారెడ్డి కి వరద జలాల మేము తీసుకుపోతే మీకు ఏం నష్టం. వరద జలాల లెక్క తేల్చి వాడుకుందాం. మేము వాడుకున్నాకా వరద ఉందా..బురద ఉందా అని తెలుస్తుంది. కాళేశ్వరం కూలింది కాబట్టి మీకు వరద కనిపిస్తుంది. మీకు ఇన్ఫ్లుయెన్స్ ఉంది కదా అని మోడీ దగ్గరికి పోతా అంటే ఎలా? డైరెక్ట్ సుప్రీం కోర్టు కేసులు తీసుకోదు. మేము మా బాధ చెప్పుకుంటున్నాం. ఏది కాదన్నప్పుడు మా వ్యూహం మాకు ఉంటదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

### జగన్‌తో కలసి తెలంగాణకు మరణశాసనం

గత పదేళ్లలో కెసిఆర్ అనుసరించిన విధానాల వల్ల తెలంగాణకు నీటి వాటాల్లో తీరని నష్టం జరిగిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ నిర్ణయాలు కృష్ణా పరివాహక ప్రాంతాల రైతులకు మరణ శాసనంగా మారాయి. జగన్‌తో అంటకాగడం వల్ల పరయోజనాలు దెబ్బతీసారని అన్నారు. మాజీ సీఎంలు కేసీఆర్, జగన్ అనుబంధం ఎలాంటిదైనా తెలంగాణకు తీరని నష్టం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలకు మరణశాసనం రాసే అధికారం కేసీఆర్‌కు ఎవరూ ఇవ్వలేదని చెప్పారు. గత ప్రభుత్వం వాదించి ఉంటే హైదరాబాద్‌కు తాగునీరు సాధించేవాళ్లమని అన్నారు. కృష్ణా జలాల అంశంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌కు సీఎం హాజరై మాట్లాడారు. బేసిన్లు లేవు.. భేషజాలు లేవని కేసీఆర్ గతంలో అన్నారు. గోదావరి నుంచి 3వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని చెప్పారు. గోదావరి, కృష్ణా, పెన్నా బేసిన్ వరకు నీళ్లు తరలించు కోవచ్చన్నారు. రాయలసీమను రతనాల సీమ చేస్తామన్నారు. జగన్‌కు సూచనలతో పాటు టెండర్లు, జీవోలు ఇచ్చేలా సహకరించారు. ఉమ్మడి కోటా నుంచి హైదరాబాద్‌కు తాగునీరు జలాలను వేరు చేయాల్సి ఉంది. మిగిలిన జలాలను పరివాహక ప్రాంతాలకు పంపకాలు చేసి ఉంటే బాగుండేది. తుంగభద్ర, కృష్ణా, బీమా జలాలు తొలుత గద్వాలకు వస్తాయి. తెలంగాణకు వచ్చిన వెంటనే ఒడిసి పట్టుకోవాల్సి ఉంది. వెంటనే పాలమూరు-రంగారెడ్డి, నల్గొండ ఇతర ప్రాంతాలకు తరలించాలి. తెలంగాణ వదిలితేనే ఏపీ ప్రాజెక్టులకు నీళ్లు వెళ్తాయి. రాష్ట్రానికి వచ్చినప్పుడు వదిలేసి ఏపీ నుంచి తిరిగి వచ్చాక చివరకు తీసుకునేలా చేశారు. రాయలసీమకు వెళ్లిన జలాలను ఏపీ ఒడిసి పట్టుకుంటోంది. జూరాల నుంచే తెచ్చుకుంటే ఏపీ జలాలను కొల్లగొట్టే అవకాశం ఉండేది కాదు. ప్రాజెక్టుల్లో రాష్ట్రానికి వాటా వస్తే తక్కువ ధరకు విద్యుత్ దక్కేదని రేవంత్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లలో కొన్ని ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసి ఉంటే కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయం జరిగేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కానీ, గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. ఈ మేరకు రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల అంశంపై ప్రజాప్రతినిధులకు ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పవర్‌పాయింట్ ప్రజెటేషన్ ఇచ్చారు. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. 1976లో బచావత్ ట్రైబ్యునల్ నీటి కేటాయింపులు చేసింది. మూడు రాష్ట్రాలకు 2130 టీఎంసీలు కేటాయించింది. ఉమ్మడి ఏపీ 811, కర్ణాటక 734, మహారాష్ట్రకు 585 టీ-ఎంసీలు కేటాయించింది. బచావత్ ట్రిబ్యునల్ తర్వాత కేంద్రం ఆమోదం లేకుండా ఉమ్మడి ఏపీలో ప్రాజెక్టులు చేపట్టారు. ఎస్ఎల్‌బీసీ, కల్వకుర్తి, నెట్టెంపాడు, డిండి, పాలమూరు-రంగారెడ్డి, కోయిల్‌సాగర్, బీమా ప్రాజెక్టులు చేపట్టారు. ఉమ్మడి ఏపీలో 261 టీ-ఎంసీలతో ప్రాజెక్టులు చేపట్టినా పూర్తి చేయలేదు. ఈ ప్రాజెక్టులు గత పదేళ్లలో పూర్తి చేసి ఉంటే కృష్ణా జలాల్లో న్యాయం జరిగేదన్నారు. ఆల్మట్టి ప్రాజెక్టుపై ఉమ్మడి ఏపీ హయాంలో సుప్రీంకోర్టులో కేసు వచ్చింది. తెలంగాణకు 575 టీఎంసీలు ఇవ్వాలని బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్ ముందు వాదనలు వినిపించాం. ఏపీకి 236 టీఎంసీలు ఇవ్వాలని -ట్రైబ్యునల్ ముందు తెలంగాణ వాదించింది. గత ప్రభుత్వం ఏపీకి 512, తెలంగాణకు 299 టీ-ఎంసీలు చాలని చెప్పింది. 2016లో అపెక్స్ కౌన్సిల్‌కు 66:34 శాతంపై లిఖితపూర్వకంగా రాసి ఇచ్చారు. 2025 మార్చిలో తెలంగాణకు 71శాతం కృష్ణా జలాలు ఇవ్వాలని లేఖ రాశాం. తెలంగాణ వచ్చిన తర్వాత కృష్ణా జలాల్లో ఎక్కువ అన్యాయం జరిగింది. మల్యాల సామర్థ్యాన్ని 3850 నుంచి 6300 క్యూసెక్కులకు పెంచారు. 2017లో రాయలసీమకు రోజూ 1.09 టీఎంసీలు తీసుకొనే సామర్థ్యాన్ని ఏపీ పెంచుకుందని ఉత్తమ్ అన్నారు. 2020లో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 44వేల నుంచి 92వేల క్యూసెక్కులకు ఏపీ పెంచుకుంది. జగన్ హయాంలో గోదావరి, కృష్ణా జలాలపై ప్రగతి భవన్‌లో చర్చించారు. శ్రీశైలం నుంచి ఏపీకి అక్రమంగా కృష్ణా జలాల తరలింపునకు పునాదులు పడ్డాయి. రాయలసీమ లిఫ్ట్ పూర్తయితే శ్రీశైలం, సాగర్ అవసరాలపై వినాశన ప్రభావం ఉంటు-ంది. నాగార్జునసాగర్ ఆయకట్టు- పూర్తిగా ఎడారిగా మారే ప్రమాదం ఉంది. 2020లో ఏపీకి మేలు చేసేలా కుట్ర పూరిత చర్యలు చేపట్టారు. అపెక్స్ కౌన్సిల్ భేటీ-ని గత ప్రభుత్వం కుట్రపూరితంగా వాయిదా వేసింది. రాయలసీమ లిఫ్ట్ -టె-ండర్లు పూర్తయ్యాక అపెక్స్ కౌన్సిల్ భేటీ-కి హాజరయ్యారు. అపెక్స్ కౌన్సిల్ భేటీ- వాయిదా వేయక ముందే హాజరైతే బాగుండేది. రాయలసీమ టెండర్లపై కేంద్రం స్టే విధించేలా చర్యలు ఉండేవేమో. రాయలసీమ లిఫ్ట్ -టె-ండర్ల పక్రియ పూర్తికి గత ప్రభుత్వం సహకరించింది. 2019కి ముందే పాలమూరు పూర్తి చేసి ఉంటే రాష్ట్రానికి న్యాయం జరిగేదని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

## కల్తీకల్లు ఘటనలో మరొకరు మృతి

పోలీసులు సీజ్ చేశారు. మొత్తం 600 లీటర్ల కల్లు స్వాధీనం చేసుకున్నారు. కల్లు కాంపౌండ్‌లో మంగళవారం కల్తీ కల్లు తాగి 19 మంది అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందారు. బుధవారం గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సీతారాం (47) అనే వ్యక్తి మృతి చెందగా.. ఓ ప్రైవేటు-ఆస్పత్రిలో స్వరూప అనే మహిళ ప్రాణాలు విడిచారు. అంత్యక్రియల కోసం ఆమె మృతదేహాన్ని తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే పోలీసులు అడ్డుకున్నారు. కల్తీ కల్లు తాగి చనిపోయినట్లు- తేలడంతో పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మరో 15 మంది పంజాగుట్ట నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. కల్తీకల్లు ఘటనలో గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సీతారాం (47) బుధవారం ప్రాణాలు విడిచాడు. వనపర్తి జిల్లా మదిగట్ల గ్రామానికి చెందిన సీతారాం, అనిత దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. తొమ్మిదేళ్ల క్రితం బతుకుదెరువు కోసం హైదరాబాద్ వచ్చి హైదర్‌నగర్‌లో ఉంటూ సీతారాం మేస్త్రీగా పని చేస్తున్నాడు. కల్తీ కల్లు తాగి మృతి చెందిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.కోటి పరిహారం ఇవ్వాలని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిజాలు దాచాలని చూస్తోందని ఆరోపించారు. ఈ ఘటనలో ఇవాళ ఒకరు, నిన్న ఇద్దరు.. మొత్తం ముగ్గురు చనిపోయినట్లు- సమాచారం ఉందని చెప్పారు. కల్తీ కల్లు ఎప్పటి నుంచి అమ్మారు ఎంతమంది తాగారు అనే పూర్తి సమాచారాన్ని ప్రభుత్వం సేకరించాలన్నారు. బాధితులు 20 మంది కంటే ఎక్కువ ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇప్పుడిప్పుడే మరికొందరు ఆసుపత్రిలో చేరుతున్నారని వివరించారు.

## మామిడి రైతులను పట్టించుకోని ప్రభుత్వం



**చిత్తూరు,జూలై9( వెలుతురు):**

మామిడి రైతులను నిరంకుశంగా నియంత్రించారని.. మామిడి రైతులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ సీఎం జగన్ అన్నారు. చిత్తూరు పర్యటనలో భాగంగా బంగారపాళ్యంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాన్ని నిద్ర లేపేందుకు ఇక్కడికి వచ్చానని తెలిపారు. జగన్ వస్తున్నాడని తెలిసి, ఇక్కడ 2 వేల మంది పోలీసులను మొహరించి, రైతులను రానివ్వకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. రైతులు ఇక్కడికి రాకుండా బెదిరించారని.. చివరకు టూవీలర్లపై వచ్చిన వారిని కూడా అడ్డుకున్నారన్నారు. ఇక్కడికి కేవలం 500 మంది మాత్రమే రావాలని ఎందుకు అన్నారు. ఎందుకీ ఆంక్షలు అని ప్రశ్నించారు. అయినా ఇక్కడికి వేల మంది రైతులు వచ్చి, వారి ఆవేదన చెప్పుకున్నారని.. ఏ పంటకు కనీస గిట్టుబాటు- ధర లేదన్నారు. వరికి కూడా ధర లేదని.. కనీసం రూ.300కు తక్కువకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. వరి, పెసర, జొన్న.. చివరకు మామిడి రైతులకు కూడా కనీస గిట్టుబాటు ధర రావడం లేదని.. ఒక్క మన రాష్ట్రంలో తప్ప, వేరే రాష్ట్రంలో అయినా కిలో మామిడి రూ.2కి దొరుకుతుందా? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వానికి నా సూటి ప్రశ్న. ఎందుకు ధర లేదు? అని జగన్ ప్రశ్నించారు. ఇదే మామిడికి మా ప్రభుత్వ హయాంలో కిలో రూ.22 నుంచి రూ.29 వరకు అమ్ముకున్నారని గుర్తు చేశారు. కొనుగోళ్లలో ఎందుకంత జాప్యం? అని చంద్రబాబు ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.. 'ఏటా మామిడి కొనుగోలు ఉంటు-ంది. దాన్ని మే మొదటి వారంలో మొదలుపెట్టాలి. కానీ, ఆ పని ఎందుకు చేయలేదు? జూన్ రెండో వారం తర్వాత మామిడి కొనుగోలు చేయడంతో.. మొత్తం పంట మార్కెట్‌ను ముంచెత్తింది. దీంతో కంపెనీలు ధరలు తగ్గించాయి. దీంతో మామిడి రైతులకు దిక్కు తోచడం లేదు. చిత్తూరు జిల్లాలో 52 పల్ప్ కంపెనీలు ఉన్నాయి. కానీ రైతులకు ధర రావడం లేదు. నిజంగా ఆ ధరకు ఎంత పంట కొన్నారు. కానీ, ఈ ప్రభుత్వం కంపెనీలు కిలోకు రూ.8 ఇస్తుంటే, ప్రభుత్వం మరో రూ.4 చొప్పున ఇస్తోందని చెబుతున్నారు. మరి ఇక్కడ ఆ ధరకు ఎంత పంట అమ్ముడుపోయింది. అదే పొరుగున్న ఉన్న కర్ణాటకలో కుమారస్వామి కేంద్రానికి లేఖ రాస్తే.. కిలో మామిడి రూ.16 చొప్పున కొన్నారు. ఇక్కడ 76 వేల మంది రైతులు మామిడి సాగుమీద బతుకున్నారు. 6.45 లక్షల టన్నుల పంట పండింది. ఇక్కడ 2.20 లక్షల ఎకరాల్లో మామిడి సాగు చేశారు. నాడు కిలో రూ.29. మరి నేడు? మా ప్రభుత్వ హయాంలో కిలో మామిడి రూ.29 కి కొంటే, ఇప్పుడు కనీసం రూ.12 కూడా రావడం లేదు. ఇంకా రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కూడా అందడం లేదు. నాడు ఆర్బీకే వ్యవస్థ ప్రతి అడుగులో రైతులకు తోడుగా ఉండేవి. కానీ, ఈ ప్రభుత్వం ఆ వ్యవస్థను నిర్వీరం చేసింది. ఇవాళ అన్ని వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయి. ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. ఇప్పటి-కై-నా ప్రభుత్వం మొద్దు నిద్ర వదలాలి. మొత్తం పంటను ప్రభుత్వం స్వయంగా కొనుగోలు చేసి, మామిడి రైతులను ఆదుకోవాలి. లేని పక్షంలో రైతుల పక్షాన నిలబడి పోరాడుతాం. ఇదే నా హెచ్చరిక. అసలు మీరు మనుషులేనా?. ప్రభుత్వం ఇంత క్రూరంగా వ్యవహరిస్తోంది. ఎందుకు రైతులను రానీయకుండా అడ్డుకుంటోంది? దాదాపు 1200 మంది రైతులను అదుపులోకి తీసుకున్నారు. ఇక్కడ ఒకరి తల పగలగొట్టారు. అసలు మీరు మనుషులేనా? ఎవరికి ఏ సమస్య వచ్చినా జగన్ పలుకుతున్నాడు. మిర్చి, పొగాకు, మామిడి రైతుల సమస్యలపై జగన్ మాత్రమే మాట్లాడుతున్నాడు. ఇంకా ఎవరికి ఏ సమస్య వచ్చినా, జగన్ ముందు ఉంటున్నాడు. వచ్చేది జగన్ ప్రభుత్వమే. ఇది గుర్తు పెట్టుకోండని జగన్ వ్యాఖ్యానించారు.

## పారదర్శకంగా మైనింగ్ ప్రక్రియ

దేశవ్యాప్తంగా గనులు ఉన్న జిల్లాల కలెక్టర్లు, ఆయా రాష్ట్రాల గనుల శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. మైనింగ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం పెరుగుతోందని చెప్పుకొచ్చారు. మైనింగ్ మంత్రిత్వ శాఖ ద్వారా డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ ఏర్పాటు- చేశామని వెల్లడించారు. డిస్టిక్ మినరల్ ఫౌండేషన్‌కు వచ్చే ఫండ్ మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి కోసం ఉపయోగిస్తామని వివరించారు. డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు కలెక్టర్లు చైర్మన్లుగా వ్యవహరిస్తారని తెలిపారు కిషన్‌రెడ్డి. మూడు రోజుల క్రితం వరకు తెలంగాణలో కూడా మంత్రులే డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు చైర్మన్లుగా ఉండేవారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు కలెక్టర్లను చైర్మన్లుగా నియమిస్తూ ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. డీఎంఎఫ్‌లో ఎమ్మెల్యేలు, ఎంపీలు భాగస్వాములుగా ఉంటారని స్పష్టం చేశారు. మైనింగ్ ప్రాంతాల అభివృద్ధిలో కీలక పాత్ర కలెక్టర్లదేనని ఉద్ఘాటించారు. డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ స్థాపించి పదేళ్లు అయ్యిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## మంత్రుల తీరుపై సిఎం చంద్రబాబు అసహనం

సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. మంత్రివర్గ సమావేశంలో 12 అంశాలపై చర్చించారు. మంత్రులు ఎవరూ సంతృప్తికరంగా పనిచేయడం లేదని కేబినెట్ భేటీ-లో సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మహిళా ఎమ్మెల్యేను వైసీపీ నేతలు కించపరిస్తే.. వెంటనే ఎందుకు స్పందించలేదని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. జరుగుతున్న పరిణామాలపై ప్రతి మంత్రీ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గతంలో కాంగ్రెస్ పార్టీతో రాజకీయాలు చేస్తే కేవలం సబ్జెక్టు మాత్రమే ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. ప్రస్తుతం దుష్ప్రచారం ఎక్కువైందని, మహిళలపై అసభ్య పదజాలం మాట్లాడుతున్నారని మంత్రులకు సీఎం వివరించారు. ఏడాది వ్యవధిలో నిత్యావసరాల ధరలు గణనీయంగా తగ్గించాం అని సీఎం చంద్రబాబు చెప్పారు. నిత్యావసర ధరలు తగ్గించి ప్రజలకు లబ్ధి చేకూర్చడంలో మంత్రివర్గ ఉపసంఘం బాగా కృషి చేసిందని ప్రశంసించారు. చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమయ్యారన్నారు. ఏపీలో ఏ నిత్యావసర వస్తువు ధర ఎంత మేర తగ్గిందో కేబినెట్‌లో సీఎం చంద్రబాబు స్వయంగా చదివి వినిపించారు. ఇండోసోల్‌కి భూములు వద్దని రైతులను రెచ్చగొట్టించిందే వైఎస్ జగన్ అని, అదే జగన్ పరిశ్రమలు తరలిపోతున్నాయ్ అంటూ తన మీడియాలో తప్పుడు రాతలు రాయిస్తున్నాడని మండిపడ్డారు. వైసీపీ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని మంత్రులకు సీఎం చెప్పారు.

## అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం

ఇచ్చింది. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం ఏర్పాటు ద్వారా రూ.4వేల కోట్ల పెట్టుబడులు వస్తాయని భావిస్తున్నాం. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కుకు అదనంగా 790 ఎకరాల స్థల సేకరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ స్పేస్ పాలసీ 2025-30కి మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. వైకాపా ప్రభుత్వం గ్రీన్‌ట్యాక్స్‌ను దారుణంగా పెంచింది. దాన్ని రూ.3వేల వరకు తగ్గించాం అని పార్థసారథి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైతాంగానికి కేబినెట్ తీపి కబురు చెప్పింది. ధాన్యం పాత బకాయిలు రూ.1000 కోట్లలో రూ. 672 కోట్ల నిధులు విడుదల చేయాలని నిర్ణయించింది. ఈ నగదును 24 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ నిధులు రైతుల ఖాతాల్లో వేసే బాధ్యతను పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కి ప్రభుత్వం అప్పగించింది. అందుకోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రజా పంపిణీ అవసరాల కోసం పౌరసరఫరాల సంస్థ ద్వారా గత రబీ సీజన్‌లో ప్రభుత్వం ధాన్యాన్ని సేకరించింది. ఆ క్రమంలో మద్దతు ధరను రైతుల ఖాతాల్లో జమ చేయడంలో జాప్యం జరిగింది. దీంతో రైతులు ఆందోళన చెందారు. ఈ నేపథ్యంలో జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్‌సీడీసీ) నుంచి ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా రూ.1,000 కోట్లు- రుణం తీసుకోవడానికి అనుమతిస్తూ జులై 4వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులు వచ్చిన వెంటనే ధాన్యం బకాయిలను రైతుల ఖాతాల్లో జమ చేసేలా పౌరసరఫరాల సంస్థ అధికారులు చర్యలు చేపట్టనున్నారు. దీంతో ఈ వారంలోనే రైతుల ఖాతాల్లో ఈ ధాన్యం బకాయిల సొమ్ము జమ కానుందని తెలుస్తుంది. మరోవైపు ఈ రోజు ఉదయం రాజధాని అమరావతిలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేబినెట్ పలు కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది. ఇదే అంశంపై మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. రైతులకు ధాన్యం కొనుగోళ్ల బకాయిలు రూ.672కోట్లు- విడుదలకు మంత్రివర్గంలో నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ నిర్ణయం ద్వారా దాదాపు 32 వేల మంది రైతులకు ఈ నిధులు మంజూరు ద్వారా లబ్ధి చేకూరుతోందన్నారు. 24 గంటల్లో రైతుల ఖాతాల్లో పెండింగ్ బకాయిలు జమ చేయాలని అధికారులను ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు.

# అతి త్వరలో ప్రభుత్వ స్కూల్ విద్యార్థులందరికీ 'మోదీ కిట్స్" ఇస్తా

- ఈ సైకిళ్లు మోదీ ఇస్తున్న గిఫ్ట్...
- మోదీ స్పూర్తితోనే ఈ సైకిళ్ల పంపిణీ
- విద్యారంగానికి ఎనలేని ప్రాధాన్యతనిస్తున్న మోదీ సర్కార్
- నేనూ మీలాగే పేదరికం నుండి వచ్చిన వాడినే
- తిండికి ఎన్నో ఇబ్బందులు పడ్డా
- మా అమ్మానాన్న ఎంతో కష్టపడి మమ్ముల్ని పెంచారు
- కష్టపడి ఈ స్థాయికి వచ్చిన
- మీరు కూడా మీ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుచేసుకోండి
- తల దించుకుని చదవండి... తల ఎత్తుకునేలా ఉన్నత స్థానాల్లోకి వెళలారు
- నా గెలుపుకు ప్రధాన కారణం చిన్నారులే...
- 50 శాతం ఓట్లు వారి వల్లే వచ్చాయి
- పిల్లలపై నాపై చూపుతున్న అభిమానానికి ఏమిచ్చి రుణం తీర్చుకోను?
- నేను ఎంపీగా ఉన్నంత కాలం ప్రతి ఏటా టెన్త్ పిల్లలకు సైకిళ్లు అందిస్తా
- విద్యార్థులందరికీ మోదీ కిట్స్ కూడా అందిస్తా...
- సెల్ఫ్ కాన్ఫిడెన్స్ కు ప్రతీక సైకిల్ - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- కేంద్ర మంత్రిని సత్కరించిన ఎమ్మెల్సీ కొమరయ్య
- మూకుమ్మడిగా బండి సంజయ్ కు ముందస్తుగా "హ్యాపీ బర్త్ డే" శుభాకాంక్షలు చెప్పిన విద్యార్థులు
- కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో అట్టహాసంగా 'సైకిళ్ల పంపిణీ'
- బండి సంజయ్ చేతుల మీదుగా సైకిళ్ల పంపిణీ ప్రారంభం
- నెలరోజుల్లో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అన్ని ప్రభుత్వ స్కూళ్లలో సైకిళ్ల పంపిణీని పూర్తి చేయనున్న సంజయ్
- సైకిళ్లపై రయ్ రయ్ వెళుతూ ఎంజాయ్ చేసిన విద్యార్థులు...
- అంబేద్కర్ స్టేడియం నుండి ప్రతిమా చౌరస్తా వరకు సైకిల్ తొక్కుకుంటూ 'జై బండి సంజయన్న' అంటూ నినదిస్తూ వెళ్లిన విద్యార్థులు

**కరీంనగర్ వెలుతురు జూలై 09:**
కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలోకేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ టెన్త్ చదివే విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసే కార్యక్రమానికి హాజరయ్యారు. మొత్తం 20 వేల సైకిళ్లను స్వయంగా కొనుగోలు చేసిన బండి సంజయ్ వాటిని దశల వారీగా పంపణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తొలుత కరీంనగర్ టౌన్ లోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి బండి సంజయ్ తోపాటు టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, నగర పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ అశ్వినీ, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బీజేపీ కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపి, మాజీ మేయర్లు, డి.శంకర్, సునీల్ రావు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, ఆర్డీవో, డీఈవో తోపాటు పలువురు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఏమన్నారంటే....

ప్రజలకు నిరంతరం అండగా ఉంటూ సమాజానికి సేవ చేయాలనే మాలో ఎప్పటికప్పుడు స్పూర్తినింపిన నాయకుడు ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ. వారి బాటలో నడుస్తూ మాకు చేతనైనంత సాయం చేస్తున్నాం. ఈ సైకిళ్ల పంపిణీ ఆలోచన ఇచ్చిందే జిల్లా కలెక్టర్. బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో బాలికలకు సైకిళ్లు ఇస్తే బాగుంటుందని కలెక్టర్ ప్రతిపాదించారు. ఆ ఆలోచనతోనే ఈరోజు టెన్త్ విద్యార్థినీ, విద్యార్థులందరికీ సైకిళ్లు పంపిణీ చేస్తున్నం. ఇవి ప్రభుత్వ నిధులు కావు. అట్లని నేను కోట్లు ఖర్చు పెట్టేంత సంపన్నుడిని కాదు. మా దగ్గరకు వచ్చిన కొందరు కార్పొరేట్ కంపెనీల యాజమానులను మీరు సంపాదించిన సొమ్ములో కొంత






సీఎస్సార్ ఫండ్ కింద ఇవ్వాలని కోరితే వారు సానుకూలంగా స్పందించి ఆ నిధులు అందిస్తే వాటితో సైకిళ్లను కొని మీకు పంపిణీ చేస్తున్నా.

నేను కూడా చిన్నప్పటి నుండి మీలాగే పేదరికంలో పెరిగిన. ఇక్కడే కాపువాడలో పుట్టి పెరిగిన. తినడానికి ఇబ్బంది పడ్డ. మా తల్లిదండ్రులు మమ్ముల్ని ఎంతో కష్టపడి చదివించారు. మీలాగే అనేక కష్టాలు పడ్డ. మీ అమ్మనాన్నల్లాగే మా అమ్మనాన్న కూడా వంట చేయడానికి, చదివించడానికి నానా కష్టాలు పడ్డవాళ్లే. కష్టపడి ఈ స్థాయికి వచ్చిన. కష్టాలు తెలిసిన వ్యక్తిని కాబట్టే మీరు పడుతున్న ఇబ్బందులు తెలుసుకుని సైకిళ్లను పంపిణీ చేస్తున్నా. జిల్లా కలెక్టర్ ఈ విషయంలో రోల్ మోడల్. ఒడిశా నుండి వచ్చి కష్టపడి పనిచేస్తూ మీ అందరికీ స్పూర్తిగా ఉన్నారు. పోలీస్ కమిషనర్ బీహార్ నుండి ఇక్కడికి వచ్చారు. ఆయన తండ్రి మిలటరీలో పనిచేశారు. క్రమశిక్షణతో ఎదిగి వచ్చారు. వీళ్లే కాదు... మహాత్మాగాంధీ, అంబేద్కర్, మోదీ కూడా పేదరికం నుండి ఎదిగిన వాళ్లే. ముఖ్యంగా అంబేద్కర్ ఎన్ని కష్టాలు అనుభవించారో, అంటరానితనాన్ని ఎదుర్కొన్నారే మాటల్లో చెప్పలేం. ఇప్పుడు మీ కష్టాలను తీర్చడానికి మోదీ ఉన్నాడు. మా హయాంలో ఆదుకునే వాళ్లే లేరు. మోదీ ప్రభుత్వం విద్యా రంగానికి ఎనలేని ప్రాధాన్యమిస్తోంది. యూపీఏ హయాంలో (2014 15 బడ్జెట్‌లో) విద్యా రంగానికి కేంద్రం 68 వేల 728 కోట్లు మాత్రమే కేటాయిస్తే... ఈ ఒక్క ఏడాదే(2025 26) 1 లక్షా 28 వేల 650 కోట్ల రూపాయలు కేటాయించింది. అంటే యూపీఏతో పోలిస్తే విద్యా రంగానికి నిధుల కేటాయింపు రెట్టింపు పెరిగింది. ఈ 11 సంవత్సరాల్లో ఒక్క విద్యా రంగానికే దాదాపు 8 లక్షల కోట్ల రూపాయలకుపైగా ఖర్చు చేశామంటే విద్యా రంగంపై మోదీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. అయితే...ఇన్ని నిధులు ఖర్చు చేస్తున్నా విద్య అనేది 1976 వరకు రాష్ట్ర ప్రభుత్వాల నిధుల విషయానికొస్తే రాష్ట్ర ప్రభుత్వంతోపాటు కేంద్రం కూడా నిధులు కేటాయిస్తుంది. అయితే పాఠశాలలను నడిపే బాధ్యతను, స్థానిక భాషలో పాఠ్యంశాలు బోధించే అంశాలను అమలు చేయాల్సింది మాత్రం రాష్ట్ర ప్రభుత్వమే. ఎందుకంటే కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో విద్యా రంగం ముందుకు సాగుతుందనే నమ్మకంతోనే ఈ జాతీయ విద్యా విధానాన్ని మోదీ ప్రభుత్వం తీసుకొచ్చింది.

ఈరోజు మీకందిస్తున్న సైకిళ్లు మోదీ గిఫ్ట్. అతి త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు అతి త్వరలో "మోదీ కిట్స్"ను అందజేయబోతున్నాం. ఎన్ని వేల మంది ఉన్నా, ఎన్ని లక్ష ల మంది ఉన్నా వాళ్లందరికీ మోదీ కిట్స్ ను అందిస్తా. మీ తల్లిదండ్రులు ఎంతో పేదరికంలో ఉంటూ మిమ్ముల్ని కష్టపడి చదివిస్తున్నారు. భవిష్యత్తులు ఉన్నత స్థానంలోకి రావాలని కలలు కంటున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని తలదించుకుని చదవాలి... బాగా చదివి తల ఎత్తుకు తిరిగేలా బతకాలి. మిమ్ముల్ని చదివించేందుకు మీ తల్లిదండ్రులు పడుతున్న బాధలను గుర్తు చేసుకుంటూ బాగా చదవాలి. ఎందుకంటే ప్రజా సంగ్రామ యాత్ర చేస్తున్నప్పుడు ప్రజలు పడుతున్న బాధలను కళ్లారా చూసిన. ఇయాళ నేను ఎంపీగా గెలిచానంటే అందులో 50 శాతం ఓట్లు పిల్లలు తమ కుటుంబ సభ్యులపై ఒత్తిడి తెచ్చి ఒట్లు వేయించుకుని పువ్వు గుర్తుపై ఓటేసేలా చేశారు.

నామీద ఇంత అభిమానం కురిపిస్తున్న పిల్లల రుణం ఏ విధంగా తీర్చుకోవాలని నిరంతరం ఆలోచిస్తున్నా. మనస్పూర్తిగా నాకు చేతనైనంతా ఈ సమాజానికి, పిల్లలకు సేవ చేస్తున్నా. అందులో భాగంగానే ఈ సైకిళ్లను పంపిణీ చేస్తున్నా. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేస్తూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి చేస్తా... నేను ఎంపీగా ఉన్నంత కాలం ప్రతి ఏటా టెన్త్ చదివే విద్యార్థులందరికీ సైకిళ్లను అందజేస్తా. మోదీ కిట్స్ కూడా అందజేస్తా. ఇది నా హామీ. సైకిల్ తీసుకున్న వాళ్లంతా నెల రోజుల తరువాత ఆ సైకిల్ ను పూర్తిగా ఫిట్ చేయించుకోవాలి. మీ భవిష్యత్తుకు సైకిల్ ను వాడుకోండి. ఆయురోగ్యాలంతో నిండు నూరేళ్లు వర్ధిల్లుతూ మిమ్ముల్ని కన్న తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని అమ్మవారిని ప్రార్ధిస్తున్నా...

## టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య...

బండి సంజయ్ సైకిళ్ల పంపిణీ కార్యక్రమం మా అందరికీ ఆదర్శం. ఇతర ప్రజా ప్రతినిధులు కూడా స్పూర్తిగా తీసుకుని దేశవ్యాప్తంగా విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చయాలనే ఆలోచనను తీసుకొచ్చారు. పేదరికం నుండి వచ్చిన మోదీ చాయ్ అమ్ముతూ ప్రధానిగా ఎదిగారు. బండి సంజయ్ కూడా సామాన్య కుంటుంబం నుండి వచ్చి కేంద్ర మంత్రి అయ్యారు. నేను కూడా పేద కుటుంబం నుండి వచ్చి ఈ స్థాయికి ఎదిగాను. మాతృభాషలో చదువుకున్నా ఇబ్బంది లేదు. ఇంగ్లీష్ ఎప్పుడైనా నేర్చుకోవచ్చు. సిన్సియర్ గా చదువుకుంటే అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవచ్చనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి....

ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదివే విద్యార్థినీ, విద్యార్థులందరికీ 20 వేల సైకిళ్లను ఇవ్వడం గొప్ప విషయం. ఈ క్రెడిట్ అంతా కేంద్ర మంత్రిదే. పిల్లలకు మొదటి ఆస్తి సైకిల్. నాకు కూడా చిన్నప్పుడు సైకిలే నా ఆస్తి. ఆటోలు, బైకులు, కార్లపై స్కూల్ కు వెళ్లి ట్రాఫిక్ కు కారణం కంటే సైకిల్ పై స్కూల్ వెళ్లడమే మంచిది. దీనివల్ల ఎవరిపై ఆధారపడకుండా సమయానికి స్కూల్ కు వెళ్లి వచ్చే అవకాశముంది. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు సైకిల్ అలవాటు చేయాలి. తద్వారా ఫిజికల్ ఫిట్ నెస్ కూడా ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఒక్క మాటలో చెప్పాలంటే సెల్ఫ్ కాన్ఫిడెన్స్ కు ప్రతీక సైకిల్. మీ అంతా బాగా చదివి టెన్త్ క్లాస్ ఫలితాల్లో అగ్రగామిగా నిలవాలి. అట్లాగే భవిష్యత్తులో బాగా చదువుకుని గొప్ప వాళ్లు కావాలని, సమాజంలో మంచి వ్యక్తులుగా రాణించాలని కోరుతున్నా...

## కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం...

ఇది చాలా గ్రాండ్ ప్రోగ్రాం. భేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో కేంద్ర మంత్రి ప్రతిపాదన చేశారు. ఇంత తొందరగా కార్యరూపం దాల్చేలా చేయడం చాలా గొప్ప విషయం. మనస్పూర్తిగా కేంద్ర మంత్రికి అభినందనలు చెబుతున్నా. నాకు సైకిల్ చాలా ఇష్టం. నా ఇంటర్వ్యూలో కూడా ఈ అంశంపై మాట్లాడిన. సైకిల్ పై జాగ్రత్తగా వెళ్లాలి. లేకుంటే ప్రమాదాలు జరిగే ప్రమాదముంది.

## మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్....

ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదివే విద్యార్థులకు సైకిల్ ఇవ్వాలనే ఆలోచనను కేంద్ర మంత్రి బండి సంజయ్ తొలుత మాతో పంచుకున్నారు. ఒక చిన్న ఆలోచన ఇంత పెద్ద కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం చాలా గొప్ప విషయం. అది కేంద్ర మంత్రికే చెల్లింది. టెన్త్ విద్యార్థులకు స్పెషల్ క్లాసులుంటాయనే ఉద్దేశంతో వారికి ఆర్థిక భారం కాకుండా ఉండేలా ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేయడం చాలా గొప్ప విషయం. ఇందులో భాగస్వాములం కావడం చాలా ఆనందంగా ఉంది.

## అదనపు కలెక్టర్ అశ్వినీ...

సైకిళ్లను అందజేయడం వల్ల పిల్లలకు సమయం ఆదా అవుతుంది. తల్లిదండ్రులకు రవాణా ఖర్చుల భారం తగ్గుతుంది. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎప్పటికీ కేంద్ర మంత్రికి రుణపడి ఉంటారు.





# ఎస్ఆర్‌హెచ్, హెచ్‌సీఏ వివాదంలో బిగ్ ట్విస్ట్

**- హెచ్‌సీఏ ప్రెసిడెంట్ జగన్మోహన్‌రావు అరెస్ట్**




**హైదరాబాద్,జూలై9( వెలుతురు):**
ఎస్ఆర్‌హెచ్, హెచ్‌సీఏ వివాదంలో బిగ్ ట్విస్ట్ నెలకొంది. సీఐడీ హెచ్‌సీఏ ప్రెసిడెంట్‌తో పాటు మొత్తం బాడీని అదుపులోకి తీసుకుంది. గత ఐపీఎల్ మ్యాచుల సందర్భంగా ఎస్ఆర్‌హెచ్ హెచ్‌సీఏ మధ్య టికెట్ల వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. మ్యాచ్ సందర్భంగా టికెట్స్ కేటాయించలేదని ఆరోపిస్తూ.. కార్పొరేట్ బాక్స్ కు తాళం వేసింది హెచ్‌సీఏ. ఈ ఘటనతో హైదరాబాద్ వదిలి పోతామని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం వెల్లడించింది. ఈ ఘటనపై విజిలెన్స్ ఎంక్వయిరీకి ప్రభుత్వం ఆదేశించింది. హెచ్‌సీఏ ప్రెసిడెంట్, ఎస్ఆర్‌హెచ్ ఫ్రాంచైజీపై ఒత్తిడి తీసుకొని వచ్చినట్లు- విజిలెన్స్ అధికారులు నిర్ధారించారు. టికెట్ల కోసం ఎస్ఆర్‌హెచ్ యజమాన్యాన్ని ఇబ్బందులకు గురిచేసినట్లు- నిర్ధారణ అయ్యింది. ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం 10 శాతం టికెట్లను హెచ్‌సీఏకు ఫ్రీగా ఇస్తోంది. మరో 10 శాతం టికెట్లు- కావాలని యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చినట్టు- విజిలెన్స్ నివేదికలో బట్టబయలైంది. ఫ్రీగా 10శాతం టికెట్లు- ఇచ్చే ప్రసక్తి లేదని ఎస్ఆర్‌హెచ్ తేల్చి చెప్పింది. ఓపెన్ మార్కెట్లో కొనుగోలు చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని జగన్మోహన్ రావు డిమాండ్ చేశారు. హెచ్‌సీఏ ద్వారా రిక్వెస్ట్ పెడితే టికెట్లు- ఇచ్చేందుకు ఎస్ఆర్‌హెచ్ ఒప్పుకుంది. తనకు వ్యక్తిగతంగా 10శాతంటికెట్లు- కావాలని జగన్మోహన్ డిమాండ్ చేశారు. ఇలా 30 శాతం టిక్కెట్లు- కావాలంటూ సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను జగన్మోహన్ రావు బెదిరించినట్లు- తేలింది. వ్యక్తిగతంగా టికెట్లు- ఇచ్చే ప్రసక్తి లేదని ఎస్ఆర్‌హెచ్ తేల్చి చెప్పింది. టికెట్లు- ఇవ్వకపోవడంతో మ్యాచ్‌ల సందర్భంగా ఇబ్బందులకు గురిచేశారు. లక్నో మ్యాచ్ సందర్భంగా వీఐపీ గ్యాలరీలకు తాళాలు వేశారు. యాజమాన్యాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేసినట్లు- విజిలెన్స్ నివేదికలో నిర్ధారణ అయ్యింది. దీంతో హెచ్‌సీఏపై చర్యలకు విజిలెన్స్ సిఫారసు చేసింది.

# బీసీ రిజర్వేషన్లపైన డిల్లీకి అఖిల పక్షాన్ని తీసుకుపోవాలి

- జీఓ విడుదలను తక్షణమే నిలిపివేయాలి
- అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలి .
- 9వ షెడ్యూల్లో చేర్చాలి
- పార్లమెంటు సమావేశాల్లో అఖిలపక్షాలను,వివిధ బీసీ సంఘాల తో ప్రధానమంత్రిని కలవాలి
- అప్పుడే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలి.



**హైదరాబాద్ వెలుతురు జూలై 09:**
42 శాతం బీసీ రిజర్వేషన్లపైన డిల్లీకి అఖిల పక్షాన్ని ఎప్పుడూ తీసుకెళ్ళేదెప్పుడు అని పలు బీసీ సంఘాల సమన్వయ కమిటీ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. బుధవారం రోజున చిక్కడపల్లి లోని రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన బీసీ కుల సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ బాలగౌని బాల్ రాజ్ గౌడ్,బీసీ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ . దుర్గయ్య గౌడ్, గౌడ సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల లోపు బీసీ రిజర్వేషన్లు ఇచ్చి తీరుతామని నెల లోపు రాష్ట్ర హైకోర్టును గడువు కోరిన రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఇప్పటివరకు ఎలాంటి కార్యాచరణ చేపట్టారో స్పష్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైకోర్టు గడువు ఇచ్చిన దాంట్లో ఇప్పటికీ రెండు వారాలు గడిచి 42 శాతం రిజర్వేషన్ల అంశం డిల్లీ రాష్ట్రపతి భవన్లో పెండింగ్ లో ఉన్నరాష్ట్రం నుంచి ఎన్నికైన 8 మంది కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సభ్యులు కానీ, బిజెపి నుంచి ప్రాతినిధ్యం ఓహిస్తున్న 8 మంది పార్లమెంటు సభ్యులు కూడా నోరు మెదపడం లేదు%ా%ప్రధాని మోడీ అపాయింట్ మెంటు తీసుకొని డిల్లీకి అఖిల పక్ష నేతలను బీసీ సంఘాల,వివిధ కుల సంఘాల నాయకులను తీసుకెల్లి చర్చిస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఇప్పటికీ పలు పర్యాయాలు డిల్లీ వెళ్ళి వచ్చిన,ఈ రోజు కూడా ఢిల్లీలోనే ఉన్న ,కేంద్ర మంత్రులను కలుస్తున్న ఏరోజు కూడా బీసీ రిజర్వేషన్ల అంశం ప్రస్తావించిన దాఖలాలు లేవు..కనీసం తమ క్యాబినెట్ మంత్రుల తో నైనా ప్రాధానిని కలిసే ప్రయత్నం చేయలేదు,ఏది ఏమైనా 42 శాతం బీసీ రిజర్వేషన్ల అంశంపై ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవాలని, తమిళనాడు తరహాలో బీసీ రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చే వరకు ఈ నెల 21 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంటు సమావేశంలో రాష్టం నుంచి ప్రాతినిధ్యం ఓహిస్తున్న పార్లమెంటు సభ్యులు, పార్లమెంటు ను స్థబింప చేసి బీసీ రిజర్వేషన్లను సాధించే వరకు పోరాటం చేయాలని,ఇదే సందర్భం లో అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి డిల్లీ తీసుకెళ్లాలని, బీసీ రిజర్వేషన్లను అంశం తేలే వరకు పంచాయతీ ఎన్నికలు నిర్వహించకూడదని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఈ సమావేశంలో గౌడ్ సమన్వయ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్లి కట్టే విజయ్ కుమార్ గౌడ్,బీసీ జన సైన్యం రాష్ట్ర అధ్యక్షుడు సింగం నాగేష్ గౌడ్,బీసీ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బైరూ శేఖర్,ఎంబీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,బడే సాబ్, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర సీనియర్ నాయకుడు బాలగోని వెంకటేష్ గౌడ్,పోతగాని ఐలన్ గౌడ్ గారు తదితరులు పాల్గొన్నారు.

వెలుతురు ఎడిటోరియల్
https://epaper.velthuru.com

# సంపాదకీయం..

# రైతు ఆత్మహత్యల నిరోధంలో నిర్లక్ష్యం !

ప్రభుత్వాలు గొప్పగా రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని, పంటపెట్టుబడులు అందిస్తున్నా మని, రుణమాఫీలు చేస్తున్నామని ప్రకటించుకుంటోంది. అలాగే నీటి తీరువా రద్దు, ఉచిత విద్యుత్ సౌకర్యాలుకూడా అందిస్తున్నామని చెబుతోంది. ఎన్నిచేసినా పంటలకు గిట్టుబాటు ధరలు రావడం లేదు. పండిన పంటల కొనుగోళ్లు సకాలంలో సజావుగా సాగడం లేదు. బీమా పథకాలు అందడం లేదు. ఈ సమస్యలపై ప్రభుత్వాలు చర్చించడం లేదు. అందుకే దేశంలో మొత్తం ఆత్మహత్యల్లో 11 శాతం రైతులవే ఉంటున్నాయి. ఆత్మహత్యల రేటులో ప్రతి లక్షమంది జనాభాకు రైతులు 1.4 శాతం మంది ఆత్మహత్య చేసుకుంటున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అభివృద్ధిచెందిన రాష్ట్రాలైన దక్షిణాదిలోనే అత్యధికంగా రైతు ఆత్మహత్యలు ఉన్నాయి. పంటనష్టం,దివాళా, వ్యవసాయ సంబంధ సమస్యలు రైతు ఆత్మహత్యలకు ప్రధాన కారణాలని కేంద్రం విశ్లేషించింది. రైతుల ఆత్మహత్యలపై ప్రబుత్వాలు సీరియస్‌గా ఆలోచించడం లేదు. ఎందుకిలా జరుగుతుందో చర్చించడం లేదు. కూలీ రేట్లు అధికమవ్వడం, వాతావరణ దుష్పరిణామాలు, ధరలు పెరుగుదల వంటివి కూడా కర్షకుల ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. పేద రైతులు ప్రధానంగా అప్పులపై ఆధారపడి వ్యవసాయం చేస్తారు. తక్కువ సమయంలోనే అప్పులు చెల్లించాల్సి ఉండటంతో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు.అధిక వడ్డీరేట్లు ఉండటం, మొదటి దఫా అప్పు చెల్లించక పోవడంతో రెండోదఫా నిరాకరించ డం, రైతులకు ఇవ్వాల్సిన రుణాలను ఇతర రంగాలకు మళ్లించడం వంటివి కూడా సమస్యలుగా మారుతు న్నాయి. రైతులకు కొంత మొత్తంలోనే రుణాలిచ్చిన బ్యాంకులు.. రుణమాఫీని కూడా క్రమశిక్షణా రాహిత్యంగా చూపుతున్నాయి. అది ఆర్థిక వ్యవస్థకు మంచిదికాదని ప్రభుత్వాలకే హితవు చెబుతున్నాయి. జీవన వ్యయం రోజురోజుకు పెరిగిపోతుండటంతో దాన్ని అందుకోలేని రైతు ఆత్మహత్యే శరణ్యం అనుకుం టున్నాడు. రైతులకు వచ్చే అరకొర ఆదాయంతో కనీస అవసరాలు తీర్చుకోలేక, ప్రత్యామ్నాయ ఆదాయ వనరులు లభించక వ్యవసాయ వృత్తిలోనే కూరుకు పోవడంతో రైతు తీవ్ర మానసిక క్షోభతో ఆత్మహత్యకు పాల్పడుతున్నాడని అర్థం చేసుకోవచ్చు. అప్పు అనేది సామాజికంగా రైతును కుంగదీస్తుంది. తనకు వచ్చే ఆదాయంతో అప్పు తీర్చలేకపోతున్నాడు. దీనికి తోడు కుటుంబ ఖర్చులు పెరుగుతున్నాయి. గతంలో మాదిరిగా ఇంటిల్లిపాది వ్యవసాయ పనుల్లో పాలుపంచు కునే పరిస్థితులు ఇప్పుడు లేవు. దీంతో కుటుంబ సభ్యులను సంతృప్తి పరచలేక.. పరువు పోతోందనే ఆవేదనతో..నిస్సహాయ స్థితిలో రైతులు ఆత్మహత్యల కు పాల్పడుతున్నారు. ఆత్మహత్యలు ఆగాలంటే.. పంటలకు గిట్టుబాటు ధరను కల్పించడం చాలా కీలకం. రైతు హక్కులు కూడా మానవ హక్కులే. దానిపై ఒక సమగ్ర విధానాన్ని రూపొందించాలి. వ్యవస్థాగత రుణాలు కల్పించాలి. రైతులకు సరైన శిక్షణ ఇచ్చి లాభాలు పొందేటట్టు చేయాలి. సామాజికంగా పౌరులు, మీడియా, ఇతర స్వచ్ఛంద సంస్థలు రైతు సమస్యలను తీవ్రమైన, ముఖ్యమైన అంశంగా పరిగణించి ఆత్మహత్య నివారణ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. రైతులేని రాజ్యం నిలువదు. రైతుని కాపాడుకుంటేనే దేశం సస్యశ్యామలం అవుతుంది. అందుకే రైతుల ఆత్మహత్యలను నిరోధించి, రైతుకు ముఖ్యమైన స్థానం ఇచ్చి కాపాడాల్సిన అవసరం తక్షణావసరంగా గుర్తించాలి. మనదేశం వ్యవసాయ ఆధారిత దేశం కావడంతో దాదాపు 83 కోట్ల మందికి పైగా ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. 70 శాతం గ్రామీణ మహిళలు వ్యవసాయం జీవనాధారంగా జీవిస్తున్నారు. 1991లో వచ్చిన సంస్కరణల తర్వాత మూడు లక్షల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో లెక్కలు చెబుతున్నాయి. దేశంలో రోజుకు సగటున 46 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అంటే ప్రతి అరగంటకు ఒక రైతు చనిపోతున్నాడని అర్థం చేసుకోవచ్చు. వ్యవసాయం అసంఘటిత రంగంలో ఉండటంతో పథకాలు కూడా లబ్ధిదారులకు సరిగా చేరడం లేదు. అందుకే తెలుగు రాష్ట్రాల్లో రైతులకు బాగానే చేయూత లభిస్తున్నా.. ఆశించిన ఫలితాలు రావడం లేదు. తెలంగాణలో, రుణమాఫీ, రైతు భరోసా లాంటి పథకాలున్నాయి. ఏపీలోనూ అన్నదాతకు ఆర్థిక సాయం అందుతోంది. అయినా సరే రైతులు నిలదొక్కుకోలేకపోతున్నారు. వ్యవసాయంలో పేరుకుపోయిన సమస్యలు కర్షకుల్ని కుంగదీస్తున్నాయి. అందుకు కేవలం ఆర్థిక సాయంతో అన్నదాతకు భరోసా ఇవ్వడం కుదరదని చాలామంది నిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారు. వ్యవసాయ దిగుబడుల విషయంలోనూ మన దేశం చాలా వెనుకబడి ఉంది. హరిత విప్లవం తర్వాత దిగుబడి పెరిగిన మాట నిజమే అయినా.. ఇతర దేశాలతో పోలిస్తే మన దగ్గర ఉత్పాదకత ఇంకా తక్కువ గానే ఉంది. ఇక పంటలు అమ్ముకోవడానికి రైతులు నానా యాతన పడుతున్నారు. మార్కెట్లల్లో తీవ్ర అవినీతి చోటు చేసుకుంటోంది. ప్రభుత్వాలు ఈ అవినీతిని కట్టడి చేయలేక చేతులెత్తేస్తున్నాయి. అందుకే ఏటా మద్దతు ధర ప్రకటిస్తున్న పంటలకు కూడా పూర్తిస్థాయి ఆ ధర దక్కడం లేదు. వ్యవసాయంలో మహిళలు అత్యధిక సంఖ్యలో ఉన్నారు. కాబట్టి వారి సంక్షేమానికి ప్రత్యేక పథకాలు రూపొందించాలి. రుణాలు, రుణ హామీలు, రుణ బదిలీలు, మాఫీలు అన్నింటికి చట్టబద్ధత కల్పించి ప్రభుత్వాలు, బ్యాంకులు జవాబుదారీగా వ్యవహరిం చాలి. ప్రధానంగా వ్యవసానుబంధ రంగాలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలి. కోళ్లపెంపకం, పశువుల పెంపకం, కూరగాయల సాగను ప్రోత్సహించాలి. వీటికి మార్కెట్ సౌకర్యం కల్పించాలి.

రైతు సమస్యల పరిష్కారం లక్ష్యంగా 2004లో ప్రొఫెసర్ ఎంఎస్. స్వామినాథన్ అధ్యక్షతన జాతీయ రైతు కమిషన్ ఏర్పాటు చేశారు. పంటలకు మద్దతు ధరలపై శాస్త్రీయత ఉండాలనే అభిప్రాయం వచ్చింది. అనేక సూచనలు చేసింది. వాటిని ముందుగా అమలు చేయాలి. సుప్రీంకోర్టు రైతు ఆత్మహత్యల అంశాన్ని చాలా ప్రాధాన్యాంశంగా పరిగణించింది. రైతులు చనిపోయాక పరిహారం ఇచ్చి అదే పరిష్కారం అనుకోవడమే తప్పని సూత్రీకరించింది. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని మళ్లీ వాటిని చెల్లించకలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దశాబ్దాల తరబడి రైతులు చనిపోతున్నా ఆత్మహత్యల వెనుక అసలైన సమస్యను పరిష్కరించే చర్యలు లేకపోవడంపై సుప్రీం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. అయితే సంక్షోభాల నివారణకు శాస్త్రీయ దృక్పథం అవసరం. అప్పుడే వ్యవసాయం పురోగమించ గలదు. ఆత్మహత్యలను నిరోధించగలం. ఉత్పత్తిని పెంచగలం. దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రధాన భాగస్వామిని చేయగలం.

## తెలంగాణ ఉద్యమకారులకు భవిష్యత్తు భద్రత - రాయితీలు, భూమి, పించన్లపై కొత్త ఆశలు..!



మన్నారం నాగరాజు

తెలంగాణ సాయుధ పోరాటం భారత స్వాతంత్ర్యానికి ముందు నుంచే మొలకెత్తిన గొప్ప ప్రజల పోరాటం. ఇది కేవలం జమీందారుల జులుం మరియు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటం మాత్రమే కాదు, ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సమానత్వానికి మద్దతుగా సాగిన ఉద్యమం కూడా. 1946లో మొదలై 1951 వరకు కొనసాగిన ఈ పోరాటంలో వేలాది రైతులు, గిరిజనులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాగిన ఈ పోరాటం నిజాం పాలనలో కూలీలకు, రైతులకు శ్వాస వేసే మార్గాన్ని చూపింది.తెలంగాణ సాయుధ పోరాటం ఒక దశలో భూసంస్కరణల రూపంలో విజయాలు సాధించినప్పటికీ, అది పూర్తిగా ప్రజల ఆశయాలను నెరవేర్చలేకపోయింది. కానీ ఈ పోరాటం తెలంగాణ ప్రజల్లో చైతన్యాన్ని రగిలించింది. అదే చైతన్యమే తర్వాతి కాలంలో 1969లో జరిగిన తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి కలిగించింది.1969 ఉద్యమం తెలంగాణకు ప్రత్యేక రాష్ట్రంగా గుర్తింపు రావాలని డిమాండ్ చేస్తూ ప్రారంభమైనది. భారత ప్రభుత్వం ఇచ్చిన "జెంటిల్‌మెన్ అగ్రిమెంట్" మరియు ముల్కీ నిబంధనల ఉల్లంఘనకు వ్యతిరేకంగా విద్యార్థులు, నిరుద్యోగ యువకులు, సామాన్య ప్రజలు రోడ్డెక్కారు. ఈ ఉద్యమంలో సుమారు 369 మంది తమ ప్రాణాలను త్యాగం చేశారు. వారి త్యాగాలు తెలంగాణ రాష్ట్ర భావనకు బలమైన బీజాలను వేసాయి.ఈ ఉద్యమం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్రానికి బలమైన హెచ్చరికగా నిలిచింది. ప్రభుత్వ తీరుపై ప్రజల్లో కోపం పెరిగింది. ఉద్యమాన్ని నిలువరించేందుకు అప్పటి ప్రభుత్వం పోలీసు బలగాలను రంగంలోకి దించి, ఉద్యమకారులపై కాల్పులకు తెగబడింది. విద్యార్థుల రక్తంతో రోడ్డులు నిండిపోయిన ఘటనలు అప్పటికీ మానవ హక్కుల పరిరక్షకుల హృదయాలను కలిచివేశాయి.తెలంగాణ సాయుధ పోరాటం - 1969 ఉద్యమం మధ్య ఒక భావోద్వేగ అనుసంధానం ఉంది. రెండు ఉద్యమాలూ న్యాయం కోసం, ప్రాంతీయ అసమానతలకు వ్యతిరేకంగా సాగినవే. సాయుధ పోరాటం తాత్కాలికంగా ఓటమిని చవిచూసినా, ప్రజల ఆత్మవిశ్వాసాన్ని మేల్కొలిపింది. అదే స్ఫూర్తి 1969లో జ్వాలగా వెలుగొందింది.ఈ చరిత్రతెలంగాణ ఉద్యమాలకు మార్గదర్శకం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఈ పోరాటాలను మరువకూడదు. ఎందుకంటే ఇవే తెలంగాణ ప్రజల స్వాభిమానానికి పునాదులు. ఇక మలిదశ తెలంగాణ రాష్ట్రం సాధనలో ఎందరో ఉద్యమకారులు తమ జీవితాన్ని అంకితమిచ్చారు. విద్యార్థి నాయకత్వం నుండి రైతు, కార్మిక, ఉద్యోగ, మహిళా సంఘాల వరకూ.. ఈ ఉద్యమంలో విశేష పాత్ర పోషించిన ప్రతి వర్గానికి తెలంగాణ ఏర్పడిన తర్వాత న్యాయం జరగాలి అనే ఆశ ఉండటం సహజం. ఈ క్రమంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని కీలక హామీలు ప్రకటించడం గమనార్హం.కాంగ్రెస్ హామీలు - 250 గజాల స్థలం, పింఛన్ల ప్రకటనతెలంగాణ ఉద్యమకారుల త్యాగాలను గుర్తించినట్లు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది,ఉద్యమ కాలంలో పాల్గొన్న వారికి నివాస స్థలంగా 250 గజాల స్థలం మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఇది సామాన్య ఉద్యమకారునికి ఆర్థిక భద్రత కలిగించడమే కాక, గుర్తింపు భావాన్ని కూడా కలిగిస్తుంది.ఉద్యమ కాలంలో విద్యార్థి ఉద్యమాలు, కార్మిక పోరాటాలు, ఆత్మాహుతులు, నిరాహార దీక్షలకున్నవారికి పింఛను ప్రకటించాలన్న ఆలోచన వెలువడింది. ఇది స్వాతంత్ర సమయోధులకు ఇచ్చిన గుర్తింపు పద్ధతిని పోలి ఉంటుంది.ఉద్యమకారుల గుర్తింపును అధికారికంగా నమోదు చేయడానికి ప్రత్యేక ఐడీ కార్డులు ఇవ్వాలని ప్రతిపాదిస్తున్నారు. ఇది వారు ప్రభుత్వ పథకాల నుండి ప్రయోజనం పొందేలా చేస్తుంది.తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నవారు తమ వ్యక్తిగత ప్రయోజనాలను పక్కన పెట్టి, ప్రజా సంక్షేమం కోసం రక్తాన్ని చిందించారు. అలాంటి వారిని మరిచిపోవడం నైతికంగా తప్పు. తెలంగాణ వచ్చిన తర్వాత గత పాలకులు చేసిన తప్పు ఏమిటంటే, ఉద్యమకారులను గుర్తించడంలో ఆలస్యం చేశారు. ఎవరు నిజంగా ఉద్యమకారులు? ఎవరు పొలిటికల్ లబ్దిదారులు? అనే అంశాల్లో స్పష్టత లేకపోవడం వల్ల అర్హులకంటే అనర్హులే మేలు పొందారు.ఇప్పటికే ఉద్యమకాలంలో పాల్గొన్న ఎందరో వ్యక్తుల పేర్లు రికార్డుల్లో లేవు. చాలా మందికి పోలీస్ కేసులు ఉన్నాయి, మరికొందరు అరెస్టు కూడా అయ్యారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తీసుకునే గుర్తింపు విధానం పారదర్శకంగా ఉండాలి. ఉద్యమంలో సాక్ష్యాధారాలు (ఫోటోలు, FIRలు, వార్తలు)ఉద్యమ నాయకుల ప్రమాణాలు,స్థానిక సంఘాల సిఫార్సులు,పెద్ద ఎత్తున ఫేక్ ధృవీకరణలకు ఆస్కారం లేకుండా కఠినమైన నిబంధనలు ఉండాలి.

### సామాజిక న్యాయం - అన్ని వర్గాల ఉద్యమకారులకు హక్కు

ఉద్యమంలో BC, SC, ST, మైనార్టీ, అగ్రవర్ణాల్లో పేదలు. మహిళా ఉద్యమకారులు ఎంతగానో పాల్గొన్నారు. అయితే, అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్ని వర్గాలకు మాత్రమే లబ్ధి కలిగిన సందర్భాలున్నాయి. ఇది ఉద్యమ స్ఫూర్తికి విరుద్ధం. అందువల్ల ఈసారి ప్రభుత్వం ప్రతి వర్గానికీ సమానంగా లబ్ధి కలిగించే విధంగా పని చేయాల్సిన అవసరం ఉంది. భూమిని కేటాయించడం అనేది రాజకీయంగా సున్నితమైన అంశం. ప్రభుత్వానికి సరిపడా భూమి ఉంటేనే పంపిణీ సాధ్యం. ప్రస్తుతం GHMC పరిధిలోనూ, జిల్లాల్లోనూ ప్రభుత్వ భూములు పలు కేసుల్లో ఉన్నాయంటే, పంపిణీ సులభం కాదన్న అంచనాలు ఉన్నాయి. అందువల్ల భూమిని నగరాలలో ఇవ్వడం సాధ్యపడకపోతే, పక్కపక్కన ఉన్న గ్రామాల్లో స్థలాన్ని కేటాయించవచ్చు.ఒక పెద్ద సంఖ్యలో ఉద్యమకారులకు పింఛన్ ఇవ్వడం అంటే ప్రభుత్వ ఖజానాపైనా ఒత్తిడి ఉంటుంది. అయితే ఈ వ్యయం తక్కువైనప్పటికీ, మానవతా దృష్టితో చూస్తే ఇది అనవసరం కాదు. పింఛన్ ద్వారా ఆ ఉద్యమకారుడి గౌరవాన్ని నిలుపుతూ, అతని కుటుంబానికి భద్రత కలిగించవచ్చు.ఉదాహరణకు, ఉత్తరాఖండ్ ఉద్యమకారులకు ఉద్యమ పింఛన్ ఉంది. అదే విధంగా పోరాట వీరులకు కూడా కొంతమేర గుర్తింపు ఉంది. అటువంటి పాలసీలను తెలంగాణకు అన్వయిస్తూ, దీన్ని చట్టబద్ధంగా రూపొందించడం వల్ల అనేక తరాలకు ఇది ఒక దిక్సూచి అవుతుంది.

ఉద్యమ కారుడి బాధ్యత - ఉద్యమం తర్వాత ప్రజాసేవ పట్ల నిబద్ధత,ఒక ఉద్యమకారుడి బాధ్యత తెలంగాణ వచ్చిన తర్వాత కూడా ముగియదు. అతను సమాజంలోని నైతిక శక్తిగా మారాలి. రాయితీలు మాత్రమే ఆశించకుండా, తరం తర్వాత తరాలకు ఉద్యమ ఆత్మను బోధించాలనే కర్తవ్యం ఉంటుంది. ప్రభుత్వ సాయం దారులుగా కాకుండా, మార్గదర్శులుగా జీవించడమే నిజమైన గౌరవం.

తీవ్ర నిఘా - బోగస్ లబ్దిదారులకు అవకాశం లేకుండా చూడాలి గతంలో రైతు బంధు, షాదీ ముబారక్ వంటి పథకాల్లో బోగస్ అకౌంట్లు ఎక్కువగా వెలుగుచూశాయి. ఉద్యమకారుల విషయంలో అలాంటి అవకాశం తలెత్తకూడదు. అందుకే వీరికి ఇచ్చే రాయితీలు - భూమి, పింఛన్ మొదలైనవి నిఘా కమిటీల ద్వారా పరిశీలించాలి.

నియమబద్ధ పథకం - చట్టపరమైన రక్షణ అవసరం ఈ మొత్తం ప్రక్రియను చట్టబద్ధంగా తయారు చేయాలి. ఒక నిబంధనలతో కూడిన "తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ చట్టం" (Telangana Movement Veterans Welfare Act) రూపొందించి, దాన్ని శాసనసభలో ఆమోదించాలి.

ఉద్యమకారుల గౌరవానికి ఇది సరైన ఆరంభం కావాలి,తెలంగాణ ఉద్యమకారుల గౌరవానికి భూమి, పింఛన్లు మొదటిపటి మార్గాలు. కానీ ఈ త్యాగాన్ని గుర్తించే సాంస్కృతిక స్థాపనలు, ఉద్యమ చరిత్ర మ్యూజియంలు, ప్రతి జిల్లాలో ఉద్యమ వీరుల విగ్రహాలు వంటి సూచీలు కూడా అవసరం. ఇలా చేసేటప్పుడు మాత్రమే ఉద్యమకారుల త్యాగం పూర్తి స్థాయిలో గుర్తింపు పొందుతుంది.

ఇక స్థానిక సంస్థలలో ఉద్యమకారులకు అమరవీరుల కుటుంబాలకు పార్టీలు తమ టికెట్లు 10 శాతం కేటాయించాలి,ఇక్కడ తెలంగాణ అమరులకు, ఉద్యమకారులకు పింఛను మరియు 250 గజాల భూమిని ఇవ్వబోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానాల నేపథ్యంలో, దాని రూపకల్పన ఎలా ఉండాలి, భవిష్యత్ తరానికి స్ఫూర్తిగా నిలిచేలా ఎలాంటి నిర్మాణ సూచనలు అవసరమో వివరించే పదుల ఆర్టికల్ ఉంది,తెలంగాణ అమరులకు, ఉద్యమకారులకు న్యాయం చేయాలంటే మాటలకన్నా కార్యాచరణ ముఖ్యం - రూపకల్పనకు కొన్ని నిర్మాణ సూచనలుతెలంగాణ రాష్ట్రం సాధన కోసం వేలాది మంది యువత తమ జీవితాలను అర్పించారు. లక్షలాది మంది ఉద్యమకారులు తమ ఉద్యోగాలు, భవిష్యత్తు, కుటుంబాలను పక్కన పెట్టి ఉద్యమ బాట పట్టారు. అటువంటి ఉద్యమ కారులకు పింఛను, 250 గజాల స్థలం ఇవ్వాలన్న కాంగ్రెస్ పార్టీ వాగ్దానం ప్రజాస్వామ్య పరిరక్షణకు, న్యాయానికి సరైన అర్పణగా పరిగణించాలి. అయితే ఈ పథకాన్ని కేవలం ఓటు కోసం చేసే ప్రకటనగా కాకుండా, సార్ధకంగా అమలుచేసేందుకు స్పష్టమైన రూపకల్పన అవసరం.

### అర్హత ప్రమాణాలు ఖరారు చేయాలి

తెలంగాణ ఉద్యమంలో చదరంగం పట్టు వేసిన వారు, జైలు పాలైనవారు, లాఠీ ఛార్జ్, కేసులు ఎదుర్కొన్నవారు మొదలైనవారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి. ఉద్యోగాలు వదిలి ఉద్యమంలో పాల్గొన్నవారి వివరాలను స్థానిక కమిటీల ద్వారా ధృవీకరించాలి. ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థి, మహిళా సంఘాల, కళాకారుల పాత్రను గుర్తించాల్సిన అవసరం ఉంది.250 గజాల స్థల కేటాయింపుకు పారదర్శక విధానంస్థలం పట్టాలకంటే ప్లాట్ల రూపంలో ఇవ్వడం ఉత్తమం.అవసరమైతే గృహ నిర్మాణ సంఘాల ఆధ్వర్యంలో ఒకే విధంగా, సమగ్రంగా అభివృద్ధి చేసిన టౌన్‌షిప్‌లుగా తయారు చేయాలి.వీటిలో సామాజిక మౌలిక వసతులు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, మెమోరియల్ హాల్‌లు ఉండాలి.పింఛను విధానం - ఓ గౌరవ నివాళి ఉద్యమకారులకు కనీసం రూ. 20,000 నెలల పింఛను ఇవ్వాలి.ఇది సాధారణ వృద్ధాప్య పింఛనుతో పోల్చకూడదు. ఇది త్యాగానికి గుర్తుగా ఇవ్వబడుతుంది.వారికి ఆరోగ్య బీమా, కుటుంబ సభ్యులకు విద్యా సాయం వంటి అదనపు ప్రయోజనాలు ఇవ్వాలి.తెలంగాణ అమరవీరుల స్మారక కాంప్లెక్స్‌లుఉద్యమకారులకు కేటాయించే స్థలాల్లోనే తెలంగాణ అమరుల స్మారక భవనాలు, ఉద్యమ చరిత్రను తెలిపే మ్యూజియం ఏర్పాట్లు చేయాలి.దీనిద్వారా భవిష్యత్ తరాలకు ఉద్యమ స్ఫూర్తి అందుతుంది. ఆన్‌లైన్ రిజిస్ట్రీ, ఫిర్యాదు మెకానిజంఅర్హుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే వెబ్ పోర్టల్ ఉండాలి.ప్లాట్ కేటాయింపు, పింఛను ప్రక్రియను డిజిటల్ ట్రాక్చేయగలగాలి.అన్యాయంగా దుర్వినియోగాన్ని నిరోధించేందుకు అపీల్స్ కమిటీ, ఫిర్యాదు పరిష్కార కేంద్రాలు ఉండాలి.ప్రత్యేక గుర్తింపు కార్డులు ఉద్యమకారులకు ప్రత్యేకంగా గుర్తింపు కార్డు ఇవ్వాలి.ఈ కార్డు ద్వారా సర్వీసులలో సౌలభ్యం, పబ్లిక్ రికగ్నిషన్ లభిస్తుంది.ఆర్టీసీ, ప్రభుత్వ రవాణాలో ఉచిత ప్రయాణ సదుపాయం, పింఛన్ తీసుకునే ఉద్యమకారులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రాధాన్యత గల చికిత్స లభించాలి.

పిల్లలకు ఉపాధి అవకాశాల్లో ప్రాధాన్యత ఉద్యమకారుల కుటుంబ సభ్యులకు రుణాలలో సబ్సిడీలు, ఉద్యోగ శిక్షణ, వెంచర్ క్యాపిటల్ లాంటి వ్యవస్థలు ఉండాలి. అమరవీరుల కుటుంబాలు మరియు ఉద్యమకారుల కుటుంబాలకు ఇండస్ట్రీ పెట్టుకుంటామంటే రాయితీ కల్పించి వారికి ఇండస్ట్రీ పెట్టుకోవడానికి ప్రభుత్వం దోహతపడాలి.

యువతకు తెలంగాణ ఉద్యమ విశిష్టతను తెలియజేసేలా విద్యా పాఠ్యాంశాల్లో చేర్పు చేయాలి. అమరవీర కుటుంబాలకు ప్రభుత్వం బ్లడ్ బ్యాంకులు మంజూరు చేయాలి ఆ అమరులు పేరు పైనే ఉండాల్సిన అవసరం ఉంది.అమలులో జవాబుదారీ యంత్రాంగం జిల్లా స్థాయిలో పర్యవేక్షణ కమిటీలు, రాష్ట్ర స్థాయిలో హైపవర్ కమిటీ ఏర్పాటు చేయాలి.ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రగతి నివేదిక విడుదల చేయాలి. తరతరాలకూ గుర్తుండేలా - ఉద్యమ స్ఫూర్తి నిలిపే నిర్మాణాలుఉద్యమ కారులకు ఇచ్చే స్థలాల్లో ఒక "తెలంగాణ ఉద్యమ వారసత్వ పాఠశాల" ఏర్పాటు చేయాలి.విద్యార్థులకు ఉద్యమ గాథలు తెలిపే కళా ప్రదర్శనలు, రచనలు, పాఠశాల ప్రాజెక్టులు నిర్వహించాలి. అలాగే ఇండస్ట్రీ పాలసీలో ఆ ఆ వర్గాల ఉద్యమంలో పాల్గొన్న వారికి నిరుద్యోగ యువతకు ఇండస్ట్రీస్ కల్పించాల్సిన అవసరం ఉంది. అలాగే కులాల వారీగా పోరాటం చేసిన వారికి కల్పించాల్సిన అవసరం ఉంది. ఇక విద్యార్థులకు ప్రైవేటు ఉద్యోగాలలో పాఠశాలల్లో వారిని గుర్తించి లబ్ధి చేయాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉంది. ఉద్యమకారుల పిల్లల కోసం భవిష్యత్తు తరానికి నాందిగా ఒక సంస్థగా ఏర్పాటు చేసి లబ్ధి చేయాల్సిన అవసరం ఉంది. తెలంగాణ ఉద్యమకారులకు రైలు, విమాన లో రాయితీ కల్పించాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. ఇక తెలంగాణ చరిత్ర కొరకై పోరాటం చేసి అమరుల జీవిత చరిత్రలను పాఠ్యపుస్తకాల్లో మరియు వివిధ రూపాల్లో ఆటపాట మాటలో ప్రభుత్వం చెప్పాల్సిన బాధ్యత ఉంది. ఇక తెలంగాణ ఉద్యమకారులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలి. భవిష్యత్తు తరానికి తెలంగాణ ఉద్యమాన్ని చెప్పే విధంగా హరికథలు పాటల రూపంలో తెలంగాణ ఇచ్చిన తల్లిగా సోనియాగాంధీ పేరుతో ఆనాటి జరిగిన పార్లమెంట్లో సంఘటనలను చెప్పాల్సిన బాధ్యత అలాగే ఆర్టికల్ 3 రాజ్యాంగంలో పొందుపరిచిన అంబేద్కర్ గురించి పాఠ్యపుష్యకాల్లో రచించాల్సిన అవసరం ఉంది. అలాగే రాష్ట్రం నలుమూలల అమరుల స్తూపం( ఇండియా గేటు లాగా) పెట్టి అక్కడ తెలంగాణ పోరాటం తెలంగాణ భాష పాటలు సాంస్కృతిక పెట్టాల్సిన అవసరం ఉంది . దానివల్ల టూరిజం పెరుగుతుంది చరిత్ర రానున్న పౌరులకి చెప్పినట్టు అవుతుంది కాబట్టి ఈ పథకాలను ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం ది. ఇక తెలంగాణ ఉద్యమంలో 69 లో ప్రాణాలు కోల్పోయిన వారికి వారి భవిష్యత్తు వారి పిల్లలకి చేయూతనిచ్చాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది. ఆనాటి ఉద్యమకారులను గౌరవించాల్సిన అవసరం ఉంది. మహానగరంలో హైదరాబాదులో నడిబొడ్డున తెలంగాణ అమరుల స్తూపం తెలంగాణలో అమరులైన దాదాపు 1300 మంది ఆత్మగౌరవ సూచికగా( ఇండియా గేటులాగా) ఏర్పాటు చేస్తే వివరాలకు చరిత్రకు నిదర్శనం. ఇక ప్రతి సంవత్సరం ఉద్యమ కారుల దినోత్సవంగా ప్రత్యేక గౌరవ సభలు ఏర్పాటు చేయాలి. ఎక్కడైతే అమరత్వం పొందిన ఆ బిడ్డలకి. ఆ ఊరి పేరును ఆ అమరత్వం పొందిన వారి పేరుపై నామకరణం చేయాల్సిన అవసరం ఉంది. అలాగే తొలి మలిదశ తెలంగాణ అమరుడు శ్రీకాంత్ చారి పై ఒక యూనివర్సిటీ కి పేరు పెట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.కొన్ని సంఘాలు తెలంగాణ ఉద్యమకారులకు మేము 250 గజాలు ఇస్తాం. మాకు డబ్బులు ఇవ్వండి అంటూ కొంత బ్రోకర్ సంఘాలు ఏర్పాటు చేసి ప్రజలు మోసం చేయడానికి సిద్ధమైనాయి. అలాంటి సంఘాలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. కొంతమంది కుహనా మేధావులు అనేక సంఘాలను ఏర్పాటు చేయడం వల్ల ఉద్యమకారుల భవిష్యత్తు నాశనమవుతున్నాయి వీటిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం గానీ పార్టీలకతీతంగా సామరస్యంగా ఉద్యమకారుల వారి భవిష్యత్తు తో పాటు జర్నలిస్ట్ సంఘాలు, న్యాయవాదుల సంఘం ,కుల సంఘాలు, డాక్టర్ సంఘాలు, కళాకారుల సంఘాలు, బిక్షాటన చేసే సంఘాలు, తెలంగాణలో అనేక సంఘాలను పార్టీలకు అతీతంగా వారికి లబ్ధి చేయాల్సిన బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పై ఉంది.తెలంగాణ ఉద్యమం తలపెట్టినది కేవలం భౌగోళికంగా ఒక రాష్ట్రం సాధించడం మాత్రమే కాదు. అది ఆత్మగౌరవం, స్వీయ పరిపాలన, న్యాయం కోసం త్యాగాల పునాది. అటువంటి ఉద్యమానికి పాలుపంచుకున్న వారికి వాస్తవికంగా గౌరవం ఇచ్చే విధంగా పథకాలు రూపొందించాలి. అప్పుడు మాత్రమే, అది ఒక తరం త్యాగానికి మరో తరం అభివృద్ధి రూపంగా నిలుస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వాగ్దానాలు ఈ మేరకు కార్యరూపం దాల్చాలని ప్రజలు ఆశిస్తున్నారు.

# ఖైరతాబాద్ లో ఉన్న అమ్మవారి టెంపుల్ కమిటీలకు బోనాల చెక్కుల పంపిణీ



**హైదరాబాద్ వెలుతురు జూలై 09:**
బుధవారం రోజున బోనాల పండగ సందర్భంగా ఖైరతాబాద్ నియోజకవర్గం టెంపుల్స్ కమిటీస్ కి ఖైరతాబాద్ నియోజకవర్గం శాసనసభ్యులు దానం నాగేందర్ ఆదేశాల మేరకు వారి క్యాంప్ ఆఫీసులో హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్, మరియు షేక్పేట్ ఎంఆర్ఓ అనితారెడ్డి బోనాల పండుగ చెక్స్ నో టెంపుల్ కమిటీస్ కి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు మరియు టెంపుల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బడి పిల్లల భద్రతపై ప్రభుత్వం నిర్లక్ష్యం ..

- బిఆర్ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు...



**కూకట్ పల్లి జూలై 9 వెలుతురు:**
బడి పిల్లల భద్రతపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సమంజసం కాదని బిఆర్ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ శ్రీ రామ్ నగర్ కాలనీ లోని మండల్ పార్షద్ ప్రాథమిక పాఠశాల చుట్టూ పరిసరాలలో రాత్రి వేళలో లైట్లు లేకపోవడంతో, పరిసరాలు శుభ్రం లేక ప్రతిరోజూ పాఠశాల ప్రాంగణంలోకి విష సర్పాలు వస్తుండడంతో విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారన్న విషయం తెలుసుకొని ఆయన విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సతీష్ రావు మాట్లాడుతూ పాఠశాల కాంపౌండ్ వాల్ చుట్టు రాత్రి వేళల్లో వెలుతురు ఉండేలా లైట్లు అమర్చి, స్నేక్ రిపేలెంట్ పౌడర్ లేదా కిరోసిన్ పోసి పాములు, ఇతర కీటకాలు రాకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, శివ సాగర్, కళ్యాణ్, వెంకటేశ్వర రావు, మున్నీర్, రాజు, అరవింద్, మాధవరెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పి. రామదాసు గౌడ్...



**కూకట్ పల్లి జూలై 9 వెలుతురు:**
శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ చెందిన పి. రామదాసు గౌడ్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. తనపై నమ్మకంతో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు కాంగ్రెస్ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రామదాసు గౌడ్ మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తున్న నాకు టీపీసీసీ గుర్తించి ఈ పదవి ఇవ్వడం సంతోసంగా ఉందన్నారు. పార్టీ బలోపేతానికి ఎల్ల వేళలా కృషి చేస్తానన్నారు. నాకు ఈ పదవి రావటానికి కృషిచేసిన పిసీసీ అధ్యక్షులు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# కల్తీ కళ్ళు తాగి అస్వస్థత గురైన వారిని నిమ్స్ ఆస్పత్రిలో పరామర్శించిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు.



**కూకట్ పల్లి జూలై 9 వెలుతురు:**
కూకట్ పల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు హైదర్ నగర్ డివిజన్ సీనియర్ నాయకులు సింగం శ్రీకాంత్, వెంకటేష్ యాదవ్ ,షేక్ షరీఫ్ , ఎండి కలీం తో కలిసి మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు బాధితులని బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన నిమ్స్ వైద్యులతో మాట్లాడి బాధితుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వారు 25 మంది ఐసీయూలో అడ్మిట్ కావడంతో వారి పరిస్థితి నిలకడగా ఉందని, కాకపోతే క్రియాటిన్ లెవెల్స్ 4 నుంచి 6 మధ్యలో ఉండటం ఆందోళనకరమని ఇద్దరికీ డయాలసిస్ జరుగుతుందని వైద్యులు తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాధవరం రంగారావు మాట్లాడుతూ కేవలం మెరుగైన వైద్యం మాత్రమే కాదు బాధిత కుటుంబాలకి ,చనిపోయిన వారి కుటుంబాలకి కాంగ్రెస్ ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని, ఇందుకు కారణమైనటువంటి వారి మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంత మాత్రమే కాకుండా హాస్పిటల్లో అడ్మిట్ కానీ వారు అనేకంగా ఉన్నారని, అలాంటి వారిలో ఇంట్లోనే మరణించిన హైదర్ నగర్ స్వరూప కూడా ఒకరని ఆయన తెలిపారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలి..

- కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు...



**కూకట్ పల్లి జూలై 9 వెలుతురు:**
సీసీ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్ కమల ప్రసన్న నగర్ కాలనీలో రూ. 25 లక్షల వ్యయంతో జరుగుతున్న సిసి రోడ్ నిర్మాణ పనులను ఆమె బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డు పనుల నాణ్యతతో చేపట్టి, వీలైనంత త్వరగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ నిఖిల్, వర్క్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి, కాలనీ ప్రెసిడెంట్ శేఖర్, రాము, బండప్ప తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను కాల రాస్తే ఖబడ్దార్

**యంవి రమణ, రాష్ట్ర కన్వీనర్ చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ**

**హైదరాబాద్ వెలుతురు జూలై 09:**
కార్మికులు, కర్షకులు, వృత్తిదారులు దేశవ్యాప్తంగా చేస్తున్న సమ్మెలో భాగంగా సికింద్రాబాద్ లోని చిలకలగూడ చౌరస్తా వద్ద మత్స్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ, సభ జరిగింది. మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కొప్పు పద్మ అధ్యక్షతన జరిగిన సభలో వృత్తి సంఘాల రాష్ట్ర కన్వీనర్ ఎం వి రమణ మాట్లాడారు. ఎన్నో ఏండ్లుగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ సర్కార్ రద్దు చేసి కార్పొరేట్ సంస్థలకు ఉపయోగపడే విధంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చారని వాటి వలన కార్మిక హక్కులు పూర్తిగా హరించబడతాయన్నారు. కనీస వేతనాలు పొందలేరని, కార్మికులు యూనియన్ పెట్టుకునేటువంటి హక్కు లేకుండా చేస్తుందని, కార్మికులని కట్టు బానిసలుగా చేసేటువంటి ఈ లేబర్ కోడ్ లను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ రిజర్వేషన్ లేకుండా చేసేటువంటి విధానాన్ని వ్యతిరేకించాలన్నారు.విద్యుత్ బిల్లులు కూడా కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చింది. ఇది విద్యుత్తు సంస్థను రాష్ట్రాల చేతిలో లేకుండా చేసి కేంద్రం తన గుప్పెట్లకు తెచ్చుకొని కార్పొరేట్ శక్తులకు అమ్మాలని ఈ బిల్లు తీసుకొచ్చారు. పేదలకు, వృత్తిదారులకు ఇచ్చే



ఉచిత సబ్సిడీ పథకాలు రద్దవుతాయని తెలియజేశారు. ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ విధానాలు వృత్తిదారులకు ఉరితాళ్ళు గా మారుతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారుల వృత్తిలోకి కార్పొరేట్ శక్తులు ప్రవేశిస్తున్నాయని దీనివల్ల లక్షలాదిమంది వృత్తి దెబ్బ తింటుందని అన్నారు. అన్ని సంఘాలు ఐక్యమై చట్టాలు రద్దు అయ్యేంతవరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. %+వీూ% రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి సర్కారు లాగానే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రవర్తిస్తుందని 10 గంటల పని విధానం అమలు జరిగే విధంగా జీవో జారీ చేయడం దుర్మార్గం అన్నారు. దీనికి వ్యతిరేకంగా వృత్తిదారులమంతా కలిసి ఉద్యమించాలి అన్నారు. ఈ సమావేశంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి మరియల గోపాల్ , జోన్ సిఐటియు కన్వీనర్ ఆర్ మల్లేష్ గండ్ల అమరావతి కే. అరుణ బక్కిబాలమణి దామెర రాజమణి కర్రెల్లి నవనీత గౌటి మంజుల గౌటి రేవతి గౌటి సంధ్య పాక లావణ్య బి. వినోద కైరంకొండ లక్ష్మీ పాక మంజుల పాక సాయి కరుణశ్రీ డి. రేణుక మామిండ్ల జగదీష్ తదితరులు పాల్గొన్నారు

# రక్తదానం చేయండి... ప్రాణ దాతలు కండి..

- బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్



**కూకట్ పల్లి జూలై 9 వెలుతురు:**
రక్తదానం చేయండి...ప్రాణదాతలుగా నిలవాలని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ యువతకు పిలుపునిచ్చారు. భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమాలలో భాగంగా మేరా యువ భారత్ ఆధ్వర్యంలో నేడు ఆల్విన్ కాలనీ డివిజన్, భూదేవిహిల్స్ కాలనీ, రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ రక్తదాన శిబిరం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ ఎన్ రామచందర్ రావు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యువమోర్చా ప్రబారి కాసం వెంకటేశ్వర్లు యాదవ్ , బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ల మహేందర్ హాజరవుతున్నట్లు తెలిపారు. కావున రక్తదానం ప్రాణదానం అనే మహోత్తర కార్యక్రమంలో పాల్గొని ప్రాణ దాతలు కావాలని యువతను ఆయన కోరారు. అలాగే బిజెపి నాయకులు కార్యకర్తలు నరేంద్ర మోడీ అభిమానులు, రామచందర్ రావు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలిపారు.

# నాలుగు లేబర్ కోడ్ ల రద్దు కై సంఘటితంగా గళం విప్పిన కార్మికలోకం..

**సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్**

**కూకట్ పల్లి జూలై 9 వెలుతురు:**
కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలోనీ నర్సాపూర్ ఎక్స్ రోడ్ నుండి దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ర్యాలీ ప్రారంభమైంది. ఈ ర్యాలీకి సిఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ టిఫిసిసి లేబర్ సెల్, ఐ ఎన్ టీ యు స్వ్హిందాడి సుదర్శన్ రెడ్డి లు, సబ్బని భాస్కర్ లు పాల్గొని వారు మాట్లాడుతూ బీజేపీ కేంద్ర ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నుండి కార్మికుల పొట్ట కొడుతూ కార్పొరేట్ గద్దలకు పెడుతున్నారని అన్నారు. దాంట్లో భాగంగానే కార్మికులను కట్టు బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చి కార్మికులకు యూనియన్ పెట్టుకునే అవకాశం లేకుండా చేస్తుందన్నారు. కార్మికులకు సేవంత్ పే కమిషన్ ప్రకారం రూ.27,650 కనీసం ఇవ్వాలని , కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఫ్లోర్ లెవల్ కనీస వేతనాల కమిటీ ల ఆధ్వర్యంలో దేశ ప్రధాని కార్మికులకు కనీస




వేతనం రోజుకు రూ 178లు ఉండాలని, అంటే నెలకు రూ4,658లు ఉండాలని చట్టం తెచ్చి కార్మికుల మీదా కేంద్ర ప్రభుత్వం కీ ఉన్న ప్రేమ అని ఆవేదన వ్యక్తం చెసారు. దేశం లో నిత్యావసర ధరలు బగ్గు మంటున్నాయి ధరలకు తగ్గట్లుగా దేశం లోని ప్రతి కార్మికులకు కనీస వేతనం రూ 26,000లు ఇవ్వాలని సమ్మె సందర్భంగా డిమాండ్ చెసారు. స్కిం వర్కర్స్ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తుంచాలని అన్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం తక్షణమే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చెయ్యాలని లేని పక్షంలో బీజేపీ ప్రభుత్వం ప్రజలు,కార్మికులు,వ్యవసాయ కూలీ లు తగిన బుద్ది చెప్పే వరకు ఊరుకోం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు అనిత, సబియా, వి. వెంకట్ నర్సయ్య, మల్లేష్, యాదవరెడ్డి, మహిళా సంఘం మండల కార్యదర్శి ఏ. విజయ, అధ్యక్షులు రాలు సుగుణ,డివై ఎస్ ఐ మండల కార్యదర్శి చైతన్య రెడ్డి, కర్కల ఉపేందర్ రెడ్డి, కాస నర్సింహా యాదవ్, కావలి గోపాల్, మండల సంపత్ కుమార్, సాయిపేట మల్లేష్, గోకర్ల లక్ష్మి నారాయణ, మోహన్ రావు,రమణ, నాగరాజు, లక్ష్మి, వనిత, స్వాతి, మౌనిక, వినోద, లక్ష్మి భాయ్, విజయ లక్ష్మి, సుమలత, భాషమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ కల్లు తాగి అస్వస్థకు గురైన బాధితులకు సరైన వైద్యం అందించాలి...

**సిపిఎం పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్**

**కూకట్ పల్లి జూలై 9 వెలుతురు:**
కూకట్ పల్లి ప్రాంతంలోని శంషాగూడ కల్లు కాంపౌండ్ లో కల్తీ కల్లు తాగి అస్వస్థకు గురైన బాధితులను సిపిఎం పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లు కాంపౌండ్ లో విచ్చలవిడిగా కల్తీకల్లు అమ్ముతున్నారు చాలామంది ప్రజలు ప్రమాదాల బారిన పడుతూ మరణిస్తున్నారు ఎక్సైంజ్ డిపార్ట్మెంట్ పూర్తిగా వైఫల్యం చెందినట్లు స్పష్టంగా కనిపిస్తుంది శంషాగూడ కల్తీకల్లు విషయంలో స్పష్టంగా ఎక్సేంజ్ డిపార్ట్మెంట్ వైఫల్యం కనిపిస్తుంది ఎక్స్చేంజ్ డిపార్ట్మెంట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని, బాధితులను రాష్ట్ర ప్రభుత్వం



ఆదుకోవాలని, ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం ఆదివారం సోమవారం మూడు రోజులలో వందలాదిమంది షంషీగూడ కళ్ళు కాంపౌండ్ లో కల్లు తాగిన వాళ్ళు ఉన్నారని కూకట్పల్లి ప్రాంతంలోని ప్రైవేట్ హాస్పిటల్లో చాలామంది చికిత్సలు పొందుతున్నారని అన్నారు. వారికి మెరుగైన వైద్యం అందించే విధంగా ప్రభుత్వం తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ బాలనగర్ మండల కమిటీ సభ్యులు చైతన్య రెడ్డి, బాధిత కుటుంబం శివ, మహేశ్వరి ఉన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై ఒక్కో పార్టీ ఒక్కో విధంగా మాట్లాడడం సరికాదు

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్**

**హైదరాబాద్ వెలుతురు జూలై 09:**



స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల పెంపు గురించి ఒక్కో పార్టీ ఒక్కో విధంగా మాట్లాడి బీసీలను గందరగోళానికి గురి చేయడం సరికాదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ ఒక పార్టీ ఏమో జీవో తెచ్చి రిజర్వేషన్లు పెంచాలని అంటుంటే ఇంకో పార్టీ ఏమో పార్లమెంటులో చట్టం చేయాలని అంటున్నారని నిజంగా ఈ అగ్రకుల పార్టీలకు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఏదో రకంగా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచాలి కానీ ఈ విధంగా ఒకరి మీద ఒకరు నిందలు వేసుకుంటూ రిజర్వేషన్లు పెంచకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఈ రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగానే చూస్తున్నారని అన్నారు. ఏది ఏమైనా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని అన్నారు.బూర శ్రీనివాస్,నామ సైదులు

# "సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి" ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలి

**రాష్ట్ర అదనపు సంచాలకులు డాక్టర్ ఆర్. పుష్ప.**

**హైదరాబాద్ వెలుతురు జూలై 09:**
వర్షాకాలంలో ప్రభలే త్రాగునీటి మరియు దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల పట్ల ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రత పాటించి అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర అదనపు సంచాలకులు మరియు హైదరాబాద్ జిల్లా సీజనల్ వ్యాధుల నియంత్రణ ప్రత్యేక అధికారి డాక్టర్ ఆర్. పుష్ప అన్నారు. బుధవారము సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి ఆడిటోరియంలో సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లు, ఆరోగ్య మరియు జి.హెచ్.ఎం.సి సిబ్బందికి నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ, ఈ వర్షాకాలంలో నీటి ద్వారా నీళ్ల విరోచనాలు, డయేరియా, టైఫాయిడ్, జ్వరము, దగ్గు, జలుబు, దోమల ద్వారా మలేరియా, డెంగు, చికెన్ గున్యా, బోధకాలు, మెదడువాపు వ్యాధులు వ్యాపిస్తాయని, వీటిపట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు, జి.హెచ్.ఎం.సి సిబ్బంది సమన్వయము మరియు సహకారంతో సమావేశాలు నిర్వహించి, నీటి నిల్వలు లేకుండా, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి, పైపుల లీకేజీ అరికట్టుటకు, పరిసరాల పరిశుభ్రతకు, దోమల నివారణకు తగు మందులు స్ప్రే చేయాలన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జె. వెంకటి ఈ సదస్సులో మాట్లాడుతూ వర్షాకాలము ప్రారంభమయ్యే జూన్ మాసము నుండి పక్కా ప్రణాళికతో




వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టామని, నీటి నిల్వలు లేకుండా, దోమలు పెరిగే ప్రదేశాలను గుర్తించి, లార్వా నివారణ చర్యలు చేపట్టామని ప్రతి శుక్రవారం డ్రైడే పాటిస్తున్నామని తెలియజేశారు . ప్రతి బస్తీ దవాఖాన మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాలలో ర్యాలీలు నిర్వహించాలని మెడికల్ ఆఫీసర్స్ కు ఆదేశించడం జరిగినది అని తెలియజేశారు. క్షేత్రస్థాయిలో ఆరోగ్య సిబ్బంది మరియు జిహెచ్ఎంసి సిబ్బంది కలిసి లార్వా సర్వే మరియు ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నారని. సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు, నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారన్నారు. మహిళా ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, మలేరియా సిబ్బంది తగు ప్రణాళిక ప్రకారం ఇంటింటా సర్వే జరిపి జ్వరం అనుమానితులకు రక్త పూతల తీసి సూచనలు సలహాలు చికిత్సలు, సత్వరమే అందజేయాలని కోరారు. జోనల్ మలేరియా మరియు సీజనల్ వ్యాధుల ప్రత్యేక అధికారి డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది ప్రతి రోజు గృహములలో జ్వర సర్వేతో పాటు, దోమల యొక్క లార్వా నిల్వలను గుర్తించి, తొలగించుటకు, ఇంటిలో ఉన్న సభ్యులందరికీ అవగాహన కల్పించి దోమల నివారణకు నిరంతర చర్యలు చేపట్టలన్నారు. ఈ సదస్సులో వ్యాధుల గణాంక వివరాలు మరియు చేపడుతున్న చర్యలపై జిల్లా మలేరియా అధికారి డాక్టర్ హర్ష యాదవ్ వివరించినారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం, విజయకుమారూ సహాయ సంచాలకులు, జిల్లా మీడియా అధికారి జక్కుల రాములు, జిహెచ్ఎంసి సీనియర్ ఎంటమాలాజిస్ట్ లు డిప్యూటీ.డెమో టి.నరసింహ మరియు ఆరోగ్య విస్తరణ అధికారి ఆంజనేయులు సిబ్బంది పాల్గొనినారు.



https://epaper.velthuru.com

నల్గొండ వెలుతురు

# స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

**సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు.**

**రామన్నపేటలో సిపిఎం సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె.**




**రామన్నపేట వెలుతురు న్యూస్ జులై 09**

స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నిరంకుశ చట్టాల రద్దుకై కార్మిక లోకమంతా తిరగబడాలని సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా రామన్నపేట సిపిఎం సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమ్మె కార్యక్రమంలో,ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి కార్పొరేట్లకు లబ్ధి చేకూర్చే విధంగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మారుస్తూ నాలుగు లేబర్ కోట్లుగా రూపొందించి, ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచి కార్మికుల శ్రమను దోచుకోవాలన్న కుట్ర చేస్తుందని అన్నారు. శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా అనేక కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్వాతంత్ర పోరాటాన్ని తలపించేలా కోట్లాదిమంది కార్మికులు సమ్మెలో పాల్గొనడం జరుగుతుందని, అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం అసంఘటిత కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వకుండా,ఆరోగ్య భద్రత కల్పించకుండా కార్మికుల సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయమంటూ వట్టి మాటలు చెబుతూ కార్మికులకు,రాజ్యాంగబద్ధంగా మేలు చేసే చట్టాలను నిర్వీర్యం చేసి ఆదాని అంబానీలకు లబ్ధి చేకూర్చే కోడ్ ను తీసుకురావడం హేయమైన చర్య అని,



బిజెపి ప్రభుత్వానికి కార్మికులు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నిరంకుశ చట్టాలను తెలంగాణ రాష్ట్రంలో 8 గంటల పని విధానానికి స్వస్తి చెప్పి 10 గంటల పని విధానానికి రేవంత్ ప్రభుత్వం ఆజ్యం పోయడం తగదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై అన్ని వర్గాల కార్మికులు ప్రజలు భాగస్వామ్యమై సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగే సోములు, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్,బల్గూరి అంజయ్య,మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్,కందుల హనుమంతు,కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గన్నబోయిన విజయభాస్కర్,గాదె నరేందర్,బావండ్లపల్లి బాలరాజు,మీర్ ఖాజా అలీ,నాగటి ఉపేందర్, మేడి గణేష్,తొలుపునూరి శ్రీనివాస్,ఆవనగంటి నాగేష్, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బందెల బిక్షం, నకిరేకంటి రాము, అంగన్వాడీ యూనియన్ మండల అధ్యక్షురాలు గురుకు లలిత, గ్రామపంచాయతీ కార్మికుల మహిళా కన్వీనర్ మంచాల రేణుక, నాయకులు గాదె కృష్ణ,మునికుంట్ల లెనిన్, గంటెపాక శివకుమార్,పుట్టల ఉదయ్ కుమార్,శానగొండ రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులను హరించే జీవోలను వెంటనే రద్దు చేయాలి

**సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ్మా**



**రామన్నపేట వెలుతురు న్యూస్ జులై 09**

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేస్తూ గో, నో 282 ను రద్దు చేయాలి. అసంఘటిత రంగ కార్మికుల హక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ వెంటనే,ఉపసంహరించుకోవాలని, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ.ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగె నరసింహ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజున రామన్నపేట మండల కేంద్రంలో జరిగిన బైక్ ర్యాలీ సమ్మె నిర్వహిస్తూ సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని సమయాన్ని 10 గంటలకు మారుస్తూ జీవో నెంబర్ 282 ను తీసుకువచ్చి కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నం చేసిందని, వాటిని కార్మికుల ఐక్య పోరాటంతో తిప్పికొట్టాలని, ఆయన పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలను యధావిదంగా కొనసాగించాలని కనీస వేతనం 26,000 మరియు కనీస పెన్షన్ నెలకు 5000 రూపాయలని ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని ప్రభుత్వం రంగ సంస్థలను అన్ని 100% విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, ఉపసంహరించుకోవాలని స్టీమ్ వర్కర్లను క్రమబద్ధీకరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు వెంటనే పర్మినెంట్ చేయాలని ట్రాన్స్ పోర్ట్ రంగ కార్మికులైన లారీ, ఆటో మరియు హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని 2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని భారీగా పెంచిన ఇన్సూరెన్స్ చార్జీలను, తగ్గించాలని పోలీస్ మరియు ఆర్టిఏ అధికారుల బెదిరింపులను ఆపాలని డిమాండ్ చేస్తూ ఈరోజు జరిగిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు గొరిగే నరసింహ, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఎర్ర రమేష్ గౌడ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కళ్ళెం రాంచందర్, పట్టణ కార్యదర్శి రచ్చయాదగిరి , ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు, బత్తుల సత్తయ్య , శివరాత్రి సమ్మయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు కందుకూరు దుర్యోధన, పెండం నరసింహ, రైతు సంఘం నాయకులు ఊటుకూరు కృష్ణ,సిహెచ్ మల్లేశం, కళ్లెం యాదగిరి, కడమంచి జగన్నాథం, ఏనూతల రమేష్, అమాలి కార్మికులు తోటకూర అంజయ్య, బండ స్వామి, మోటార్ నగేష్, గొరిగే రవి, చొప్పరి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేసిన మారేపల్లి మల్లారెడ్డి



**రామన్నపేట వెలుతురు న్యూస్ జులై 09**

కోమ్మాయిగూడెం గ్రామంలో ఇటీవల తాటిచెట్టు పై నుండి ప్రమాదవ శాత్తు కింద పడి మరణించిన ఎర్ర తిరు మల్లేష్ కుటుంబాన్ని పరామర్శించి 20,000/- రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.అలాగే అనారోగ్యం తో ఇబ్బంది పడుతున్న కొండగడప యాదయ్య ని పరామర్శించి 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో గురిజాల అంజిరెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు మోటే మారయ్య, కునూరు కృష్ణ, ఆగు ఆనంద్, ఎర్ర శేఖర్, గోపగోని కృష్ణ, బోయపల్లి మల్లయ్య, ఎర్ర వెంకటేష్, గురిజాల మహేష్ రెడ్డి, కల్లూరి శివ, ఎర్ర నర్సింహా, పోలగోని నర్సింహా, వీరమళ్ళ నర్సింహా, వీరమళ్ళ నరేష్, పరశురాం, అంబాలా మహేష్, జల్లెల్ల లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఐ జే యు ప్రధాన కార్యదర్శిగా బొంత ప్రభాకర్ ఎన్నికపై జర్నలిస్టుల హర్షం

**వెలుతురు న్యూస్, అచ్చంపేట జూన్ 9:**




తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఐజేయు అనుబంధ సంఘం నగర్ కర్నూల్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శిగా అచ్చంపేట డివిజన్ (V6 ) ఛానల్ లో పనిచేస్తున్న బొంత ప్రభాకర్ ఏకగ్రీవంగా ఎన్నికైనందున అచ్చంపేట డివిజన్ కమిటీ అధ్యక్షులు సాయిబాబా, కార్యదర్శి వెంకటయ్యలు కోశాధికారి మంచాల,లక్ష్మీపతి నాయకులు శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్, బాలరాజు, రవి, డివిజన్ నాయకులు వెంకటేష్, నారాయణ, అంతయ్య, రాములు, వెంకటేష్, రవి, తాహెర్, రాఘవేందర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు వర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి బి.ప్రభాకర్ మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకొని ఎన్నికలకు సహకరించిన ప్రతి జర్నలిస్ట్ మిత్రులకు తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. పాత్రికేయుల సంక్షేమం కోసం సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి అహర్నిశలు కృషి చేస్తూ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తానని ఆయన తెలిపారు.

## ఘనంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 77వ ఆవిర్భావ దినోత్సవం

**వెలుతురు న్యూస్, అచ్చంపేట/అమ్రాబాద్ జూన్ 9:**

అమ్రాబాద్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏబీవీపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి



అమ్రాబాద్ ఏబీవీపీ బాగ్ ప్రముఖ నోముల అక్షిత్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశభక్తికి జాతీయ శక్తికి మారుపేరు జ్ఞానం శీలం ఏకత సిద్ధాంతంతో వివేకానందుని ఆశయాలతో విద్యకు అండగా విద్యార్థికి అండదండగా దేశ పునర్నిర్మాణమే తమ ఎజెండాగా నేటి విద్యార్థి రేపటి పౌరుడై వ్యక్తి నిర్మాణం ద్వారా జాతీయ పునర్నిర్మాణం అనే మహా యజ్ఞ కార్యాన్ని నిర్మిస్తున్న జాతీయవాద బావా లతో సమాజానికి పరిచయం చేసిన మన అందరి మాతృ సంస్థ దేశ వ్యాప్తంగా సర్వవ్యాపి సర్వస్పర్శగా విస్తరిస్తున్న ఏబీవీపీ సామాజిక రుగ్మతలను రూపుమాపి దేశ భవిష్యత్తులో కీలక పాత్ర పోషిస్తున్న విషయం అభినందనీయం అని యువకులకు సూచించారు. విద్యార్థిని విద్యార్థులు దేశ సేవలో సామాజిక లక్ష్యాల సాధనలో నిమగ్నం కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ పూర్వ విద్యార్థులు గంగిశెట్టి నాగరాజు గోలి లింగం బొడ్డుపల్లి శ్రీనివాస్ నోముల పరమేష్ గౌడ్ జబ్బు కృష్ణ యాదవ్ నోముల రమేష్ గౌడ్ రాము యాదవ్ రాసమోల సాయి నోముల శంకర్ గౌడ్ ఎలిజాల శరత్ లోకేష్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# యువత సమాజసేవలో ముందుండాలి

**మునుగోడు, జూలై 9 (వెలుతురు):**

యువత రాజకీయాలలో మాత్రమే పాల్గొనకుండా సమాజ సేవలో కూడా ముందుండాలని యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లగొండ జిల్లా ఇంచార్జ్ పొన్నం తరుణ్ గౌడ్,యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మునుగోడు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ నియోజకవర్గ అధ్యక్షుడు అబ్బనబోయిన రామకృష్ణ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు యువత రాజకీయాల్లో పాల్గొనడం ద్వారా ఒక వ్యక్తి సమాజంలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నించ వచ్చు,కానీ సమాజ సేవ చేయడం ద్వారా మరింత విస్తృత స్థాయిలో ప్రజలకు సహాయం చేయవచ్చన్నారు. సామాజిక సమస్యలను పరిష్కరించడంలో అవసరమైన వారికి సహాయం చేయడంలో యువత చురుకుగా పాల్గొనాలన్నారు. యువజన కాంగ్రెస్ నాయకులు చేస్తున్నటువంటి కార్యక్రమాలు నేరుగా విత్ ఐవైసీ యాప్ లో అప్లోడ్ చేసి తగిన గుర్తింపు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు జాల మణికంఠ యాదవ్,పబ్బు శేఖర్,దిలీప్,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# చిన్నారి నిత్యశ్రీ కి సమ్మి గౌడ్ చిలువేరు ఆశీర్వాదం పట్టు వస్త్రాల బహుకరణ

**కేసముద్రం వెలుతురు జూలై 09:**

కేసముద్రం మండలం రంగాపురం గ్రామానికి చెందిన కందునూరి కవిత-మహేష్ గౌడ్ గార్ల దంపతుల కుమార్తె నిత్యశ్రీ గౌడ్ నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారి నిత్యశ్రీ కి నూతన పట్టు వస్త్రాలు బహుకరించి,చిన్నారి తల్లిదండ్రులకు నూతన వస్త్రాలు అందజేసి చిన్నారి ని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సంతోషంతో చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు వారికి మెండుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ నిత్యశ్రీ ని ఆశీర్వదించారు సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్.. ఈ కార్యక్రమంలో ఎర్రం శెట్టి అశోక్,రవి కళ్యాణ్,వెంకట్ గౌడ్, హర్యానాయక్,కొండేటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు.



## కోమ్మాయిగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**రామన్నపేట వెలుతురు న్యూస్ జులై 09**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీ లలో భాగంగా రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామంలో మంజూర్కెన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి శుభాకాంక్షలు తెలియజేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మల్లికార్జున స్కూల్స్ అధినేత మారేపల్లి మల్లారెడ్డి ఈ కార్యక్రమం లో స్థానిక ఎమ్మార్వో లాల్ బహదూర్,పంచాయతీ సెక్రటరీ శిరీష ఎంపిటిసి వనం హర్షిని, గురిజాల అంజిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు మోటే మారయ్య, కునూరు కృష్ణ, ఆగు ఆనంద్, ఎర్ర శేఖర్, గోపగోని కృష్ణ, బోయపల్లి మల్లయ్య, ఎర్ర వెంకటేష్,గురిజాల మహేష్ రెడ్డి, కల్లూరి శివ, ఎర్ర నర్సింహా, పోలగోని నర్సింహా, వీరమళ్ళ నర్సింహా, వీరమళ్ళ నరేష్, పరశు రాం, అంబాలా మహేష్, జల్లెల్ల లింగస్వామి, నవీన్, ఇర్ఫాన్, గ్రామ పంచాయతీ సిబ్బంది, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## సమభావన సంఘాల మీటింగులు జరుపుకొనుట కొరకు మహిళా సంఘం బిల్డింగ్ మంజూరు చేయాలని ఎమ్మెల్యే వేముల వీరేశం కి వినతి.



**రామన్నపేట వెలుతురు న్యూస్ జులై 09**

కొమ్మాయిగూడెంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం కి కొమ్మాయిగూడెం మహిళా సంఘాల విబికేలు ఎర్ర.స్వప్న, వీరమల్ల సురేఖ మరియు బాలగోని సంధ్య,ఎర్ర సుమలత, కల్లూరి రేణుక, బాతుక పద్మ, గురిజాల సునీత లు మహిళా సంఘం బిల్డింగ్ కావాలని వినతి పత్రం అందచేశారు. ఈ సందర్బంగా విబికే లైన ఎర్ర స్వప్న, వీరమల్ల సురేఖలు మాట్లాడుతూ,కొమ్మాయిగూడెంలో 42 మహిళా సంఘాల వారు మీటింగులు జరుపుకొనుట కొరకు, మహిళా సంఘాల బుక్కులు, ఇతర సామాగ్రి భద్రపరుచుట కొరకు ఒక బిల్డింగ్ కావాలని ఎమ్మెల్యే కి వినతి పత్రం ఇవ్వగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి స్థలం చూసుకొండి బిల్డింగ్ సాంక్షన్ చేపిస్తానని, మాట ఇవ్వగా ప్రక్కనే ఉన్న మా ఊరి ఆపద్బంధావులు మారేపల్లి మల్లారెడ్డి ఎక్కడైనా గవర్నమెంట్ స్థలం ఉంటే చూద్దామని, లేదంటె ఏదైనా ఆలోచన చేసి మీ మహిళా సంఘం బిల్డింగ్ కొరకు నా వంతు సహాయం చేస్తాను, అని బిల్డింగ్ ఏర్పాటు అయ్యేలా చేస్తానని చెప్పారని అన్నారు. ఈ సందర్బంగా మహిళా సంఘం బిల్డింగ్ ఏర్పాటుకి సహకారం చేస్తామన్న ఎమ్మెల్యే వీరేశం కి, మారేపల్లి మల్లారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసారు.



తొంటి ఆపరేషన్ తో తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న జనగామ ఏమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ని కలిసి త్వరగా కోలుకోవాలని కలిసిన పలివెల తాజా మాజీ సర్పంచ్ గజ్జల బాలరాజు గౌడ్, పూల వెంక టెస్, మాస జగన్, పాలకూరి వెంకన్న,నాతి సురేష్

**మునుగోడు వెలుతురు జూలై 09:**

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు.

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.



**రామన్నపేట వెలుతురు న్యూస్ జులై 09**

మండలంలోని సిరిపురం, కొమ్మాయిగూడెం,రామన్నపేట మండల కేంద్రం,దుబ్బాక, మునిపంపుల, పల్లివాడ, ఎన్నారం, కుంకుడుపాముల గ్రామాల్లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అర్హులైన ప్రతి పేదవారికి ఇండ్లు కట్టించాలనే చిత్తశుద్ధితో ప్రభుత్వం ఉంది.ఇందిరమ్మ రాజ్యాంలోనే, పేద ప్రజల స్వంత ఇంటి కల నేరవేరుతుంది. అని అన్నారు.గడిచిన ప్రభుత్వంలో ఇండ్లు కట్టించలేదు.మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నాం.ఇందిరమ్మ రాజ్యంలో పార్టీలు లేవు ప్రతి పేద వారికి మేలు చేయడమే లక్ష్యం.ముఖ్యమంత్రికి, మీ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని తెలిపారు.



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగులు పెన్సిల్స్ అందజేసిన సిబిఎం ట్రస్టు చైర్ పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ



**వెలుతురు న్యూస్, అచ్చంపేట/చారగొండ జూన్ 9:**
చిక్కుడు బాలయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో చారగొండ మండలం రామచంద్రపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు, పెన్సిల్లు, పంపిణీ చేశారు. సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు మంచి క్రమశిక్షణ నేర్పుతూ నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సిరి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో షటిల్ బ్యాట్స్ అందజేత



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 09**
మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గత 15 సంవత్సరాలుగా సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాపిల్లలను చేరదీస్తూ వారి అవసరాలు ను చూసుకుంటు ఎన్నో రకమైన స్వచ్ఛంద సేవలందిస్తూ ఎందరో మహానుభావుల మన్ననలను పొందుతున్నారు. బుధవారం రోజున సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ లీడర్ స్వర్గీయ ముచ్చర్ల మహేందర్ యాదవ్ జ్ఞాపకర్థం నీరుపేద పిల్లలకు షటల్ బ్యాట్స్, కాక్స్ అందచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో సిరి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నిషిత్ యాదవ్, సభ్యులు కవిత, శ్రీనివాస్, వంశీకృష్ణ, వినేష్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల్లలో మధ్యాహ్న బోజనానికే కరువు

- **విద్యార్థుల కడుపునింపడం గురించి ఆలోచించాలి**
- **విజన్ 2047 గురించి మాట్లాడుతూ..కాలక్షేపతం తగదు**
- **మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**



**హైదరాబాద్,జూలై9( వెలుతురు):**
రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం పెట్టలేని దుస్థితిలో ఉందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. విద్యార్థుల కడపునింపని సీఎం.. విజన్ 2047 గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని మండిపడ్డారు. మధ్యాహ్న భోజనం బిల్లులు 3 నెలలుగా చెల్లించలేదు. మెనూ ప్రకారం పోషకాలతో కూడిన భోజనం అందించాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వ అలసత్వం వల్ల ఎక్కడా అమలు కావడం లేదు. విద్యార్థులకు ఒకపూట అన్నంపెట్టే పరిస్థితిలో కూడా లేరా? మంత్రి లేని అనాథగా విద్యాశాఖ ఇంకెన్నాళ్లు ఉండాలి? విద్యాశాఖ చూసేందుకు కాంగ్రెస్‌లో సమర్థమైన మంత్రి లేరా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. 20 నెలల పాలనలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కూడా అందించలేని దుస్థితికి ఈ ప్రభుత్వం చేరుకున్నది అని విమర్శించారు. మూడు నెలలుగా భోజన బిల్లులు చెల్లించకపోవడం వల్ల, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందక పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గొడ్డుకారం, నీళ్ల సాంబారే భావి భారత పౌరులకు భోజనం అయింది. మెనూ ప్రకారం పోషకాలతో కూడిన భోజనం అందించవలసి ఉన్నప్పటికీ ప్రభుత్వ అలసత్వం వల్ల ఎక్కడా అమలు కావడం లేదు. తనిఖీలు చేయవలసిన అధికారులు చోద్యం చూస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే దుస్థితి ఉన్నప్పటికీ పట్టించుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తానని కోతలు కోసే రేవంత్ రెడ్డీ.. కనీసం విద్యార్థులకు ఒకపూట అన్నం పెట్టే పరిస్థితిలో కూడా లేవా? అని ప్రశ్నించారు. ఇంటిగ్రేటెడ్ స్కూలు, స్కిల్ యూనివర్సిటీ– అని మాటలు కోటలు దాటుతాయి కానీ చేతలు మాత్రం గడప కూడా దాటని పరిస్థితి. నీ నిర్లక్ష్యంతో ఒకవైపు గురుకులాల ఖ్యాతిని దిగజార్చావు.. మరోవైపు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని పోగొడుతున్నావు. విద్యాశాఖ నిర్వహించడానికి కాంగ్రెస్ పార్టీలో సమర్థవంతమైన మంత్రి లేడా అని అన్నారు. ఇంకెన్నాళ్లు మంత్రి లేని అనాథగా విద్యాశాఖ ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ డ్రాప్ అవుట్స్ తగ్గించేందుకు ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకానికి తూట్లు– పొడిచి మళ్ళీ విద్యార్థులను చదువుకు దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ ట్రిప్పులు, రాజకీయ కక్ష సాధింపు చర్యలు, పొలిటికల్ డైవర్షన్లు బందు పెట్టి విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచించండి. విద్యాశాఖపై సమీక్ష చేయండి. మధ్యాహ్న భోజన బిల్లులను వెంటనే విడుదల చేయండి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## సింగరేణిలో సమ్మెకు దిగిన కార్మికులు

**గోదావరిఖని,జూలై9( వెలుతురు):**
నూతన కార్మిక చట్టాలు, ప్రైవేటీకరణ చర్యల్ని వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్తంగా కార్మికులు సమ్మె చేపట్టారు. ఇందులో భాగంగా బెల్లంపల్లి పరిధిలో సింగరేణి కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. గనుల్లో స్వచ్ఛందంగా విధులు బహిష్కరించారు. మందమర్రిలోనూ సింగరేణి కార్మికులు విధులకు వెళ్లలేదు. కేకే–5 గనిపై ఐకే సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సింగరేణి వ్యాప్తంగా కార్మికలు సమ్మెకు మద్దతు తెలిపారు. కార్మక చట్టాలను బలోపేత చేయాలని డిమాండ్ చేశారు. ఒక్కరోజు కార్మికులు సమ్మెలో పాల్గొనడంతో సంస్థకు రూ.76 కోట్ల నష్టం వాటిల్లిందని సమాచారం. సింగరేణి సమ్మె కారణంగా గనుల్లో ఉత్పత్తి నిలిచి పోయింది.

## వరకవి సిద్ధప్ప జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

- **రవీంద్రభారతిలో జరిగిన జయంతి కార్యక్రమంలో పలువురు వక్తలు ప్రభుత్వాన్ని కోరారు.**
- **ముఖ్య అతిథిగా తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. ఎన్. బాలా చారి**
- **విశిష్ట అతిథులుగా తెలుగు భాషా చైతన్య సమితి వ్యవస్థాపకులు బడేసాబ్.**
- **కుసుమ ధర్మన్న కళాపీఠం చైర్పర్సన్ డా. రాధా కుసుమ,**
- **సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిరుదొడ్డి శివానంద్ ప్రజాపతి, కవయిత్రి నాంపల్లి సుజాత హాజరయ్యారు.**



**హైదరాబాద్ వెలుతురు జులై 09:**
అఖిల భారతీయ కుమ్మర శాలివాహన ప్రజాపతి కుంభకార్ మహాసంఘ్ తెలంగాణ రాష్ట్ర శాఖ మరియు తెలుగు భాషా చైతన్య సమితి సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ తొలి తత్వకవి శ్రీ సిద్ధప్ప వరకవి రాజయోగి 122వ జయంతి మరియు కవి సమ్మేళనం రవీంద్రభారతి ప్రాంగణంలోని తెలంగాణ సాహిత్య అకాడమీ హాల్ లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి & జయంతి కన్వీనర్ సిలివేరు శంకర్ ప్రజాపతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమినికి తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. ఎన్. బాలా చారి ముఖ్య అతిధిగా పాల్గొని కవులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తత్వ కవితాలోకంలో తొలి కవిగా, సహజకవిగా, తెలంగాణ వేమనగా, పేరుగాంచిన మహాకవి సిద్ధప్ప అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనడమే కాకుండా నిజాం వ్యవస్థను తన కవితలతో నిరసించి, జనం నాలుకలమీద సజీవంగా ఉన్న గొప్ప కవి సిద్ధప్ప అన్నారు. ప్రతిఒక్కరు ఆయన కవిత్వంలోని సూక్ష్మమైన భావాలను అర్థంచేసుకొని స్ఫూర్తి పొందాలన్నారు. విశిష్ట అతిథులుగా విచ్చేసిన తెలుగు భాషా చైతన్య సమితి వ్యవస్థాపకులు బడేసాబ్. కుసుమ ధర్మన్న కళాపీఠం చైర్పర్సన్ డా. రాధా కుసుమ, సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిరుదొడ్డి శివానంద్ ప్రజాపతి, కవయిత్రి నాంపల్లి సుజాత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధప్ప వరకవి సాహిత్యానికి తగిన గుర్తింపు కల్పించే విధంగా అధికారికంగా కార్యక్రమాలు నిర్వహించాలనిప్రభుత్వాన్ని కోరారు. ఆయన విగ్రహం ఏర్పాటుతో పాటు, స్మారక సాహితీ కేంద్రం ఏర్పాటుచేయాలని అభిప్రాయ పడ్డారు. కార్యక్రమంలో సిద్ధప్ప మనుమలు గంగాధర్, బాల్ రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు: కొర్లపల్లి స్వామి ప్రజాపతి, మల్లికంటి వీరన్న ప్రజాపతి, రాష్ట్ర యువజన అధ్యక్షులు కాకులారం హనుమంత్ ప్రజాపతి, ధార్మిక విభాగం కుమ్మరి ఈశ్వర్ కుమార్ ప్రజాపతి, ఉద్యోగుల విభాగం జీవిలికపల్లి నరహరి ప్రజాపతి, కార్యవర్గ సభ్యులు కటుకూరి లింగస్వామి



ప్రజాపతి, మాదుగుల జానయ్య ప్రజాపతి, సిలివేరు నరసింహ ప్రజాపతి, నాంపల్లి రాములు, దామా సత్యనారాయణ, కవిరాజు, రవి కుమార్, కవులు సీతారామారావు, గూండ్ల నారాయణ, రమాదేవి, మార్గం కృష్ణ మూర్తి, ఝాన్సీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన, వాణిజ్య పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలి

### కమిషనర్ ఆఫ్ హార్టికల్చర్, జిల్లా ప్రత్యేక అధికారి అజ్మీర ప్రేమ్ సింగ్





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 09**
జిల్లాలో ఉద్యాన, వాణిజ్య పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని కమిషనర్ ఆఫ్ హార్టికల్చర్, జిల్లా ప్రత్యేక అధికారి అజ్మీర ప్రేమ్ సింగ్ అన్నారు. బుధవారం జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి కె. అనిత, ఇతర అధికారులతో కలిసి జిల్లాలోని చెన్నూర్ మండలం ఎల్లక్కపేట గ్రామంలోని టస్సార్ ఫామ్,, బేసిక్ సీడ్ మల్టిప్లికేషన్ అండ్ ట్రైనింగ్ సెంటర్, చెన్నూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆయిల్ ఫామ్ గెలల సేకరణ కేంద్రం, భీమారం మండల కేంద్రంలోని మ్యాట్రిక్స్ ఆయిల్ ఫాం నర్సరీ లను సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆఫ్ హార్టికల్చర్ మాట్లాడుతూ ఉద్యాన, వాణిజ్య పంటలను సాగు చేసేలా, సాగు విధివిధానాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం రైతుల కొరకు అందించే పథకాలను రైతులు పూర్తి స్థాయిలో వినియోగించుకునే విధంగా వివరాలు తెలియచేయాలని, నాణ్యత గల ఆయిల్ ఫామ్ మొక్కలను రైతులకు అందించాలని తెలిపారు. ఆయిల్ ఫామ్ పంట సాగు రైతులకు ఎంతో లాభదాయకమని, జిల్లాలో సాగు విస్తీర్ణాన్ని పెంపొందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. నస్పూర్ మండలం సీతారాంపల్లి గ్రామంలో సోమిశెట్టి రామయ్య అనే రైతు తనకు ఉన్న భూమిలో మల్చింగ్ పద్ధతిలో సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్, సొరకాయ, టమాటో ఇతర కూరగాయల రకాల సాగు, ఆయిల్ ఫామ్ సాగును పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు తాను సాగు చేస్తున్న పంటల వివరాలు అధికారులకు తెలియజేశారు. కూరగాయల సాగుకు 50 శాతం రాయితీ, శాశ్వత పందిరి, మల్చింగ్ సాగుకు 50 శాతం రాయితీ, బిందు సేద్యం పరికరాలపై 90 రాయితీ లభించిందని, తన పంట సాగుకు ఎంతో ఉపయోగపడిందని తెలిపారు. అనంతరం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆఫ్ హార్టికల్చర్ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఉద్యాన, వాణిజ్య పంటల సాగు విస్తీర్ణాన్ని పెంపొందించాలని తెలిపారు. ఉద్యాన శాఖ పథకాల లక్ష్యాలను పూర్తిగా సాధించాలని, పంట సాగులో రైతులకు అవసరమైన మెలకువలను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో పట్టు పరిశ్రమ అధికారి పార్వతి, అధికారులు రావుల తిరుపతి, అరుణ్, సహజ, కళ్యాణి, అర్చన, శాస్త్రవేత్త కిరణ్ కుమార్, మ్యాట్రిక్స్ సంస్థ ప్రతినిధి, బిందు సేద్యం కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయంపై కృత్రిమ మేధ ప్రభావం

### స్మార్ట్ వ్యవసాయం వైపు పరుగులు
### సాగులో కొత్త శకానికి ఆవిష్కరణల నాంది



**న్యూఢిల్లీ,జూలై9( వెలుతురు):**
ప్రపంచవ్యాప్తంగా నేడు ప్రతి రంగాన్నీ కృత్రిమ మేధ ప్రభావితం చేస్తోంది. వ్యవసాయ రంగంలోనూ ఈ సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోంది. రాబోయే రోజుల్లో సాగు స్వరూపాన్ని ఏఐ పూర్తిగా మార్చివేసేలా ఆవిష్కరణలు జరుగుతున్నాయి. అనేక దేశాలు యాంత్రీకరణను దాటుకుని స్మార్ట్ వ్యవసాయం వైపు పరుగులు తీస్తున్నాయి. ఇండియాలోనూ అటు వైపు అడుగులు పడుతున్నాయి. కృత్రిమ మేధ, డేటా ఆధారిత పరిష్కారాలు సాగులో కొత్త శకానికి నాంది పలుకుతున్నాయి. 1960ల్లో వచ్చిన హరిత విప్లవంతో దేశీయంగా ఆహారోత్పత్తి గణనీయంగా పెరిగింది. అదే సమయంలో నీటికొరత, విచ్చలవిడిగా రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం వంటి సవాళ్లను సాగురంగం ఎదుర్కొం టోంది. వీటికితోడు పంటలపై వాతావరణ మార్పుల ప్రభావం తీవ్రంగా ఉంటోంది. ఈ సమస్యలను పరిష్కరించడానికి, భవిష్యత్ తరాలకు ఆహారభద్రతను అందించడానికి కృత్రిమ మేధ, బిగ్‌డేటా అనలిటిక్స్ వంటి అత్యాధునిక సాంకేతికతలు ఉపయోగపడతాయి.వ్యవసాయంలో స్థిరత్వం సాధించటానికి ఏఐ ముఖ్య సహాయకారిగా మారుతోంది. డ్రోన్లు, సెన్సర్లు తదితరాల ద్వారా రైతులు నేల ఆరోగ్యం, వాతావరణ పరిస్థితులు, పంట పెరుగుదల, తెగుళ్ల గురించి తెలుసుకోవచ్చు. ఈ సాంకేతికతలు వనరులను సమర్థంగా వినియోగించుకోవడానికి, నీటిపారుదల, పంటల రక్షణకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడానికి తోడ్పడతాయి. ఏఐ ఆధారిత ముందస్తు విశ్లేషణల సాయంతో మార్కెట్ పోకడలను తెలుసుకొని, నష్టాలను తగ్గించుకోవచ్చు. నేల స్వభావం, పంట రకాలు, పర్యావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతులను ఏఐ సాంకేతికత సూచిస్తుంది. వాటిద్వారా పర్యావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంతోపాటు– పంటల ఉత్పాదకతను పెంచుకోవచ్చు. ఏఐ ఆధారిత చాట్‌బాట్‌లు, మొబైల్ యాప్‌లతో ఉత్తమ వ్యవసాయ విధానాలను అన్నదాతలకు తెలియజెప్పవచ్చు. సహజవనరుల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణలో ఏఐ, డేటా అనలిటిక్స్ కీలకపాత్ర పోషిస్తాయి. ఉపగ్రహ చిత్రాలు, భౌగోళిక సమాచారాన్ని విశ్లేషించడం ద్వారా అటవీ నిర్మూలన, నేల క్షీణత, నీటి కాలుష్యాన్ని పర్యవేక్షించ వచ్చు. పర్యావరణ వ్యవస్థలను, జీవవైవిధ్యాన్ని సంరక్షించడానికి ఇవి తోడ్పడతాయి.ప్రపంచ జనాభా 2050 నాటికి వెయ్యి కోట్లకు చేరుతుందని అంచనా. పెరిగే జనాభాకు అనుగుణంగా పంట దిగుబడులను సాధించాలి. ఆహార కొరతను అధిగమించడానికి ఉత్పాదకతను పెంచడమే పరిష్కారం. ఈ విషయంలో ప్రపంచంలోని చాలా దేశాలు అనేక సవాళ్లు ఎదుర్కొంటు–న్నాయి. వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యం వల్ల విత్తనాలు విత్తడానికి సరైన సమయాన్ని నిర్ణయించడం రైతులకు సవాలుగా మారింది. కృత్రిమ మేధ సహాయంతో కర్షకులు వాతావరణ పరిస్థితులను విశ్లేషించవచ్చు.?మన దేశంలో వ్యవసాయంలో ఏఐ, డేటా ఆధారిత అనువర్తనాలను విస్తృతంగా ఉపయోగించడానికి ప్రభుత్వ ఏజెన్సీలు, పరిశోధనా సంస్థలు, వ్యవసాయ సంఘాల సమష్టి కృషి అవసరం. ఇండియాలో ఎక్కువమంది చిన్న, సన్నకారు రైతులే. తమకున్న చిన్న కమతాల్లో ఆధునిక పరికరాలను వినియోగించడం వారికి సమస్యగా మారింది. భవిష్యత్తులో సాగు మొత్తం ఏఐ కేంద్రంగానే జరిగే అవకాశం ఉంది. దానికి అనుగుణంగా వ్యవస్థలను సమాయత్తం చేయడం ప్రభుత్వాల కర్తవ్యం.ఇంకా 50 శాతం పైగా ప్రజలు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అందువల్ల ఈ రంగంలో ఎంతగా ప్రోత్సాహం దక్కితే అంతగా పురోగతి లభిస్తుంది. దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతంగా ఉంటుంది.

## తొలి అడుగులో..సమస్యల వెల్లువ

- **మంత్రులు ఎక్కడికి వెళ్లినా సమస్యల ప్రస్తావన**
- **పరిష్కరించదగ్గవే అయినా నిర్లక్ష్యం తగదు**
- **సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే స్థానిక ఎన్నికల్లో దెబ్బ**

**అమరావతి,జూలై9( వెలుతురు):**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా చేపట్టిన తొలి అడుగు కార్యక్రమంలో సమస్యలు వెల్లువెత్తు తున్నాయి. ప్రజలు పుంఖానుపుంఖాలుగా సమస్యలను ప్రస్తావిస్తున్నారు. ఇవన్నీ కూడా పరిష్కరించదగ్గవే. అయితే ఏ మేరకుచిత్తశుద్ధితో ముందుకు వెళతారన్నది ముఖ్యం. ఇటీవల వారసత్వ మార్పిడి విషయంలో వచ్చిన దరఖాస్తులే ఇందుకు నిరదర్శనం. ఈ సమస్య సరిష్కారం కోసం ప్రభుత్వం సక్సెసేషన్ కార్యక్రమం చేపట్టబోతున్నది. ఇందులో వంద రూపాయలకే తండ్రి నుంచి సంక్రమించిన హక్కులకు పట్టా లభించబోతున్నది. అలాగే ఇల్లు తదితర సమస్యలుకూడా ఇలాగే ఉన్నాయి. వీటిని కూడా పరిష్కరించాలని కోరుతున్నారు . సమస్యలు పరిష్కరించకుంటే వచ్చే స్థానిక ఎన్నికల్లో తీవ్రప్రభావం చూపగలదు. దీనిని దృష్టిలో ఉంచుకునే టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి తొలి అడుగు కార్యక్రమాన్ని రూపొందించారని చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా ఇళ్లు, ఇంటి స్థలాలు, తాగునీరు, వైద్యం, రోడ్లు, వ్యవసాయానికి సాయం వంటి అంశాలపైనే ఎక్కువగా వినతులు ఉన్నట్లు– నియోజకవర్గ ఇన్చార్జీలు చెబుతున్నారు. గైర్హాజరుకు అవకాశం లేకుండా ఇంటింటికీ నేతలు, కార్యకర్తలు వెళ్లాల్సిన సమయంలో ఎవరూ గైర్హాజరు కాకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. ప్రతి ఇంటికీ ఒక లోకేషన్ చొప్పున ఫీడ్ చేసిన ట్యాబ్లను నేతలకు ఇస్తున్నారు. ఒక ఇంటి పర్యటన పూర్తయిన తరువాతే మరో ఇంటి వివరాలు ట్యాబ్లో కనిపించేలా రూపకల్పల చేయడం విశేషం. అలాగే ఒక్కో ఇంటికి మూడు నిముషాల సమయం ఇస్తున్నారని, రోజుకు కనీసం 30 ఇళ్లకు వెళ్లేలా కార్యక్రమాన్ని రూపొందించారని తెలిసింది. స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే ప్రతి ఎంఎల్‌ఎను ఇంటింటికి వెళ్లాలని ముఖ్యమంత్రి నిర్దేశిరచారని చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రులతో పాటు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు క్షేత్రస్థాయికి వెళ్లాలని చంద్రబాబు ఆదేశించిన సంగతి తెలిసిందే. దీనికోసం పలువురు పార్టీ నేతలకు కూడా నియోజకవర్గ ఇన్చార్జ్ బాధ్యతలను అప్పగించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను, ఆ కుటు–ంబంలోని సభ్యుల ఫోటోలతో సహా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డాష్బోర్డులో అప్లోడ్ చేయాలని సిఎం సూచించారు. అయితే, ఈ కార్యక్రమం ప్రారంభ మైనప్పటి నుండి ప్రజల నుండి వినతుల వర్షం కురుస్తోందని టిడిపి నాయకులు చెబుతున్నారు. వివిధ సమస్యలపై ప్రజలు వినతులు పెద్ద సంఖ్యలో అందిస్తుడటం టిడిపి నేతలకు కొంత ఇబ్బందికరంగా మారింది. స్థానిక ఎన్నికలు జరిగేలోగా వీటిని పరిష్కరించకపోతే, వినతులు ఇచ్చిన వారే మరో రకంగా స్పందించే అవకాశం ఉంటుందన్న అభిప్రాయాన్ని వీరు వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి వచ్చే ఏడాది ఆరంభంలోనే పంచాయితీలు, మండల పరిషత్, గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. 2021లో ఈ విభాగాలకు ఎన్నికలు జరగ్గా, తిరిగి 2026 ప్రారంభంలో ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది.

## నరసాపురం-అరుణాచలం మధ్యప్రత్యేక ట్రైన్

- జెండా ఊపి ప్రారంభించిన కేంద్రమంత్రి వర్మ



**భీమవరం, జూలై9( వెలుతురు):**
నరసాపురం – తిరువణ్ణామలై (అరుణాచలం) స్పెషల్ –ట్రైన్ సర్వీసు ద్వారా ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా వాసులకు లబ్ధి చేకూరుతుందని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలిపారు. బుధవారం నరసాపురం రైల్వే స్టేషన్‌లో నరసాపురం, తిరువణ్ణామలై స్పెషల్ ట్రైన్‌ను ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్‌తో కలిసి కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఇందులో ఆయన భీమవరం వరకు ప్రయాణించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. అరుణాచలం వెళ్ళి ఒక్కసారైనా గిరి ప్రదక్షిణ చేసుకోవాలని యావత్ హిందూ భక్తుల కోరిక అని తెలిపారు. అలాగే ఈ రైలు ద్వారా తిరుపతి, అరుణాచలం వెళ్లి దేవుడిని దర్శనం చేసుకునే అవకాశం ప్రయాణికులకు కలుగుతుందన్నారు. మూడు నెలలు పాటు– ఈ సర్వీసును స్పెషల్ –ట్రైన్‌గా నడిపేందుకు అధికారులు ఒప్పుకున్నారన్నారు. రాబోయే రోజుల్లో వారానికి మూడు రోజులు సర్వీసు నడిపే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# న్యావాదుల సంక్షేమానికి పెద్దపీట

**- బార్ కౌన్సిల్ చైర్మన్ నరసింహా రెడ్డి**

**హైదరాబాద్,జూలై9( వెలుతురు):**
తెలంగాణ బార్ కౌన్సిల్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలను బార్ కౌన్సిల్ చైర్మన్ ఎ. నరసింహా రెడ్డి వెల్లడించారు. న్యాయవాదుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని బార్ కౌన్సిల్ పలు నిర్ణయాలు తీసుకున్నట్లు– ఆయన తెలిపారు. ఒకవేళ న్యాయవాదులు మృతి చెందితే.. వారి కుటుంబానికి రూ. 10 లక్షల పరిహారం అందిస్తామని చెప్పారు. అలాగే న్యాయవాదులకు వచ్చే ఆరోగ్య భీమాను రూ. 5 లక్షలకు పెంచినట్లు– తెలిపారు. ప్రభుత్వం గతంలో న్యాయవాదులకు హామీ ఇచ్చిన రూ. 100 కోట్లు– వెంటనే చెల్లించాలని బార్ కౌన్సిల్ చైర్మన్ నరసింహా రెడ్డి డిమాండ్ చేశారు. న్యాయవాదుల సంక్షేమం కోసం ప్రభుత్వం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇదిలాఉండగా.. 35 సంవత్సరాల పైబడిన ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదులందరికీ అడ్వకేట్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో చోటు– కల్పిస్తామని ఈ సందర్భంగా నరసింహా రెడ్డి తెలిపారు. అక్టోబర్ 6వ తేదీ నుంచి బార్ కౌన్సిల్ కొత్త నిర్ణయాలు అమల్లోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ సునీల్ గౌడ్, బార్ కౌన్సిల్ జాతీయ సభ్యులు విష్ణు వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ లైన్ తెగిపడి గొర్రెలు మృత్యువాత

**మహబూబాబాబాద్,జూలై9( వెలుతురు):**
నెక్కొండ మండలంలోని పెద్దకొర్పోలు గ్రామంలో 11 కేవీ విద్యుత్ లైన్ మూగ జీవాల పాలిట శాపమైంది. మంగళవారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు వైరు తెగిపడగా గొర్రెల పాకలోని మూగజీవాలు మృత్యువాతపడ్డాయి. పెద్దకొర్పోలులో 11 కేవీ విద్యుత్ లైన్ తెగిపడి గొర్రెల షెడ్డుపై పడి పాక పూర్తిగా దగ్ధమైంది. ఈ సంఘటన అర్ధరాత్రి దాటాక చోటు– చేసుకుంది. నూకల లక్ష్మీకి చెందిన 18 పెద్ద గొర్రెలు, పిల్లలు మృత్యువాత పడ్డాయి. ఈ సందర్భంగా బాధితురాలు లక్ష్మీ రోదిస్తూ గ్రామంలోని పలు ఇళ్ల మీదుగా వెళ్తున్న 11 కేవీ విద్యుత్ వైరు ఇన్సులేటర్ ఫెయిల్ కావడంతో విద్యుత్ వైరు తెగిపడిందన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గొర్రెల పాకలోని 18 గొర్రెలు, గొర్రె పిల్లలు మృత్యువాత పడ్డాయి. 20 గొర్రెలు అస్వస్థతకు గురైనట్లు– తెలిపింది. గొర్రెల పాక పూర్తిగా దగ్ధం అయిందన్నారు. ఈ ఘటనలో మొత్తం రూ. 4 లక్షల ఆస్తి నష్టం జరిగింది. నష్టపోయిన తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరింది. దీంతో పాటు– ఇళ్ల మీదుగా ఉన్న 11 కేవీ లైన్‌ను తొలగించి గ్రామ మధ్యలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ మార్చాలని కోరారు. ఇప్పటికే పలువురి పశువులు, మూగ జీవాలు మృత్యువాత పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# గుజరాత్‌లో ఘోరప్రమాదం

**- వంతెన కూలి నదిలో పడ్డ వాహనాలు**

**- 9మంది మృతి..పలువురికి గాయాలు**

**అహ్మదాబాద్,జూలై9( వెలుతురు):**
గుజరాత్‌లో వడోదర జిల్లాలోని మహిసాగర్ నదిపై ఉన్న 45 ఏళ్ల నాటి వంతెన కుప్పకూలడంతో తీవ్ర విషాదం నెలకొంది. ఈ వంతెన కుప్పకూలిన ఘటనలో మృతుల సంఖ్య తొమ్మిదికి చేరినట్లు– అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం వంతెన మధ్యలో ఒక భాగం కూలిపోయింది. వాహనాలు ప్రయాణిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. దీంతో పలు వాహనాలు నదిలో పడిపోయాయి. ఈ సంఘటనలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారని పద్రా పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గురైన వాహనాల్లో రెండు ట్రక్కులు, రెండు వ్యాన్లు ఉన్నాయని తెలిపారు. సహాయక బృందాలు ఇప్పటివరకు 10 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చాయని. నదిలో చిక్కుకున్న ఇతర వ్యక్తుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. స్థానిక ఈతగాళ్ళు, పడవలు, మున్సిపల్ కార్పొరేషన్ బృందం వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. కటువ బృందాలు, ఇతర పరిపాలన, పోలీసు బృందాలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఇప్పటివరకు 9 మృతదేహాలను వెలికితీశాము. ఆరుగురు గాయపడ్డారు. వారికి వైద్య చికిత్స అందిస్తున్నారని వడోదర కలెక్టర్ అనిల్ ధమేలియా తెలిపారు.

## కడుపునొప్పితో యువకుడి ఆత్మహత్య

**ఆదిలాబాద్,జూలై9( వెలుతురు):**
దండేపల్లి మండలం వందురుగూడ గ్రామానికి చెందిన యువకుడు కోవ మహేందర్ (19) గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. కోవ మహేందర్ కూలి పని చేసుకుంటూ మద్యానికి అలవాటు పడ్డాడు. గత కొద్ది రోజుల నుండి కడుపు నొప్పి రావడంతో ఆర్ఎంపీ వైద్యుల వద్ద వైద్య చికిత్సలు చేయించుకొని మందులు వాడుతున్నాడు. ఈ నెల 5న కడుపు నొప్పి అధికం కావడంతో మందులు తీసుకువస్తానని దండేపల్లికి వెళ్లాడు. మధ్యాహ్న సమయంలో దండేపల్లికి సమీపంలోగల వాగు వద్ద గడ్డి మందు తాగి స్నేహితునికి ఫోన్ చేశాడు. విషయంను కుటుంబ సభ్యులకు తెలపడంతో వెంటనే లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. మృతుని సోదరుడు కోవ లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

# శాలిబండ పోలీస్ స్టేషన్ & ఛత్రినాక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు నూతన భవనాన్ని ప్రారంభించిన హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్










**హైదరాబాద్ వెలుతురు జూలై 09:**
శాలిబండ పోలీస్ స్టేషన్ %c% ఛత్రినాక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సందర్భంగా పోలీస్ అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు అనంతరం పురాని హవేలీ లోని నిజాం కాలం నాటి హైదరాబాద్ సిపి కార్యాలయం అయిన కొత్వాల్ హౌజ్ (రిస్టోర్డ్ హెరిటేజ్ స్ట్రక్చర్) ను ప్రారంభించారు, కార్యక్రమంలో హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఒవైసీ,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,మీర్ జుల్ఫికర్ అలీ ,సిపి సివి ఆనంద్ ,ఇతర పోలీస్ ఉన్నతాధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 120 సంవత్సరాల కొత్వాల్ ఆఫీసు పునర్నిర్మాణం చేసుకున్నందుకు మీ అందరికీ శుభాకాంక్షలు. కమిషనర్ సీవీ ఆనంద్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ తమ %జు=% ఫండ్స్ నుండి ఆర్థిక సహాయం అందించి హెరిటేజ్ బిల్డింగ్ గురించి వచ్చే తరానికి గుర్తుండేలా చేసినందుకు నేను వారికి మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. తెలంగాణ పోలీస్ దేశంలోనే లా అండ్ ఆర్డర్ మెయింటైన్ చేయడం లో ప్రథమ స్థానం లో ఉన్నది. లా అండ్ ఆర్డర్ మెయింటైన్ చేయడంలో మన ప్రభుత్వం పోలీస్ సిబ్బందికి సహకరిస్తుంది. లా అండ్ ఆర్డర్ బాగుంటేనే మన రాష్ట్రానికి ఇండస్ట్రీస్ వస్తాయి.. టూరిజం బలపడుతుంది. హైదరాబాద్ సిటీ నందు ప్రజలు సోదరభావం తో కలిసి మెలిసి జీవిస్తారు. మేము మొన్న మొహర్రం పండగ సందర్భంగా బీబీ క ఆలం నందు రంజాన్ మాసం లో చౌమొహల్లా కి ఇఫ్తార్ విందు కి రావడం జరిగింది. చరిత్ర ను మనము ముందు తరాలకు తెలియ చేయకుంటే వచ్చే తరాలు మనల్ని మరిచి పోతాయి. చరిత్ర నుండి మనము చాలా నేర్చుకోవచ్చు చరిత్ర మన జీవన విధాన్ని కోరుతున్నాను. %cc×% మరియు సీసీ కెమెరాలు వంటి టెక్నాలజీ లను బలోపేతం చేయడానికి 72 పోలీస్ స్టేషన్ 5 లక్షలు చొప్పున సుమారు 3 కోట్ల రూపాయలను హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి గా పై వారితో పర్మిషన్ తీసుకొని మంజూరు చేస్తున్నాను




తెలియచేస్తుంది. అసదుద్దీన్ సర్దార్ మహల్, పురాణ పుల్ మరియు ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ గురించి మాట్లాడారు. మన హైదరాబాద్ సిటీ నందు స్థలం లేనందున %==% బయట ప్రభుత్వ హాస్టల్స్ మరియు స్కూల్ పనిచేస్తున్నాయి. మా ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ మంజూరు చేసింది జిల్లా కలెక్టరు గారికి స్థలం పరిశీలన గురించి ఆదేశించడం జరిగింది అతి త్వరలో దీని నిర్మాణం పూర్తి చేయడం జరుగుతుంది. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం మరియు 200 యూనిట్ ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుంది. అందరికీ సమాన అవకాశాలు కల్పించి ముందుకు తీసుకోవాలని దానికి మీ అందరి ఆశీస్సులు కావాలని



# జిల్లా పార్టీ సంస్థాగత నిర్మాణం పూర్తి చేసేలా పీసీసీ జిల్లా ఇంచార్జి పొన్నం కసరత్తు..

**బేగంపేట టూరిజం ప్లాజా లో ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ ముఖ్య నేతలు, పార్లమెంట్ ఇంచార్జి లు, జనరల్ సెక్రటరీలు, అబ్జర్వర్లతో జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట్ స్వామి తో కలిసి పీసీసీ జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశం..**

**ఏఐసీసీ ఆదేశాల మేరకు ఈనెల 15 వ తేదీ లోపు జిల్లా పార్టీ సంస్థాగత నిర్మాణం పూర్తి చేసేలా పీసీసీ జిల్లా ఇంచార్జి పొన్నం కసరత్తు..**

**13 వ తేది లోపు ప్రతి నియోజకవర్గ ఇంచార్జి లు, జిల్లా ముఖ్య నేతల సమక్షంలో ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రెటరీ లు అబ్జర్వర్ లు మండల, జిల్లా కార్యవర్గాల పై సమావేశాలు పూర్తి చేయాలి..**

**14 వ తేది ఇందిరా భవన్ లో ఉదయం 10 గంటలకు సిద్దిపేట, మధ్యాహ్నం 2 గంటలకు సంగారెడ్డి జిల్లాకు సంబంధించిన మండల అధ్యక్షులు, జిల్లా కార్యవర్గానికి సంబంధించిన ఆశావహుల ఎంపిక పూర్తి చేయనున్న పార్టీ జిల్లా ఇంచార్జి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్ వెలుతురు జూలై 09:**
బేగంపేట టూరిజం ప్లాజా లో పీసీసీ ఉమ్మడి మెదక్ జిల్లా





ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ డీసీసీ అధ్యక్షులు, ముఖ్య నేతలు, పార్లమెంట్ ఇంచార్జి లు, జనరల్ సెక్రెటరీ లు, అబ్జర్వర్లు పార్టీ పోటీ చేసిన అభ్యర్థులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు ఏఐసీసీ ఆదేశాల మేరకు ఈనెల 15 వ తేదీ లోపు జిల్లా పార్టీ సంస్థాగత నిర్మాణం పూర్తి చేసేలా కసరత్తు. 13 వ తేది లోపు ఉమ్మడి జిల్లాలో పోటీ చేసిన అభ్యర్థులు , డీసీసీ అధ్యక్షుల సమక్షంలో పార్టీ ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రెటరీ లు ఆశావహుల జాబితా ప్రక్రియ కొలిక్కి తేవాలని ఆదేశించారు. మండల , జిల్లా కార్యవర్గంలో యువత కి పెద్ద పీట వేయాలని ,మహిళలకు అవకాశం కల్పించాలని కార్యవర్గంలో సామాజిక న్యాయం జరిగేలా ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ లకు అవకాశం ఇవ్వాలని ఆదేశించారు. ఈ నెల 14 వ తేదీ ఉమ్మడి జిల్లాల వారిగా గాంధీ భవన్ లోని ఇందిరా భవన్ లో ఉదయం 10 గంటలకు సిద్దిపేట జిల్లా మధ్యాహ్నం 2 గంటలకు సంగారెడ్డి జిల్లా ఆశావహులతో నేరుగా పార్టీ జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఇంటర్వ్యూ చేయనున్నారు. పార్టీకి ఎవరైతే లాయలిస్ట్ గా ఉండి కష్టపడుతారో వారికే అవకాశం ఇవ్వాలని ఆదేశించారు. పార్టీ సంస్థాగత నిర్మాణం పార్టీ బలోపేతం దిశగా ఉండేలా ముఖ్య నేతలు, డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి లు చర్యలు తీసుకోవాలని ఆదేశి చారు. సమావేశంలో ముగ్గురు డీసీసీ అధ్యక్షులు, పార్లమెంట్ ఇంచార్జి లు, అబ్జర్వర్లు, నియోజకవర్గ ఇంచార్జిలు, జిల్లా ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ఆసక్తి ఉంది

**- పార్టీ ఆదేశిస్తే పోటీ చేసేందుకు సిద్ధం**


**- బిజెపి మహిళానేత మాధవీలత**

**హైదరాబాద్,జూలై9( వెలుతురు):**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ఆసక్తి ఉందని, పార్టీ ఆదేశిస్తే పోటీ చేసేందుకు సిద్ధంగాఉన్నానని, బిజెపి మహిళానేత మాధవీలత అన్నారు. అయితే పార్టీ తీసుకునే ఎలాంటి నిర్ణయమైనా కట్టుబడి పనిచేస్తానని అన్నారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్.. పార్టీ వీడి ఎందుకు వెళ్లి పోయారో ఆయనకే తెలియదని బీజేపీ నేత మాధవీలత వ్యంగ్యంగా అన్నారు. సార్వత్రిక ఎన్నికల వేళ.. హైదరాబాద్ లోక్‌సభ అభ్యర్థిగా తనకు అధిష్ఠానం అవకాశం ఇస్తే.. ఆ రోజు పార్టీలో మాళ్లు లేరా అని రాజాసింగ్ ప్రశ్నించారని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నారు. అయినా రాజాసింగ్ తన తమ్ముడేనని ఆమె స్పష్టం చేశారు. పార్టీని బలోపేతం చేయాల్సిన సమయంలో ఇలా వీడి వెళ్లడం సరికాదన్నారు.



సమస్యలను చర్చించుకోకుండా బహిరంగంగా విమర్శలు చేయడం కూడా సరికాదన్నారు. బుధవారం హైదరాబాద్‌లో బీజేపీ నేత మాధవి లత మాట్లాడుతూ.. మొన్నటి ఎన్నికల్లో తన తమ్ముడు రాజా సింగ్ కంటే తనకే ఎక్కువ ఓట్లు– వచ్చాయని పేర్కొన్నారు. గోషామహల్ కాదు ప్రస్తుతం అన్ని అసెంబ్లీ నియోజక వర్గాల్లో తాను పర్యటిస్తున్నానన్నారు. తనకు ఒక్క గోషామహల్ నియోజకవర్గమే కాదని.. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు తన పరిధిలోనే ఉన్నాయని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థి ఎవరనేది అధిష్ఠానం ఇష్టమన్నారు. తనకు అవకాశం ఇస్తే బరిలో ఉంటానని మాధవి లత వెల్లడించారు. పేద ప్రజల ఇళ్లు కూలుస్తున్న హైడ్రా.. ఫాతిమా కాలేజీ విషయంలో ఎందుకు భయ పడుతుందో చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆమె డిమాండ్ చేశారు. తన పార్లమెంట్ పరిధిలోని వేలాది మంది ప్రజలు రోడ్డున పడే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఐఎం పార్టీ ఇచ్చే డబ్బుల మాటలతో ఈ ప్రభుత్వం నోరు కట్టేస్తుందని విమర్శించారు. దీనిపై త్వరలో తమ కార్యాచరణ ఉంటుందన్నారు. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా మాధవీ లత బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ చేతిలో ఆమె ఓటమి పాలయ్యారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత మాగంటి గోపీనాథ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ స్థానానికి ఉప ఎన్నిక జరిగే అవకాశం ఉంది. దీనిపై మరికొద్ది రోజుల్లో ఎన్నికల సంఘం ప్రకటన చేయనుంది. ఈ నేపథ్యంలో ఈ ఉప ఎన్నికపై మాధవి లత స్పందించడం ద్వారా తాను బరిలో ఉంటానని సంకేతాలు ఇచ్చారు.

## వేడెక్కుతున్న రాజకీయాలు




హైదరాబాద్, జూలై 9, ( వెలుతురు)

తెలంగాణలో రాజకీయాలు రోజురోజుకూ వేడెక్కుతున్నాయి. సవాళ్లు, ప్రతి సవాళ్లతో అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం ముదురుతుంది. బీఆర్ఎస్ నేతలు ఎన్నిలకు మూడేళ్ల ముందే రా రమ్మంటూ కాంగ్రెస్ నేతలకు సవాల్ విసురుతున్నారు. ప్రతి చిన్న విషయానికి సై అంటే సై అంటున్నారు. ఎన్నికలకు తెలంగాణలో ఇంకా మూడేళ్లు సమయం ఉంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల సమరం కోసమే ఈరకమైన ప్రయత్నాలు జరుగుతున్నాయన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అధికారంలో ఉన్న పార్టీ తాము అమలుచేస్తున్న సంక్షేమపథకాలపై చర్చకుసిద్ధమని ప్రకటించారు. అయితే ఇందుకు తాము సోమాజీ గూడ ప్రెస్ క్లబ్ కు వస్తున్నామంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అయితే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దమ్ముంటే పాలనచేయాలని, సంక్షేమాన్ని అమలు చేయాలని, లేకుంటే అధికారాన్ని కేసీఆర్ కు అప్పగిస్తే పాలనఎలా చేయాలో చూపిస్తామని కేటీఆర్ అన్నారు. తాను చర్చకు సిద్ధమని ప్రెస్ క్లబ్ కు వస్తే తోకముడుచుకు పోయారంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ప్రజలను మోసం చేస్తూ అబద్ధపు పాలన చేసే రేవంత్ రెడ్డికి అధికారంలో కొనసాగేందుకు అర్హత లేదని అన్నారు. ఏ వేదిక అయినా.. ఏ ప్లేస్ అయినా తాను చర్చకు రావడానికి సిద్ధమని కేటీఆర్ ప్రకటించారు. ఢిల్లీకి తిరుగుతూ ముడుపులు అందిస్తూ పదవులను కాపాడుకోవడానికే రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని, ప్రజా సంక్షేమాన్నిపక్కనపెట్టి పదవులను కాపాడుకోవడానికే కాలాన్నివెచ్చిస్తున్నారన్నారు. అయితే కేటీఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. కేటీఆర్ తన సోదరి కవిత అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఫ్రస్టేషన్ లో ఉన్నారని, ముందు తన ఇంట్లో జరుగుతున్న సమస్యలను పరిష్కరించుకుని అప్పుడు చర్చకు సిద్ధం కావాలని కాంగ్రెస్ నేతలు ప్రతి సవాల్ విసిరారు. అయ్య ఫామ్ హౌస్ లో పడుకున్నాడని, ప్రతిపక్షనేతగా అసెంబ్లీకి కూడా రావడం లేదని, దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించాలని కాంగ్రెస్ నేతలు సవాల్ విసిరారు. తాము ఏ పాయింట్ పైనేనా చర్చకు సిద్ధమని ప్రకటించారు. మొత్తం మీదస్థానిక సంస్థల ఎన్నికల కోసమే ఈరకమైన సవాళ్లు, ప్రతి సవాళ్లు తెలంగాణలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఎక్కువయ్యాయన్నది వాస్తవం.

## కమలంపై సంఘ్ ప్రభావం

హైదరాబాద్, జూలై 9, ( వెలుతురు)

భారతీయ జనతా పార్టీ రెండు తెలుగు రాష్ట్రాల్లో కీలక మైన నిర్ణయాలను తీసుకుంటుంది. బీజేపీ గతంలో ఎన్నడూ లేని విధంగా పార్టీ కోసం పనిచేసిన వాళ్లను, ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్నవాళ్లు, కమిట్ మెంట్ తో పనిచేసిన వాళ్లకు మాత్రమే అవకాశాలు కల్పిస్తామని చెప్పకనే చెబుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలను కొంత పక్కన పెడుతున్నట్లే కనపడుతుంది. దీంతో ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతల్లో కొంత అసంతృప్తులు పెరిగిపోతున్నాయి. అయినా కేంద్రంలో అధికారంలో ఉండటంతో ప్రస్తుతానికి ఏమీ మాట్లాడేందుకు బయటకు రాకపోయినా వారు మాత్రం త్వరలోనే ఒక నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.తెలంగాణలో కేంద్ర మంత్రి పదవులు రెండు ఇచ్చారు. అందులో ఒకటి కిషన్ రెడ్డి కాగా, మరొకరు బండి సంజయ్. ఇద్దరూ పార్టీలో సీనియర్ నేతలు. పార్టీతో దశాబ్దకాలం అనుబంధం ఉన్న వారు. ఇక్కడ సామాజికవర్గాలను చూడకుండా కేవలం పార్టీకి నిబద్ధతతో పనిచేసిన వారికి మాత్రమే అవకాశం కల్పించారు. రాజ్యసభ స్థానాన్ని కూడా పార్టీలో సుదీర్ఘకాలంగా ఉన్న కె. లక్ష్మణ్ కు కేటాయించారు. అంతే తప్ప మరొకరికి ఈ అవకాశం ఇవ్వలేదు. ఇక తాజాగా బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవిపై ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలు అనేక ఆశలు పెట్టుకున్నారు. కానీ అందరి ఆశలను తలకిందులు చేస్తూ పార్టీకి విధేయుడిగా ఉంటున్న కె.రామచంద్రరావును బీజేపీ అధ్యక్షుడిగా నియమించారు. ఆంధ్రప్రదేశ్ లోనూ అంతే జరుగుతుంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే తమకు మంత్రి పదవి ఖాయమని చాలా మంది అంచనాలు వేసుకున్నారు. కానీ వారిందరినీ పక్కన పెట్టి సత్యకుమార్ యాదవ్ ను మంత్రి పదవికి ఎంపిక చేశారు. ఇక కేంద్ర మంత్రివర్గంలో పురంద్రీశ్వరి లాంటి వాళ్లను పక్కనపెట్టి శ్రీనివాసవర్మ లాంటి పార్టీకి నిబద్ధత కలిగిన నేతను ఎంపికచేయడంతో అందరూ ఆశ్చర్యపోయారు. ఇక రాజ్యసభ సభ్యుడిగా పాకా వెంకట సత్యనారాయణ ఎంపిక కూడా అందరినీ ముక్కున వేలేసుకునేలా చేసింది. ఇక తాజాగా పార్టీ అధ్యక్షుడిగా ఎమ్మెల్సీ మాధవ్ ను ఎంపిక చేయడంతోనే ఇక ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు పదవులు ఉండబోవన్న సంకేతాలు ఇచ్చినట్లయిందన్న కామెంట్స్ వినపడుతున్నాయి.భవిష్యత్ లోనూ ఎంపికలు ఇలాగే ఉంటాయని చెబుతుండటంతో పార్టీ మారి వచ్చిన నేతలు కొంత పునరాలోచనలో పడినట్లు తెలిసింది.

## సిగాచి పరిశ్రమ మరిన్ని కష్టాలు

హైదరాబాద్, జూలై 9, ( వెలుతురు)

పాశమైలారంలోని సిగాచీ రసాయన పరిశ్రమలో ప్రమాదానికి యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని ప్రాథమిక విచారణలో తేలింది. నిన్న నేషనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ బృందం కూడా పరిశీలించి ఇదే రకమైన అనుమానాలను వ్యక్తం చేసింది. ఎన్ఎండీఏ బృందం పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమను పరిశీలించిన అనంతరం ప్రమాదం జరిగిన స్థలంతో పాటు ఇంత మంది మరణానికి గల కారణాలను కూడా తెలుసుకునే ప్రయత్నం చేసింది. సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో మొత్తం 44 మంది మరణించారు. ఇంత పెద్ద దుర్ఘటన ఫార్మా పరిశ్రమ చరిత్రలోనే లేకపోవడంతో షనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ బృందం కూడా రంగంలోకి దిగింది. రసాయన పరిశ్రమలను ఎలా నిర్వహణ చేస్తున్నారో అక్కడ పనిచేసిన అధికారులను అడిగి తెలుసుకుంది. వారిని ప్రశ్నలతో ఉక్కిరి బిక్కిరి చేసింది. ఇప్పటికే మరణించిన కార్మికుల కుటుంబాలు పాత కాలం మిషనరీని వాడుతున్నారని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో ఆ దిశగా కూడా విచారణ చేపట్టింది. రసాయన పరిశ్రమల్లో ఎప్పటి కప్పుడు యంత్ర సామగ్రిని ఆధునికీకరించాల్సిన అవసరం ఉన్నప్పటికీ యాజమాన్యం నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ ఇంత పెద్ద ప్రమాదానికి కారణమయిందని ప్రాథమికంగా అభిప్రాయపడినట్లు తెలిసింది. ప్రమాదానికి రియాక్టర్ పేలడమే కారణమని తొలుత భావించినా మరేదైనా కారణం ఉందా? అన్న కోణంలో కూడా షనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ బృందం దర్యాప్తు చేసింది. అధికారులను విచారించిన మీదట సిగాచీ పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగినట్లు నిర్ధారించినట్లు .అధికారులు కూడా సక్రమంగా సమాధానాలు ఇవ్వకపోవడంతో వారికి ఉన్న అవగాహనపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి సంబంధించిన నివేదికను షనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ బృందం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సమర్పించనుంది. ఇప్పటికే పరిశ్రమను మూడు నెలల పాటు మూసివేయడంతో మళ్లీ ప్రారంభిస్తే ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నది కూడా సూచించే అవకాశాలున్నాయి. ఇక సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో ఏడుగురు జాడ ఇంత వరకూ తెలియలేదు. శిథిలాల్లో లభ్యమైన మానవ శరీర భాగాలతో కుటుంబ సభ్యుల రక్తనమూనాలతో డీఎన్ఏ పరీక్షలు నిర్వహించినప్పటికీ సరిపోలక పోవడంతో ఆ ఏడుగురు జాడ కోసం మాత్రం ఇంకా అన్వేషణ కొనసాగుతూనే ఉంది.

## ఆ రోడ్డుకు విముక్తి కలిపించిన హైడ్రా

హైదరాబాద్, జూలై 9, ( వెలుతురు)

దారికి అడ్డుగా ఉన్న ఓ పెద్ద గోడ వేలాది ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. ఆ గోడ వల్ల వేల మంది ప్రజలు నిత్యం 5 కిలోమీటర్లు ఎక్కువ ప్రయాణించిన పరిస్థితి నెలకొంది. ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ 4 నుంచి మల్లంపేట, బాచుపల్లి క్రాస్ రోడ్డు మీదుగా ప్రగతినగర్ కు చేరుకునేందుకు ప్రజలు నానా తంటాలు పడేవారు. మరి కొంత మంది తమది గేటెడ్ కమ్యూనిటీ తమ కాలనీలో నుంచి రాకపోకలు బంద్ అని అడ్డుగోడలు కట్టేవారు ఉన్నారు. ఇదంతా మేడ్చల్ జిల్లా దుండిగల్ మండలంలోని మల్లంపేట, బాచుపల్లి గ్రామాల మధ్య నెలకొన్న వివాదం. దాదాపు 25,000 మంది ప్రజల రాకపోకలకు అడ్డంకిగా ఉన్న గోడను హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) ఇటీవల కూల్చివేసింది. ఈ సంఘటన మల్లంపేట్ నుంచి బాచుపల్లి క్రాస్ రోడ్స్ ద్వారా ప్రగతి నగర్కు వెళ్ళే మార్గంలో జరిగింది. ఈ మార్గం సాధారణంగా 3 కిలోమీటర్ల దూరంలో ఉండగా.. ప్రణీత్ ఏపీఆర్ ప్రణవ్ అంటీలియా' అనే రియల్ ఎస్టేట్ సంస్థ నిర్మించిన గోడ కారణంగా ఈ దూరం 8 కిలోమీటర్లకు పెరిగింది. ఈ గోడ వల్ల చాలా రోజుల నుంచి పది కాలనీల నివాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మల్లంపేట్ నివాసితులు హైడ్రాకు ఫిర్యాదు చేసి, ఈ గోడను తొలగిస్తే 40 నుంచి 60 అడుగుల వెడల్పు గల రహదారి మళ్లీ ఉపయోగంలోకి వస్తుందని విన్నవించారు. హైడ్రా అధికారులు ఈ ఫిర్యాదును పరిశీలించి, హైదరాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (హెచ్‌యూడీఏ) ఆమోదించిన లేఅవుట్ ప్రకారం ఈ ప్రాంతం గేటెడ్ కమ్యూనిటీ కాదని గుర్తించారు. హెచ్ఎండీఏ నిబంధన 7 ప్రకారం, రహదారులను అడ్డుకునేలా గోడలు నిర్మించకూడదని స్పష్టంగా ఉంది. దీంతో హైడ్రా ఈ గోడను కూల్చివేసి, రహదారిని పునరుద్ధరించింది. ఈ మూడు రోజులు జాగ్రత్త. దీని ఫలితంగా, బాచుపల్లి-మల్లంపేట్ కారిడార్లో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గింది. ముఖ్యంగా ఔటర్ రింగ్ రోడ్ వద్ద ఇటీవల తెరిచిన ఎగ్జిట్ వద్ద హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఈ చర్యను పర్యవేక్షించారు. కొందరు వ్యక్తులు తమ స్వప్రయోజనాల కోసం తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని హెచ్చరించారు. ఈ గోడను కూల్చివేయడం వల్ల దాదాపు 25,000 మందికి పైగా ప్రయోజనం చేకూర్చింది



బుద్ధ భవన్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో హైడ్రాకు రోడ్లు, పార్కులు, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై 49 ఫిర్యాదులు అందాయి. గాజులరామారం, చెంగిచెర్ల, కొత్తగూడ వంటి ప్రాంతాల నుంచి కూడా ఇలాంటి ఫిర్యాదులు వచ్చాయి. హైడ్రాకు ఈ ఫిర్యాదులను పరిశీలించి, చట్టవిరుద్ధ నిర్మాణాలను తొలగించేందుకు చర్యలు చేపట్టింది. ఈ చర్యలు ప్రజల రాకపోకలను సులభతరం చేయడమే కాక, పటిష్టమైన పట్టణాభివృద్ధికి దోహదం చేస్తున్నాయి

### ట్రెండింగ్ లో బతుకమ్మ చెరువు...

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు, వచ్చిన తర్వాత తేడా స్పష్టంగా కనపడుతోందని అంటున్నారు నెటిజన్లు. దీనికి తాజా ఉదాహరణగా బతుకమ్మ కుంటను చూపిస్తున్నారు. ఇది కళ్లముందు కనపడుతున్న మార్పు అని అంటున్నారు. హైదరాబాద్‌లోని అంబర్‌పేట ప్రాంతంలో ఉన్న బతుకమ్మ కుంటను ఆక్రమణల చెరనుంచి కాపాడింది కాంగ్రెస్ ప్రభుత్వం. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్(హైడ్రా) సాధించిన విజయాల్లో ఇది కూడా ఒకటి. బతుకమ్మ కుంటను కబ్జా కోరల్లోనుంచి రక్షించేందుకు కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు హైడ్రాకు సంబంధిత పత్రాలు అందజేయడంతో తొలి అడుగు పడింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్వయంగా ఈ కుంటను పరిశీలించి పునరుద్ధరణకు ఆదేశాలు జారీ చేశారు. కొంతమంది ఈ కుంట స్థలం తమది అంటూ హైకోర్టుని ఆశ్రయించినా తుది తీర్పు హైడ్రాకు అనుకూలంగా వచ్చింది. దీంతో నేడు ఇది కొత్తరూపు సంతరించుకుంది. కబ్జా కోరల్లో ఎలా ఉండేది. హైడ్రాకు ముందు బతుకమ్మ కుంట చెరువు సరస్సు పునరుద్ధరణ పనులను చేపట్టింది. మొదటి రెండు ఫోటోలు హైడ్రా సరస్సు పునరుద్ధరణ పనులను చేపట్టడానికి ముందు ఈ ఏడాది ఫిబ్రవరిలో తీసిన బతుకమ్మ కుంట చిత్రాలు అప్పుడు 20 ఎకరాలు.. దాదాపు 20 ఎకరాల పైచిలుకు విస్తీర్ణంలో బతుకమ్మ కుంటగా ఉండేది. క్రమంగా కబ్జాల బారిన పడి అసలు కుంటే కనుమరుగైపోయింది. ప్రస్తుతం ఇందులో కేవలం 6 ఎకరాలు మాత్రమే మిగిలుంది. దాన్ని కూడా కబ్జా చేయాలని చూశారు కొంతమంది. హైడ్రా చొరవతో దానికి బ్రేక్ పడింది. చెరువుని పునరుద్ధరించి అక్కడ పరిసరాల్ని పరిశుభ్రం చేశారు. దీంతో ఇప్పుడు బతుకమ్మ కుంట అందర్నీ ఆకట్టుకుంటోంది. గతంలో బతుకమ్మ కుంట ఎలా ఉంది, ఇప్పుడు ఎలా ఉంది.. అని పోలుస్తూ ఫొటోలను సోషల్ మీడియాలో అప్ లోడ్ చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డిని అభినందిస్తున్నారు. బతుకమ్మ కుంటను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోయి ఉంటే, ఈపాటికే అది పూర్తిగా కనుమరుగైపోయి ఉండేదని అంటున్నారు. అసలు బతుకమ్మ కుంట అనే జలవనరు కాలగర్భంలో కలిసిపోయేదని, అది ఒక ప్రాంతం పేరుగా మాత్రమే మిగిలిపోయేదని చెబుతున్నారు. హైదరాబాద్‌లోని బతుకమ్మ కుంట చెరువును పునరుద్ధరించిన హైడ్రా మరియు రేవంత్ రెడ్డి గార్లకు హృదయపూర్వక ధన్యవాదాలు! మీ కృషితో మా సంప్రదాయ సంబరం మళ్లీ జీవం పోసుకుంది. సీఎం రేవంత్ చొరవ.. తెలంగాణలో 9 ఏళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ ఆక్రమణల తొలగింపుకి సిద్ధపడలేదు. పైగా బీఆర్ఎస్ నేతల ప్రోద్బలంతోనే కొన్నిచోట్ల ఆక్రమణలు జరిగాయనే ఆరోపణలున్నాయి. ఈ ఆక్రమణలతో హైదరాబాద్ నగరం ముంపుబారిన పడుతోంది. ఏ చిన్న వర్షం వచ్చినా నగరంలో నీరు నిలబడుతోంది. నాళాలు, కుంటలు ఆక్రమించడంతో వర్షపునీరు పోయే దారిలేక రోడ్లు మునిగిపోయేవి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి ఆక్రమణల తొలగింపుపై సీరియస్ గా దృష్టిపెట్టారు. విమర్శలు వస్తున్నా ఆయన ముందుకే వెళ్లడానికి నిర్ణయించారు. ఆ ఫలితాలు ఇప్పుడు కళ్లముందు కనపడుతున్నాయి. దీనితోపాటు మూసీ ప్రాజెక్ట్ కూడా పట్టాలెక్కితే హైదరాబాద్ రూపు రేఖలు సమూలంగా మారడం ఖాయం అంటున్నారు

## ప్రమాదాలకు నిలయంగా గుడిహత్నూర్ జాతీయ రహదారి

అదిలాబాద్, జూలై 9, ( వెలుతురు)

ఆదిలాబాద్ జిల్లాలోని గుడిహత్నూర్ వద్ద జాతీయ రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది. అతివేగం.. నిబంధనలు పాటించకపోవడం.. తదితర కారణలేమైనా తరచూ గుడిహత్నూర్ వద్ద జాతీయ రహదారి 44తో పాటు ఇతర ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో రహదారులు నెత్తురోడుతుండగా, విలువైన ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. బాధిత కుటుంబాల్లో విషాదం నింపుతున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడే పోలీసు, రవాణా శాఖాధికారులు హడావుడి చేసి మళ్లీ మరిచిపోతున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. జాతీయ రహదారి కొన్ని ప్రాంతాల్లో ఏటవాలుగా ఉండటం, లారీలు అతివేగంగా రావడం, న్యూట్రల్ చేయడంతో ఈ ప్రమాదాలు సంభవిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. అలాగే లారీలను రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేస్తుండడంతో ప్రమాదాలకు కారణమవుతున్నాయి. వీటిని జాతీయ రహదారి అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ ప్రమాదాల సంఖ్య పెరుగుతూనే ఉంది. జిల్లాలో బ్లాక్ స్పాట్లను గుర్తించినప్పటికీ రోడ్డు ప్రమాదాలు తరచూ జరుగుతూనే ఉన్నాయి. జిల్లాలోని భోరజ్ చెక్ పోస్టు, గుడిహత్నూర్ మండలంలోని మేకలగండి, సీతాగోంది, డోంగర్ గావ్, నేరడిగొండ, తదితర ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇందులో ముఖ్యంగా గుడిహత్నూర్ మండలకేంద్రంలో ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. ఇదే విషయంలో జాతీయ రహదారి గుండా ఉండే ప్రాంతాలు కుప్టి, బోథ్ ఎక్స్ రోడ్, ఉట్నూర్ ఎక్స్ రోడ్ ప్రాంతాలు సైతం ప్రమాదాలకు కేంద్రంగా మారుతున్నాయి.రవాణా శాఖ అధికారులు రోడ్డు భద్రత విషయం తమ పరిధిలోకి రాదని చెబుతుండటం, ఆర్.అండ్.బి. శాఖ వారే పర్యవేక్షిస్తున్నారని పేర్కొనడం.. ఆర్.అండ్.బీ శాఖ అధికారులు రోడ్డు భద్రత విషయంలో ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం గమనార్హం. అయితే జిల్లాలోని జాతీయ రహదారి 44 నేరడిగొండ నుంచి మహారాష్ట్ర సరిహద్దు వరకు ఫోర్ లేన్ హైవేపై నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రాత్రి వేళల్లో మితిమీరిన వేగంతో నడపడంతో చిన్న వాహనాలను ఢీకొడుతున్నాయి. ఎన్.హేచ్.ఎ.ఐ అధికారులు బ్లాక్ స్పాట్లు గుర్తించినా సరిచేయడం లేదు. సర్వీసు రోడ్లు, అక్కడక్కడా అండర్ పాస్ లు వంటివి నిర్మాణం చేపట్టకపోవడంతో



ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు చెబుతున్నారు. లారీ, ఐచర్, తదితర భారీ వాహనాల డ్రైవర్లు గుడిహత్నూర్ ధాబా నుండి సీతాగొంది వరకు న్యూట్రల్ చేసి తీసుకెళ్లడంతో స్పీడ్ అదుపు చేయలేక ఇటీవలే ఎన్నో వాహనాలు అదుపుతప్పి ఇతర వాహనాలను ఢీకొని ప్రమాదాలు జరిగాయి.అసలు చాలామంది వాహనదారులు ప్రయాణం చేసేటప్పుడు నిబంధనలు పాటించడం లేదు. దీంతోనే తరచూ జాతీయ రహదారిపై ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గుడిహత్నూర్ బస్టాండు సమీపంలో రోడ్డుపైనే వాహనాలు నిలపడడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, రాంగ్ రూట్లో వాహనాలను తీసుకెళ్లడం, తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వడం, ఆటోలు, జీపులు, కార్లలో పరిమితికి మించి ప్రయాణికులను తరలించడం, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, తదితర కారణాలతో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనదారులు భద్రత చర్యలు చేపట్టకపోవడంతో చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారు. రవాణా శాఖాధికారులు తనిఖీలు నామమాత్రంగా చేపట్టడంతోనే వాహనదారులు నిబంధనలను పాటించడం లేదనే ప్రచారం కొనసాగుతోంది. దీంతోనే అధిక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో అనేకమంది మృత్యువాత పడ్డారు. మరికొందరు క్షతగాత్రులయ్యారు. గత 2022లో 234 ప్రమాదాలు జరగగా 137 మంది ప్రాణాలు కోల్పోయారు. 2023 లో 286 ప్రమాదాలు జరగగా 126 మంది ప్రాణాలు కోల్పోయారు. 2024లో 349 ప్రమాదాలు జరగగా 136 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం 2025 లో గత జూన్ నెల వరకు 137 ప్రమాదాలు జరగగా 51 మంది మరణించారు. 137 మంది క్షతగాత్రులయ్యారు. దీనిపై పోలీసులు జిల్లాలో 20 బ్లాక్ స్పాట్ లను గుర్తించారు.నేరడిగొండ మండలంలోని దూద్ గండి నుంచి బంధం ఎక్స్ రోడ్ వరకు, లఖంపూర్, రోల్ మామడ, నేరడిగొండ, ఇచ్చోడ మండలంలో రన్ని జిన్నింగ్ మిల్లు ప్రాంతంలో, ఆదిలాబాద్ వైపు వెళ్లే బైపాస్ వద్ద, గుడిహత్నూర్ మండలంలో మన్నూర్, మేకలగండి, ఈద్గా వద్ద, వాగాపూర్ ఎక్స్ రోడ్, సీతాగోంది, మావల మండలంలో దేవాపూర్ చెక్ పోస్టు, మావల బైపాస్, జైనథ్ మండలంలోని పూసాయి వద్ద జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్లను గుర్తించగా, ఇంద్రవెల్లిలోని ధనోర(బి), సమ్మక్క ఎక్స్ రోడ్, ఏమైకుంట, ఉట్నూర్ లోని పులిమడుగు, పెర్కగూడ, శ్యాంపూర్ లను గుర్తించారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో జిల్లా పోలీసులు సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. రోడ్లపై వాహనాలు పార్కింగ్ చేసే వారిపై కేసులు నమోదు చేసి, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తున్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. గుడిహత్నూర్ జాతీయ రహదారి విషయంలో ప్రయాణికులు మాత్రం డోంగర్గావ్ సమీపంలోని సర్వీస్ రోడ్డుపనులు త్వరగా పూర్తి చేయాలని రోడ్డుపై ఉన్న బారీ కేడ్ల కారణంగా ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని, జాతీయ రహదారి సంబంధిత శాఖ అధికారులు త్వరగా సర్వీసు రోడ్డు పూర్తి చేయాలని కోరుతున్నారు. గుడిహత్నూర్ లో సర్వీసు రోడ్డు నిర్మాణానికి రెండేళ్ల క్రితం రూ.24 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ పనులు చేపట్టిన గుత్తేదారు ఏళ్లుగా పూర్తి చేయకపోవడంతో పరిస్థితి అగమ్యగోచరంగా మారిందిగుడిహత్నూర్ నుంచి ప్రభత్వ జూనియర్ కళాశాల వరకు దాదాపుగా 500 మీటర్ల జాతీయ రహదారి మధ్యలో బారికేడ్లు ఏర్పాటు చేసి రెండు వైపులా ఒకే వరుసలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ క్రమంలో వేగంగా వచ్చే వాహనాలతో పాటు చిన్నపాటి వాహనాల దారులు భయాందోళనకు గురవుతున్నారు. గుడిహత్నూర్ మండలం పరిధిలో 15 కిలో మీటర్ల మేర తరచూ ప్రమాదాలు జరుగుతాయి. ఆరు నెలల్లో 12 పమాదాలు జరగ్గా నలుగురు మృతి చెందారు.

## సమ్మెతో సింగరేణి 76 కోట్ల నష్టం

కరీంనగర్, జూలై 9, ( వెలుతురు)

కరీంనగర్ లో సింగరేణి కార్మికులు సమ్మెకు పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఒకరోజు టోకెన్ సమ్మె చేపట్టనున్నారు. కేంద్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాలు ఈ సమ్మెకు పిలుపునిచ్చాయి. ఈ సమ్మె కారణంగా సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి బ్రేక్ పడనుంది. ఒక్కరోజు సమ్మెతో దాదాపు 76 కోట్ల రూపాయల విలువ చేసే బొగ్గు ఉత్పత్తికి నష్టం కలగనుంది.కేంద్ర ప్రభుత్వం విధానాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలన్నీ ఒక్కరోజు టోకెన్ సమ్మెకు పిలుపునిచ్చాయి. ఇందులో భాగంగా సింగరేణిలోనూ సమ్మెకు పిలుపునిచ్చాయి. ఇప్పటికే కార్మిక సంఘాలన్నీ సింగరేణిలో సమావేశం నిర్వహించారు. ఒక్కరోజు సమ్మె విజయవంతం కోసం కార్మిక సంఘాలన్నీ గేట్ మీటింగ్ నిర్వహించాయి. విస్తృతంగా ప్రచారం చేశాయిమార్చి 20న సమ్మె చేయాలని అనుకున్నా.. యుద్ధం కారణంగా ఈ సమ్మె వాయిదా పడింది. గేట్ మీటింగ్ ల ద్వారా కార్మిక సంఘాలన్నీ విస్తృతంగా ప్రచారం చేశాయి. ఒక్కరోజు సమ్మెతో సింగరేణిపై పెనుభారం పడనుంది. దీంతో సమ్మెకు వెళ్లొద్దని సింగరేణి యాజమాన్యం కోరుతోంది. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం సమ్మెకు వెళ్తామని కార్మిక



సంఘాలు చెబుతున్నాయి.సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఐదు జాతీయ సంఘాల్లో నాలుగు AITUC, INTUC, CITUC, HMS.. సమ్మెకు మద్దతు తెలిపాయి. బీజేపీ అనుబంధ సంఘం BMS మాత్రం సమ్మెకు దూరంగా ఉంది. బీఆర్ఎస్ కు అనుబంధంగా ఉన్న తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కూడా సమ్మెకు మద్దతు తెలిపింది. విప్లవ కార్మిక సంఘాలు సైతం సింగరేణి సమ్మెకు మద్దతు ప్రకటించాయి. కార్మికుల హక్కులు రక్షించుకోవాలంటే సమ్మెలో కచ్చితంగా పాల్గొనాలని కార్మిక సంఘాలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయి. రేపటి సమ్మెను విజయవంతం చేసే దిశగా కార్మిక సంఘాలన్నీ ఐక్యంగా, ముమ్మరంగా ప్రచారం చేశాయి.సమ్మె చేస్తే సింగరేణిపై పెను భారం పడే అవకాశం ఉంది. ఒక్కరోజు సమ్మెతో దాదాపు 76 కోట్ల రూపాయల విలువైన బొగ్గు ఉత్పత్తికి నష్టం జరుగుతోంది. సమ్మెలో పాల్గొనే కార్మికవర్గానికి కూడా వేతన రూపంలో కొంత నష్టం జరుగుతుంది. దాదాపు 13 కోట్లు నష్టపోవాల్సి వస్తుంది. ఒక్కరోజు సమ్మెతో 1.92 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడుతుంది. ఈ రకంగా సింగరేణిపై పెను భారం పడుతుంది కాబట్టి.. ఎట్టి పరిస్థితుల్లో కార్మిక వర్గం సమ్మెలో పాల్గొనకుండా యాజమాన్యానికి సహకరించాలని, ఉత్పత్తిపై ఫోకస్ చేయాలని సింగరేణి యాజమాన్యం చెబుతున్నా.. కార్మిక సంఘాలు మాత్రం ససేమిరా అంటున్నాయి.

# నగరంలో మరో డ్రగ్స్ ముఠా గుట్టురట్టు

- మల్నాడు రెస్టారెంట్ కేంద్రంగా దందా




**హైదరాబాద్, జూలై9( వెలుతురు):**
భాగ్యనగరంలో ఈగల్ టీమ్ అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో మరొక డ్రగ్స్ రాకెట్ గుట్టు రట్టు చేశారు. కొంపల్లిలోని మల్నాడు రెస్టారెంట్ కేంద్రంగా డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు– గుర్తించారు. మల్నాడు రెస్టారెంట్ యజమాని సూర్య నేతృత్వంలో డ్రగ్ సరఫరా జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రముఖ ఆస్పత్రిలోని కార్డియాలజీ డాక్టర్ ప్రసన్నకు కూడా డ్రగ్స్ సరఫరా చేసినట్లు వెల్లడించారు. భీమవరానికి చెందిన డాక్టర్ ప్రసన్న ఇప్పటివరకు 20 సార్లు డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు. సూర్య ఫ్రెండ్ హర్ష ద్వారా డాక్టర్ ప్రసన్న డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు– విచారణలో తేలింది. 23 మంది వ్యాపారవేత్తలకు సూర్య డ్రగ్స్ సరఫరా చేశాడు. ప్రముఖ పబ్‌లకు వెళ్లి డ్రగ్స్ పార్టీ ఇచ్చినట్లు– గుర్తించారు. పబ్బుల్లో డ్రగ్స్ పార్టీ కోసం యజమానులు ప్రత్యేక ఏర్పాట్లు– చేస్తున్నారు. ప్రిజం పబ్, ఫామ్ పబ్, బర్డ్ బాక్స్ పబ్, బ్లాక్ 22 పబ్, వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్‌లో డ్రగ్స్ దందా నడుస్తున్నట్లు– కనుక్కున్నారు. వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్, బ్రాడ్ వే యజమానులపైన పోలీసులు కేసు నమోదు చేశారు. క్వాక్ రాజాశేఖర, కోరా పబ్ పృథ్వీ వీరమాచినేని, బ్రాడ్ వే ఓనర్ రోహిత్ మాదిశెట్టిలపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. ఈ ముగ్గురు పబ్బు యజమానులతో కలిసి పార్టీలు నిర్వహించినట్లు– మల్నాడు రెస్టారెంట్ యజమాని సూర్య పేర్కొన్నారు. ములుగులోని రిసార్ట్‌లోకి ఫ్రెండ్స్‌ని పిలిచి పార్టీలు ఇచ్చినట్లు– సూర్య తెలిపారు. కొంపల్లిలో డ్రగ్స్ అమ్ముతున్నట్లుగా సమాచారం రావడంతో అధికారులు మూకుమ్మడిగా దాడి చేశారు. ఢిల్లీ నుంచి వచ్చిన మహిళ చెప్పుల మాటున డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. లేడీస్ హై హీల్స్ చెప్పుల లోపల డ్రగ్స్ పెట్టి మల్నాడు రెస్టారెంట్ యజమాని సూర్యకు నైజీరియన్స్ పార్సిల్ చేశారు. ఢిల్లీకి చెందిన నిక్కి, జెర్రీ నైజీరియన్‌లు కలిసి సూర్యకు డ్రగ్స్ పంపించినట్లు ఈగల్ టీం అధికారులు గుర్తించారు. మల్నాడు రెస్టారెంట్స్ యజమాని సూర్య అతని మిత్రుడు హర్షలను అరెస్టు చేసి ఈగల్ టీం అధికారులు విచారణ జరుపుతున్నారు.

# సిగాచీ ఘటనలో ఆచూకీ లేని 8మంది

- వారు మరణించినట్లుగా ప్రకటించిన అధికారులు

- కాలి బూడిదై ఉంటారని వెల్లడి..కుటుంబాలకు సమాచారం



**హైదరాబాద్, జూలై9( వెలుతురు):**
సిగాచీ పరిశ్రమ ప్రమాదం విషయంలో ఆచూకీ లేని 8మంది కార్మికులు కూడా మృతి చెందినట్లు అని అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ ఘటనలో 8 మంది ఆచూకీ లభించడం కష్టమేనని నిర్ణయానికి వచ్చారు. రాహుల్, శివాజీ, వెంకటేష్, విజయ్, అఖిలేష్, జస్టిన్, రవి, ఇర్ఫాన్‌లు పూర్తిగా కాలి బూడిదైపోయి ఉంటారని భావిస్తున్నారు. ఆచూకీ లభించని ఆ 8 మంది చనిపోయినట్లుగా అధికారులు ప్రకటించారు. అంత్యక్రియలకు సంబంధించిన కార్యక్రమాలు చేసుకోవాలని వారి కుటుంబ సభ్యులకు సూచించారు. ఆచూకీ తెలిస్తే సమాచారమిస్తామని బాధిత కుటుంబాలకు తెలిపారు. డీఎన్‌ఏ గుర్తింపు ప్రక్రియ కొనసాగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన దుర్ఘటనలో ఇదివరకు 44 మృతదేహాలు గుర్తించిన విషయం తెలిసిందే.ప్రమాదం జరిగిన రోజు గల్లంతైన 8 మంది కార్మికులు ఇంకా కనిపించకపోవడంతో, ఇక వారి ఆచూకీ లభించడం అసాధ్యమే అని అధికారులు తేల్చేశారు. ఇప్పటివరకు 100కి పైగా శాంపిల్స్‌ను సేకరించి డిఎన్‌ఏ పరీక్షలు నిర్వహించినా ఒకటికీ కూడా తగిన పోలిక లభించలేదు. ఈ నేపథ్యంలో, బాధిత కార్మికుల కుటుంబ సభ్యులను పరిశ్రమ వద్ద నుంచి ఇళ్లకు వెళ్లిపోవాలని అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మూడునెలల తర్వాత తిరిగి రావాలని సూచించారు. అప్పటివరకు రాష్ట్ర, కేంద్ర హోంశాఖలతో సంప్రదింపులు కొనసాగిస్తామని తెలిపారు. ఇలాంటి సంఘటనలు తిరిగి జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఘటనలో బాధిత కుటు–ంబాలకు న్యాయం జరగాలని తమవారిని కోల్పోయిన ప్రజలు, కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# విద్యార్థులను సొంత పిల్లలగా భావించాలి

## - కలెక్టర్ హైమవతి

**సిద్దిపేట జూలై9( వెలుతురు):**
నేను ఒకప్పుడు టీచర్ నే. విద్యార్థులను సొంత పిల్లగా భావించాలని జిల్లా కలెక్టర్ కే. హేమావతి ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ తొగుట మండల కేంద్రంలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్లకు మార్కింగ్ ను మరియు నిర్మాణ ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా కంకర, ఇసుక, రాడ్ అన్ని సమపాళ్లలో కలిపి పది కాలాలపాటు మన్నికగా ఉండేలా ఇళ్ల నిర్మాణాలను దగ్గర ఉండి కట్టించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం తొగుట జడ్పీ హైస్కూల్ ను సందర్శించి మధ్యాహ్న భోజనం పరిశీలించారు. మెనూ ప్రకారం కాకుండా ఒక కూర మరియు గుడ్డు మాత్రమే ఉండడంతో ఆగ్రహం వ్యక్తం చేసి వివరాలను డీఈఓ కు పంపించాలని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు. మధ్యాహ్నం భోజనం చేస్తున్న విద్యార్థులతో మాట్లాడి భోజనం రుచికరంగా ఉందా అని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యంగా ఎదిగేందుకు ప్రభుత్వం రోజువారి మెనూ ను మధ్యాహ్న భోజనం కోసం రూపొందించ్చిందని నేను మళ్ళీ వస్తానని మెనూ ప్రకారం భోజనం లేకుంటే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. అలాగే నేను ఒకప్పుడు టీచర్ నే అని విద్యార్థులను సొంత పిల్లలుగా భావించి విద్యాబుద్ధులు నేర్పి భావి వి పౌరులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ పర్యటనలో తొగుట తాసిల్దార్ శ్రీకాంత్, ఎంఈఓ నర్సయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక సంఘాలు సమ్మె బాట

- పలు జిల్లాల్లో ర్యాలీలు, మానవహారాల నిర్మాణం

- కేంద్రం తీరుపై కార్మిక సంఘాల మండిపాటు




**విజయవాడ, జూలై9( వెలుతురు):**
కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్ లను రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక సంఘాలు సమ్మె బాట పట్టాయి. లేబర్ కోడ్స్ చట్టాలను చీకట్లో తీసుకువచ్చిన మోడీ ప్రభుత్వానికి కార్మికుల జీవితం విలువ లేనిది అని అన్నారు. కనీస వేతన చట్టం చేయని ఈ ప్రభుత్వం ప్రస్తుతం ఎనిమిది గంటల పని సమయాన్ని 12 గంటలుగా పెంచేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోందని నాయకులు విమర్శించారు. విజయవాడలో కార్మిక సంఘాల భారీ ప్రదర్శన.. సమ్మెను ఉద్దేశించి సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏ.వి నాగేశ్వరరావు మాట్లాడారు. మోడీ సర్కార్ తీరును దుయ్యబట్టారు. కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మానవహారంలో 'మోడీ సారు' కార్మిక చట్టాలు రద్దు చేయాలని వినూత్న కళారూపం ప్రదర్శించారు. అయితే పోలీసులు మోడీ మాస్కును చించే ప్రయత్నం చేయగా, కార్మిక నాయకులు ఆ ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. కార్మిక హక్కుల పై ప్రభుత్వాల దాడికి నిరసనగా కోట్ల మంది కార్మికులు దేశ వ్యాప్తంగా సమ్మెకు దిగారు. తాడేపల్లిలోసిపిఎం సినియర్ నాయకులు పి మధు పాల్గొన్నారు. కేంద్ర తీరును ఆయన ఎండగట్టారు. లేబర్ కోడ్ రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో కొనసాగింది. జాతీయ సమ్మె సందర్భంగా ప్రకాశం జిల్లా ఒంగోలులో జరిగిన భారీ ప్రదర్శన జరిగింద. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల పారిశ్రామిక ప్రాంతంలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా భారీ ర్యాలీ తీసారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా సిపిఎం కార్యదర్శి గోవిందరావు మాట్లాడుతూకేంద్రం తీరును దుయ్యబట్టారు. కార్మికులకు అన్యాయం చేస్తున్న చట్టాలను రద్దుచేయాలన్నారు. కార్మిక, ప్రజా సంఘాలు ఐక్య వేదిక ఆధ్వర్యంలో సమ్మె సందర్భంగా విజయనగరంలో భారీ ర్యాలీ నిర్వహించి కదం తొక్కారు. బుధవారం స్థానిక కోట జంక్షన్ నుంచి మూడు లాంతర్లు, ఎంజీ రోడ్డు, గంటస్తంభం మీదుగా కన్యకాపరమేశ్వరి జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం అనంతపురం జిల్లా సోమందేపల్లి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్లో అంగన్వాడీ ఆశ తదితర కార్మికులు చేపట్టిన సమ్మెలో భాగంగా స్థానిక ఎన్టీఆర్ సర్కిల్లో ఏర్పాటు– చేసిన మానవహారం నిర్వహించారు. పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట కచేరి సెంటర్లో మానవహారం, ర్యాలీ నిర్వహించిన ట్రేడ్ యూనియన్ నాయకులు కేంద్రం తీరును దుయ్యబట్టారు. చిత్తూరు సమ్మెలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులుకూడా పాల్గొన్నారు. కార్మిక చట్టాలను ఉపసంహరించుకోవాలన్నారు.

# కార్పోరేట్ కంపెనీలకు దాసోహం

## మోడీ తీరుపై కార్మిక సంఘాల ఆగ్రహం




**చీరాల, జూలై9( వెలుతురు):**
కార్మికులను బానిసలుగా మార్చి వారి హక్కులను హరించి కార్పొరేట్ కంపెనీ యజమానులకు లాభాలు చేకూర్చేందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లేబర్ కోడ్స్ చట్టాలను అమల్లోకి తీసుకు వస్తున్నాయని, వీటిని కార్మికులు అందరూ ఐక్యంగా ఉద్యమించి అడ్డుకోవాలని ఏపీ ఐ ఎల్ టి డి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ధనలక్ష్మి అన్నారు. లేబర్ కోడ్స్ ను వ్యతిరేకిస్తూ కార్మికుల హక్కులను కాపాడాలని దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం చేపట్టిన ఏపీ ఫెడరేషన్ సిఐటియు, టి ఎన్ టి యు సి, ఐఎన్ టియుసి, వై ఎస్ ఆర్ టియుసి నాలుగు యూనియన్లు ఐక్యంగా స్వచ్ఛందంగా కలసి సమ్మెలో పాల్గొని చీరాల ఐటిసి వద్ద చేపట్టిన సమ్మెను విజయవంతం చేశారు. కార్మికులు సమ్మె ప్రభావంతో చీరాలలో ఐటిసి కంపెనీ మూతపడింది. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మంజూందర్ లు మాట్లాడుతూ కార్మికులను బానిసలుగా మార్చేందుకు లేబర్ కోర్సు అమల్లోకి కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తుంది అన్నారు. కార్మికులకు ఉన్న 44 చట్టాలను హరించి వాటిని నాలుగు చట్టాలుగా మార్చారు అన్నారు. యజమానులకు లాభాలు కలిగించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్స్ అమల్లోకి తీసుకువస్తుందని ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో కార్మికులందరూ ఐక్యంగా కలిసి పోరాటాలు చేయాలన్నారు. వంద సంవత్సరాల క్రితం కార్మిక సంఘాలు లేకపోయినప్పటికీ సమ్మె హక్కుతోపాటు– ఎనిమిది గంటల పని దినం సాధించగలిగాం అని అయితే నేడు కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా లేబర్ కోడ్లను తీసుకువచ్చింది అని అన్నారు. ఈ కోడ్ల అమలుతో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులన్నీ కోల్పోతారు అన్నారు. స్వాతంత్ర్యం రాకముందే కార్మికులు విదేశీ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణ త్యాగాలు చేశారు అన్నారు. లేబర్ కోడ్స్ చట్టాలను చీకట్లో తీసుకువచ్చిన మోడీ ప్రభుత్వానికి కార్మికుల జీవితం విలువ లేనిది అని అన్నారు.కనీస వేతన చట్టం చేయని ఈ ప్రభుత్వం ప్రస్తుతం ఎనిమిది గంటల పని సమయాన్ని 12 గంటలుగా పెంచేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోందని విమర్శించారు. అనంతరం ఐటిసి వద్ద కార్మికులు ర్యాలీ నిర్వహించారు.అదేవిధంగా చీరాల మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం వసంతరావు, ఏపీ ఫెడరేషన్ సిఐటియు,టిఎన్ టియుసి,ఐఎన్ టియుసి,వై ఎస్ ఆర్ టియుసి నాలుగు యూనియన్లు అధ్యక్ష కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

# పోలవరం నిర్వాసితుల పునరావాసం

- త్వరితగతిన అవసరమైన చర్యలు తీసుకోవాలి

- పునరావాసంపై అధికారులతో ఎస్టీ కమిషన్ చైర్మన్ సమీక్ష

**విజయవాడ, జూలై9( వెలుతురు):**
పోలవరం నిర్వాసితుల పునరావాసానికి సంబంధించి త్వరితగతిన అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు తెలిపారు పోలవరం ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ అధికారులతో చైర్మన్ విజయవాడ తన కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యలతో పాటు ఐటిడిఎ పరిధిలోని గిరిజనులకు అందుతున్న పునరావాస వివరాలు, పునరావాసం, ఉద్యోగ ఉపాధి కల్పన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ పరిధిలో తాను క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పుడు తన దృష్టికి వచ్చిన అనేక సమస్యలను అధికారులకు తెలిపి, ఆయా సమస్యలపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మొత్తం 373 గ్రామాలకు పునరావాసం అందించే దిశగా చర్యలు చేపట్టామని అధికారులు ఈ సందర్భంగా వివరించారు. మొత్తం 76 కాలనీల పునరావాస పనులు మంజూరు కాగా, 26 కాలనీలు పూర్తయ్యాయన్నారు. ఆయా కాలనీల్లో తాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం తదితర మౌలిక సదుపాయాలు ఏ మేరకు అందుతున్నాయనే వివరాలు తెలుసుకుని, పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఉపాధి కల్పనకు సంబంధించి కంప్యూటర్ శిక్షణ, మెకానికల్ వర్క్స్ తో పాటు– కుట్టు–పనిలో శిక్షణ అందిస్తున్నామని, 5,223 మందికి స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కూడా అందిస్తున్నామన్నారు. భూములు కోల్పోయిన గిరిజనులకు ప్రత్యామ్నాయంగా భూములు అందజేయడం జరిగిందని, 18,320 మందికి గాను 9,249 మందికి పూర్తి నష్ట పరిహారం అంజేశామని తెలిపారు. ప్రత్యామ్నాయంగా ఏర్పాటు– చేసిన కాలనీలకు రోడ్లు, రవాణా సౌకర్యాల కల్పనపై కమిషన్ చైర్మన్ ఆరా తీశారు. ఏజన్సీ ప్రాంతాల ప్రజలు ప్రత్యేక జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలుంటాయని, పునరావాస కల్పనలో అందుకు అనుగుణంగానే సహజ జీవన శైలికి అద్దం పట్టేలా పునరావాస చర్యలు తీసుకోవాల్సి వుంటు–ందని కమిషన్ చైర్మన్ డాక్టర్ శంకరరావు అధికారులకు తెలిపారు. పునరావాసానికి సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సహకారంతో నిర్వాసితులకు భవిష్యత్ లో ఎటు–వంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులు కమిషన్ చైర్మన్ డాక్టర్ శంకరరావు ఆదేశించారు. ఈ సమావేశంలో సెక్రెటరీ కమిషన్ కార్యదర్శి, డిప్యూటీ– డైరెక్టర్ , ఆర్ అండ్ ఆర్ పర్యవేక్షకులు, సీనియర్ సహాయకులు పాల్గొన్నారు.

# అధికార, ప్రతిపక్ష నేతల మధ్య సర్దుబాటు

- అంతు లేకుండా పోతున్న ఇసుక మాఫియా

**విజయవాడ, జూలై9( వెలుతురు):**
ఏపీలో వ్యవస్థీకృత దోపిడీ జరుగుతోందా? అంతా కలిసి కానిచ్చేస్తున్నారా? బహిరంగంగా విమర్శలు చేసుకొని.. పరోక్షంగా సహకారం అందించుకుంటున్నారా? నీకింత నాకింత అంటూ వాటాలు వేసుకొని దోపిడీకి తెర తీశారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. కొత్త ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయింది. అన్ని రకాల వ్యవస్థలు, పాలసీలు గాడిలో పడ్డాయి. అదే సమయంలో అధికార, ప్రతిపక్ష నేతల మధ్య సర్దుబాటు కూడా సవ్యంగా సాగిపోతున్నట్లు తెలుస్తోంది. మద్యం, ఇసుక, మట్టి.. ఇలా అన్ని రకాల మాఫియాలు కోరలు చాస్తున్నాయి. కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్నాయి. రోజువారి ఆదాయం, కమీషన్లతో వందల కోట్ల రూపాయలు పక్కదారి పడుతుంది. ఎవరున్నా ఏం గర్వకారణం అంటూ తతంగం సాగుతోందిఏపీలో దోపిడి పార్ట్నర్స్ కొనసాగుతోందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. సాధారణంగా రాజకీయ నేతలకు అనుచరులు, ఆప్తులు, బంధువులు ఉంటారు. వారికి ఆ నేత ప్రాధాన్యం ఇస్తుంటారు. కానీ ఇప్పుడు కొత్త రిలేషన్ పుట్టుకొచ్చింది. అదే ప్రాణం కంటే మించి మారిపోయింది. డబ్బులు ఊరికే రావన్న ఓ ప్రకటన చూసి స్ఫూర్తి పొందారు నేతలు. తెర ముందు కొట్టుకుందాం.. తెర వెనుక పంచుకుందాం అన్న మాదిరిగా చేతులు కలిపారు. కోట్లు కొల్లగొడుతున్నారు. బయటకు మాత్రం స్ఫూర్తిదాయకమైన మాటలతో గడుపుతున్నారు. నా పేరిట ఒక్క కంపెనీ అయినా ఉందా.. ఒక్క మద్యం దుకాణం అయినా ఉందా అంటూ తేలికపాటి మాటలు చెబుతున్నారు. తెర వెనుక బినామీలను పెట్టి.. మేమున్నాం గో హెడ్ అంటూ ప్రోత్సహిస్తున్నారు.జగన్ హయాంలో ప్రభుత్వమే మద్యం దుకాణాలు నడిపింది. ప్రభుత్వ పెద్దలే దోపిడీ చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు ప్రైవేటు వ్యక్తుల చేతికి మద్యం షాపులు వెళ్లాయి. కానీ గతం మాదిరిగా మద్యం వ్యాపారులు మాత్రమే ఈ దుకాణాలు నడపడం లేదు. తెర వెనుక ఎమ్మెల్యేలు ఉన్నారు. మాజీ ఎమ్మెల్యేలు ఉన్నారు. పెట్టుబడి పెట్టేందుకు అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు.. ప్రతిపక్ష నేతలు ఫండింగ్ ఇచ్చారు. ఇది అన్ని చోట్ల బాహాటంగానే కనిపిస్తోంది. కానీ మీడియా ముందు.. వివిధ వేదికల వద్ద మాత్రం రాజకీయంగా వారు విభేదించుకుంటున్నారు. కానీ వ్యవస్థీకృత దోపిడీ విషయంలో మాత్రం పరస్పరం సహకారం అందించుకుంటున్నారు. తెలుగు నాట ఏ ప్రాంతంలో చూసిన ఇది కనిపిస్తోంది. ముఖ్యంగా ఏపీలో మాత్రం ఈ దోపిడీ రోజురోజుకు విస్తృతం అవుతోంది.ఒక్క మద్యం కాదు.. మట్టి, ఇసుక మాఫియ కు అంతులేకుండా పోతుంది. నదుల్లో ఇసుకను తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. పేరుకే ఉచితం కానీ.. ఆ ఉచితం మాటున పెద్ద ఎత్తున ఇసుకను తరలించి వందల కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారు. మట్టి మాఫియా చెలరేగిపోతోంది. అయితే ఇది గ్రామాలకు కూడా విస్తరిస్తోంది. చెరువులతో పాటు కాలువల అభివృద్ధి పేరిట మట్టిని తోడేస్తున్నారు. తోడేళ్లుగా మారుతున్నారు. అయితే నాడు జగన్మోహన్ రెడ్డి అయినా.. నేడు చంద్రబాబు అయినా వీటిని ప్రోత్సహించడం అనేది నేరమే అవుతుంది. అయితే ఏపీలో ఈ వ్యవస్థీకృత దోపిడీ ఎవరు అధికారంలో ఉన్న.. అనధికారికంగా జరుపుతూనే ఉన్నారు.



# మెగాస్టార్ మూవీకి ప్రత్యేక ప్రమోషన్




# నిర్మాతగానూ సక్సెస్ అందుకుంటున్న నాని



నటుడిగా మాత్రమే కాదు, నిర్మాతగా కూడా దూసుకుపోతున్నాడు నాని. నాని నిర్మించిన ప్రతీ సినిమా ఒక ప్రత్యేకతను కలిగి ఉండడంతో నిర్మాతగా ఆయన తీసే సినిమాలపై కూడా ప్రేక్షకులలో ఆసక్తి నెలకొంది. ఇటీవల 'కోర్ట్' మరియు 'హిట్ 3' వంటి సినిమాలతో నిర్మాతగా నాని భారీ విజయాలు అందుకున్నాడు. ముఖ్యంగా హిట్ ఫ్రాంఛైజీ తన ప్రొడక్షన్ హౌస్ నుంచే కొనసాగుతుండటం గమనార్హం. ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు సాధించాయి. అయితే ఈ ఫేజ్‌లో నటుడిగా కన్నా నిర్మాతగా నాని ఎక్కువ సక్సెస్‌లో ఉన్నాడన్నది పరిశ్రమలో చర్చనీయాంశంగా మారింది. నాని సినిమా ఎంపికలో తన టేస్ట్‌కి తగిన కథలనే సెలెక్ట్ చేస్తాడు. కథను నిర్మాతగా కాకుండా, ఒక సాధారణ ప్రేక్షకుడిగా వినడం వల్లే అతడి జడ్జిమెంట్ నూరుకి నూరుపాళ్లు సక్సెస్ అవుతుంది. 'అ!' సినిమాతో నిర్మాతగా తన ప్రయాణాన్ని ప్రారంభించిన నాని, తాజాగా హిట్ సినిమాతో తన స్థాయిని పెంచుకున్నాడు. నాని ..శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో చిరంజీవితో ఓ భారీ సినిమాను ప్రొడ్యూస్ చేయడానికి సిద్ధమవుతున్నాడు. ఇది అధికారికంగా ప్రకటించనప్పటికీ, ఇండస్ట్రీ వర్గాల్లో ఈ ప్రాజెక్ట్ గురించి జోరుగా చర్చ నడుస్తుంది..అయితే ఈ ప్రాజెక్టు కన్నా ముందు ఒక చిన్న బడ్జెట్ సినిమా కూడా నాని నిర్మాణంలో రాబోతున్నట్టు- సమాచారం. అయితే, దాని వివరాలు ఇంకా బయటకు రాలేదు. నటుడిగా నాని ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ప్యారడైజ్' అనే సినిమా చేస్తున్నాడు. తర్వాత సుజిత్ డైరెక్షన్‌లో మరో భారీ సినిమాకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. నాని నిర్మాతగా తీసే ప్రతి ప్రాజెక్ట్‌కి తన మార్క్ టచ్ ఇవ్వడం, కాస్టింగ్ నుంచి క్రూ సెలెక్షన్ వరకు ప్రతీ స్టెప్‌లోను తగు జాగ్రత్తలు తీసుకోవడం వల్లే ఆయన నిర్మాణంలో వస్తున్న సినిమాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి.




## బ్యాడ్ గర్ల్ మూవీకి సెన్సార్ ఓకే

తమిళం నుంచి వస్తున్న వివాదాస్పద చిత్రం బ్యాడ్ గర్ల్. ఈ సినిమాకు సెన్సార్ బోర్డు ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్, కోలీవుడ్ డైరెక్టర్ వెట్రిమారన్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో అంజలి శివరామన్ కథానాయికగా నటిస్తుంది. వర్షా భరత్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమా విడుదలకు సెన్సార్ పలు అడ్డంకులు తెలిపిన విషయం తెలిసిందే. ఈ సినిమా విషయంలో సెన్సార్ బోర్డు మీదా కోర్టు వరకు కూడా వెళ్లాడు వెట్రిమారన్. అయితే ఎన్నో వివాదాలు ఎదుర్కోన్న ఈ చిత్రం తాజాగా సెన్సార్ పూర్తి చేసుకుంది. సెన్సార్ చెప్పిన పలు కట్‌లకు చిత్రబృందం అంగీకరించడంతో సెన్సార్ సర్టిఫికెట్ ఇచ్చింది బోర్డు. ఈ క్రమంలోనే ఈ చిత్రం విడుదలకు సిద్ధంమైంది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు- చిత్రబృందం ప్రకటించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ టీమ్ పోస్ట్ పెట్టింది. స్కూల్ స్టేజీ నుంచే తోటి విద్యార్థులలాగే తనకు ఓ బాయ్‌ఫ్రెండ్ ఉండాలనుకునే ఓ అమ్మాయి కథ ఈ చిత్రం. ఆచారాలు, కట్టుబాట్లు పాటించే కుటుంబంలో పుట్టిన ఈ అమ్మాయి తనకు నచ్చిన వాడిని ఎలా ఏంపిక చేసుకుంది. ఈ క్రమంలో ఆ అమ్మాయి జీవితంలో ఎదురైన సంఘటనలు ఏంటి అనేది ఈ సినిమా కథ. ఏ గ్రాస్ రూట్ ఫిల్మ్ కంపెనీ ప్రొడక్షన్ బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది







## సిద్ధూ కొత్త సినిమా బడాస్

టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని వరుస సినిమాలతో అలరిస్తున్నారు యంగ్ హీరో సిద్ధూ జొన్నలగడ్డ . తాజాగా ఆయన మరో కొత్త సినిమాను ప్రకటించారు. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణసంస్థ ఓ ఆసక్తికర పోస్టర్‌ను పంచుకుంది. 'బడాస్' పేరుతో ఇది రానున్నట్లు- తెలిపింది. రవికాంత్ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్-టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది 'బడాస్' విడుదల కానుంది. మీరు ఇప్పటివరకూ హీరోలను, విలన్‌లను చూసి ఉంటారు. కానీ, ఇప్పుడు వారికి మించి చూస్తారు. ఈసారి కనికరం లేకుండా ఫైర్ సెట్ చేస్తాడు అని నిర్మాణ సంస్థ ప్రకటించింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు. మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్నారు సిద్ధూ జొన్నలగడ్డ. ఇటీవల 'జాక్' సినిమాతో ప్రేక్షకులను పలకరించారు. అయితే ఆ చిత్రం ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు. ప్రస్తుతం ఆయన 'తెలుసు కదా'లో నటిస్తున్నారు. రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలు. నీరజ కోన దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకురానుంది.


## రాజుగాని సవాల్ టీజర్ విడుదల




లెలిజాల రవీందర్, రితికా చక్రవర్తి హీరో హీరోయిన్ లుగా నటిస్తున్న చిత్రం 'రాజు గాని సవాల్'. లెలిజాల కమల ప్రజాపతి సమర్పణలో, ఎల్ ఆర్ ప్రొడక్షన్ బ్యానర్ పై లెలిజాల రవీందర్ నిర్మిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా రక్షా బంధన్ పండుగ సందర్భంగా ఆగస్టు 8న శ్రీ లక్ష్మి పిక్చర్స్ ద్వారా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. దీంతో తాజాగా ఈ మూవీ టీజర్ ను జగపతి బాబు రిలీజ్ చేశారు. అనంతరం ఫిల్మ్ ఛాంబర్ లో ఏర్పాటు- చేసిన ప్రెస్ మీట్ లో ప్రముఖ నిర్మాత దామోదర్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ.. 'ఇది నాకు ఫ్యామిలీ ఈవెంట్ లాంటిది. బాపిరాజు గారు నాకు చాలా దగ్గరి వ్యక్తి. ఆయన ఏదైనా సినిమా తీసుకునే ముందు చాలా ఆలోచిస్తారు. 'రాజు గాని సవాల్' సినిమాను ఆయన తీసుకున్నారంటే అది తప్పకుండా బాగుంటు-ంది. బ్రదర్ సిస్టర్ సెంటిమెంట్ సినిమాలను మన ప్రేక్షకులు అద్భుతంగా ఆదరిస్తారు. ఈ సినిమా కూడా అలాంటి మంచి సక్సెస్ అందుకోవాలని కోరుకుంటున్నా. అన్నారు. హీరో లెలిజాల రవీందర్ మాట్లాడుతూ.. రాజు గాని సవాల్' టీ-జర్ ను రిలీజ్ చేసిన జగపతి బాబు గారికి థాంక్స్. మా మూవీ హైదరాబాద్ కల్చర్ ను చూపిస్తూ, తెలంగాణలో ఫ్యామిలీ బాండింగ్ ను రిఫ్లెక్ట్ చేసేలా ఉంటుంది. ఇక్కడ బ్రదర్ సిస్టర్ మధ్యలో బాండింగ్ ఎలా ఉంటుంది, అలాగే కుటుంబంలో బంధాలు ఎలా ఉంటాయి, స్నేహితుల మధ్య ఉన్న రిలేషన్ ఎలా ఉంటుందని చూపించాం. హైదరాబాద్ లో జరిగే కల్చరల్ ఈవెంట్ లో ఎలాంటి ఇన్సిడెంట్స్ జరుగుతాయి అనేది సహజంగా తెరకెక్కించేందుకు లోయర్ ట్యాంక్ బండ్ లోని కవాడిగూడ లో రియల్ లొకేషన్స్ లో షూటింగ్ చేశాం. తెలంగాణ సంస్కృతి నేపథ్యంగా సాగే క్లాసిక్ మూవీ ఇది. ఈ సినిమా విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాం' అన్నారు. హీరోయిన్ రితికా చక్రవర్తి మాట్లాడుతూ.. 'మా సినిమాను సపోర్ట్ చేస్తూ మా మూవీ టీ-జర్ రిలీజ్ చేసిన జగపతిబాబు గారికి థ్యాంక్స్. ఈ చిత్రంలో నటించే అవకాశం వచ్చినందుకు సంతోషంగా ఉంది. రాజు గాని సవాల్ సినిమా నేటివ్ ఎలిమెంట్స్ తో పక్కా లోకల్ గా ఉండి ఆకట్టు-కుంటు-ంది. ఈ సినిమాకు వర్క్ చేసిన ప్రతి ఒక్కరికీ నా బెస్ట్ విశెస్ అందిస్తున్నా. రాజు గాని సవాల్ సినిమా సక్సెస్ అవుతుందని మేమంతా ఆశిస్తున్నాను' అన్నారు.

## మీతో స్క్రీన్ షేర్ చేసుకోవడం అదృష్టం

### వార్-2 మూవీపై కియారా ఆసక్తికర పోస్ట్



ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'వార్ 2'ఒకటి. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రానున్న ఈ సినిమాలో హృతిక్ రోషన్, ఎన్టీఆర్ (కి) ప్రధాన పాత్రల్లో నటించారు. కియారా అద్వాణీ హీరోయిన్‌గా కనిపించనున్నారు. తాజాగా ఆమె ఈ సినిమాపై పోస్ట్ పెట్టారు. ప్రపంచం దీన్ని ఎప్పుడు చూస్తుందా అని ఆసక్తిగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇటీవల ఈ సినిమా షూటింగ్ పూర్తయినట్లు- తెలుపుతూ తారక్, హృతిక్‌లు పోస్ట్‌లు పెట్టారు. అందులో హృతిక్ పోస్ట్‌ను షేర్ చేసిన కియారా..ఈ సినిమా విషయంలో మీరెంత ఆసక్తిగా ఉన్నారో నేనూ అలానే ఉన్నాను. మీతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం. ఎన్టీఆర్‌తో కలిసి అయాన్ ముఖర్జీ సృష్టించిన అద్భుతాన్ని ప్రపంచం ఎప్పుడు చూస్తుందా అని ఎదురుచూస్తున్నాను. మన టీ-మ్ మొత్తం ఈ సినిమాకు ప్రాణం పోసిందని రాసుకొచ్చారు. ఇటీవల ఈ సినిమాపై పోస్ట్ పెట్టిన ఎన్టీఆర్.. హృతిక్ ఎనర్జీ తననెంతో ఆకర్షించిందని తెలిపారు. ఈ సినిమా షూటింగ్ సమయంలో ఎన్నో విషయాలు నేర్చుకున్నట్లు- చెప్పారు. 'వార్ 2'తో అయాన్ ప్రేక్షకులకు పెద్ద సర్‌ప్రైజ్ సిద్ధం చేశారంటూ అభిమానుల్లో జోష్ నింపారు. హిట్ మూవీ 'వార్'కు సీక్వెల్ రూపొందిన స్పై థ్రిల్లర్ సినిమా ఇది. భారీ మల్టీస్టారర్‌గా రూపొందుతోన్న ఈ సినిమాను ప్రకటించిన నాటినుంచి ప్రేక్షకుల్లో అంచనాలు నెలకొన్నాయి. ఆగస్టు 14న ఈ చిత్రం విడుదల కానుంది.

# యెమెన్ జాతీయుడి హత్య కేసు

- భారతీయ నర్సు నిమిషాకు ఉరిశిక్ష
- క్షమాభిక్ష తిరస్కరించిన అధ్యక్షుడు
- జూలై 16న ఉరిశిక్ష అమలుకు నిర్ణయం



**న్యూఢిల్లీ,జూలై9( వెలుతురు):**
యెమెన్ జాతీయుడి హత్య కేసులో ఉరిశిక్ష పడిన భారతీయ నర్సు నిమిషా ప్రియకు వచ్చే వారం జూలై 16న ఉరిశిక్ష అమలు చేయనున్నారు. గత సంవత్సరం, కేరళకు చెందిన నిమిషా ప్రియకు యెమెన్ అధ్యక్షుడు మరణశిక్షను ఆమోదించిన విషయం తెలిసిందే. అప్పటి నుండి ఈ విషయాన్ని నిశితంగా పరిశీలిస్తున్నామని, ఆమె కుటుంబ సభ్యులతో క్రమం తప్పకుండా సంప్రదింపులు జరుపుతున్నామని విదేశాంగ మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. సాధ్యమైన అన్ని సహాయాన్ని అందిస్తున్నామని స్పష్టం చేశారు. ఉరిశిక్ష పడిన ప్రియా క్షమాభిక్షను ఆ దేశ అధ్యక్షుడు రషద్ అల్-అలిమి గతంలో తిరస్కించారు. 2017 నుంచి యెమెన్ జైలులో శిక్ష అనుభవిస్తున్న నిమిష ప్రియాకు హత్య నేరానికి గాను 2018లో అక్కడి సుప్రీంకోర్టు ఉరిశిక్ష విధిస్తూ తీర్పు నిచ్చింది. తలాల్ అబ్దో మహదీ అనే యెమెన్ పౌరుడి నుంచి తన పాస్‌పోర్ట్‌ను తీసుకునే క్రమంలో అతడికి మత్తుమందు ఇంజెక్ట్ చేసిన ప్రియా హత్యచేసినట్టు- పోలీసుల విచారణలో వెల్లడయ్యింది. ఈ కేసులోనే ఆమెను దోషిగా నిర్ధారించిన ట్రయల్ కోర్టు.. ఉరిశిక్ష ఖరారు చేసింది. దీనిపై ఆమె అక్కడ సుప్రీంకోర్టులో అప్పీల్ చేయగా.. కింద కోర్టు తీర్పును సమర్థించింది. చివరకు క్షమాభిక్ష కోసం యెమెన్ అధ్యక్షుడికి ప్రియా పెట్టుకున్న అభ్యర్థన తిరస్కరణకు గురయ్యింది. కోచిలో పలువురు ఇళ్లలో పనికి వెళ్లే తన తల్లికి సాయంగా ఉండాలని నిర్ణయించుకున్న నిమిష ప్రియ 19 ఏళ్లు కూడా నిండకుండానే 2008లో యెమెన్‌కు వెళ్లింది. యెమెన్‌కు వెళ్లిన మూడేళ్లకి, కోచికి తిరిగి వచ్చిన నిమిష, టామీ థామస్ అనే ఆటో డ్రైవర్‌ను పెళ్లాడింది. పెళ్లయిన తర్వాత థామస్ కూడా నిమిషతో కలిసి యెమెన్ వెళ్లాడు. అక్కడ ఒక ఎలక్ట్రీషియన్‌కు అసిస్టెంట్‌గా పని చేశారు. అయితే 2012లో నిమిషకు ఒక కూతురు పుట్టాక, యెమెన్‌లో బిడ్డను పెంచడం కష్టమవుతుందని, థామస్ పాపతో కలిసి భారత్‌కు తిరిగి వచ్చేశారు. రెండేళ్ల తర్వాత, 2014లో ఒక బిజినెస్ పార్టనర్‌తో నిమిష సొంతంగా ఒక క్లినిక్‌ను ప్రారంభించారు. యెమెన్‌లో ఒక వ్యాపారాన్ని ప్రారంభించాలంటే స్థానికులు కచ్చితంగా భాగస్వామిగా ఉండాలి. నిమిషకు తలాల్ అబ్దో మాహ్ది అనే వ్యక్తి స్థానిక వ్యాపార భాగస్వామిగా ఉన్నారు. నిమిష కూతురి బాప్టిజం కోసం భారత్‌కు వచ్చినప్పుడు, మాహ్ది కూడా ఆమెతో వచ్చారు. నిమిష ఇంటికి వెళ్ళినప్పుడు తన పెళ్లి ఫోటోలను మాహ్ది దొంగిలించారు. తరువాత నిమిషతో తనకి పెళ్లయినట్లు చిత్రీకరించారు. నిమిషను చిత్రహింసలు పెట్టి, క్లినిక్ ఆదాయం మొత్తం అక్రమంగా తీసేసుకునేవారనే ఆరోపణలు మాహ్ది మీద ఉన్నాయి. మాహ్దికు హానికరమైన మోతాదులో మత్తు మందు ఇచ్చి, తన మృతదేహాన్ని ఛిద్రం చేశారన్న ఆరోపణలు ఎదుర్కొని, 2017లో నిమిష జైలుకు వెళ్లింది.

## సింహాచలంలో ఉత్సాహంగా గిరిప్రదక్షిణ



**సింహాచలం,జూలై9( వెలుతురు):**
సింహాచలం శ్రీవరాహ నృసింహ క్షేత్రంలో గిరి ప్రదక్షిణ అంగరంగవైభంగా సాగింది. ఈ మహోత్సవానికి భక్తులు భారీగా తరలివచ్చారు. బుధవారం ఉదయం 6 గంటల నుంచే వివిధ ప్రాంతాల భక్తులు ఇక్కడికి చేరుకున్నారు. తొలి పావంచా వద్ద అప్పన్న స్వామికి కొబ్బరికాయ కొట్టి 32 కిలోమీటర్ల గిరి ప్రదక్షిణకు బయలుదేరారు. అధికారికంగా మధ్యాహ్నం 2 గంటలకు దేవస్థానం ఆధ్వర్యంలో తొలి పావంచా నుంచి స్వామి వారి పుష్పరథం గిరి ప్రదక్షిణకు బయలుదేరింది. అంతకుముందుగానే భక్తులు ప్రదక్షిణను ప్రారంభించారు. పిల్లాపాపలతో కలసి అంతా ఉత్సాహంగా కదిలారు. దూరాన్ని లెక్కచేయకుండా సాగడం విశేషం. గిరి ప్రదక్షిణలో పాల్గొంటున్న భక్తుల సంఖ్యను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా అధికారులు లెక్కిస్తున్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు 10,700 మంది భక్తులు ఈ గిరి ప్రదక్షిణలో పాల్గొన్నట్లు- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. పౌర్ణమి కావడంతో గిరి ప్రదక్షిణచేపట్టినట్లు తెలుస్తోంది. దీనిని నిరంతరంగా అంటే పక్షం రోజులకోఆరు నిర్వహించాలని భక్తులు కోరుతున్నారు.

## తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ



**తిరుపతి,జూలై9( వెలుతురు):**
తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. బుధవారం స్వామివారి దర్శనం కోసం ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ క్రమంలో శ్రీవారి సర్వదర్శనం కోసం వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని 21 కంపార్టుమెంట్లలో భక్తులు వేచివున్నారు. దీంతో స్వామివారి సర్వదర్శనానికి భక్తులకు 12 గంటల సమయం పడుతోందని ఆలయ అధికారులు తెలిపారు. ఇక, మంగళవారం 78,320 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. వీరిలో 24,950 మంది భక్తులు శ్రీవారికి తలనీలాలు సమర్పించుకున్నారు. నిన్న శ్రీవారి హుండీ ఆదాయం విలువ రూ.4.66 కోట్లు-గా టిటిడి తెలిపింది.

## బాధ్యతలు చేపట్టిన బిజెపి అధ్యక్షుడు మాధవ్

- లెనిన్ సెంటర్‌ను విశ్వనాథ సెంటర్‌గా మార్చాలని డిమాండ్



**విజయవాడ,జూలై9( వెలుతురు):**
భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా పీవీఎన్ మాధవ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ముందుగా తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి భాజపా కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. లెనిన్‌సెంటర్‌లో విశ్వనాథ సత్యనారాయణ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. లెనిన్‌సెంటర్ పేరు మార్చి విశ్వనాథ సత్యనారాయణ పేరు పెట్టాలని ఈ సందర్భంగా మాధవ్ డిమాండ్ చేశారు. భారత దేశానికి ఎలాంటి సంబంధం లేనప్పుడు లెనిన్ పేరు పెట్టాల్సిన అవసరమేంటని ప్రశ్నించారు. ఇటీవలే మాధవ్ బిజెపి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. దగ్గుబాటి పురంధేశ్వరి నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మాధవ్‌కు పార్టీ సీనియర్ నేతలు దగ్గుబాటి పురందేశ్వరి, సోము వీర్రాజు, సత్యకుమార్, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు.

## దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల బంద్

- బంద్‌కు పది ట్రేడ్ యూనియన్ల మద్దతు
- దాదాపు 25కోట్ల మంది విధులు బహిష్కరించినట్లు సమాచారం

**న్యూఢిల్లీ, జూలై9( వెలుతురు):**
కేంద్ర ప్రభుత్వం కార్మికులు, రైతులకు వ్యతిరేకంగా అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా ట్రేడ్ యూనియన్ సంస్థలు బుధవారం దేశవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చాయి. దేశ వ్యాప్తంగా ఉన్న 10 సెంట్రల్ ట్రేడ్ యూనియన్లు బంద్‌లో పాల్గొన్నాయి. ట్రేడ్ యూనియన్లకు రైతు సంఘాలు సైతం మద్దతుగా నిలిచాయి. దేశ వ్యాప్తంగా దాదాపు 25 కోట్ల మంది ప్రభుత్వ ఉద్యోగులు తమ విధుల్ని బహిష్కరించినట్లు సమాచారం. ఇక, కేరళలో బంద్ ప్రభావం బాగా కనిపిస్తోంది. ప్రజా రవాణా వ్యవస్థ పూర్తిగా ఆగిపోయింది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు, షాపులు మూతపడ్డాయి. కోయికోడ్, మలప్పురం, కన్నూర్, కాసర్‌గడ్‌లలో బంద్ పూర్తి స్థాయిలో జరుగుతోంది. రోడ్లు మొత్తం నిర్మానుషంగా మారాయి. ఒడిశా రాష్ట్రంలో సీఐటీ-యూ శ్రేణులు రోడ్లపై నిరసనలు వ్యక్తం చేశాయి. ప్రభుత్వ ఉద్యోగుల కనీస పెన్షన్ 9 వేల రూపాయలు చేయాలని డిమాండ్ చేశాయి. పశ్చిమ బెంగాల్లో ట్రేడ్ యూనియన్ల నిరసలు ఉద్రిక్తతలకు దారి తీస్తున్నాయి. నిరసనకారులు ఓ చోట రోడ్డుపై దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. మిద్నాపూర్ బస్ట్ స్టేషన్‌ను సైతం ముట్టడించారు. బీహార్‌లో అయితే ఏకంగా రైల్వే ట్రాకులపైకి వచ్చి మరీ ఆందోళనకారులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఆర్జేడీ శ్రేణులు దర్భంగాలో నమో భారత్ రైలును ఆపేశాయి. ఇక, ముంబైలో భారత్ బంద్‌ను దృష్టిలో పెట్టుకుని పలు ప్రైవేట్ రంగ సంస్థలు ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇచ్చాయి. తమిళనాడు, కర్ణాటక, ఏపీ, తెలంగాణలలో ట్రేడ్ యూనియన్ల బంద్ ప్రభావం అంతగా కనిపించటం లేదు.

## కల్తీకల్లు బాధితులకు మంత్రిజూపల్లి పరామర్శ

### కల్లు తాయారీదారులను వదలమని హెచ్చరిక



**హైదరాబాద్,జూలై9( వెలుతురు):**
నగరంలో కల్తీ కల్లు వ్యవహారంపై మంత్రి జూపల్లి కృష్ణారావు సీరియస్ అయ్యారు. అమాయకుల ప్రాణాలు తీస్తున్న కల్తీకల్లును అరికడతామని అన్నారు. నగరంలో కలుషితమైన కల్లు తాగి 19 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కాగా బాధితుల్లో ముగ్గురు చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ నేపథ్యంలో చికిత్స పొందుతున్న కల్లు బాధితులని మంత్రి జూపల్లి పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించిందన్నారు. మెరుగైన చికిత్స కోసం బాధితులను నిమ్స్‌కు తరలించి వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న 15 మంది పరిస్థితి నిలకడగా ఉందన్నారు. ఘటనకు కారణమైన కల్లు కాంపౌండ్‌లు సీజ్ చేశామని, కల్లు కాంపౌండ్ నిర్వాహకులను అరెస్టు చేశామని వెల్లడించారు. ఎట్టి పరిస్థితుల్లో దీనికి కారణమైన వారిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. కల్లు శాంపిల్‌ను కెమికల్ టెస్ట్ కోసం ల్యాబ్‌కి పంపినట్లు తెలిపారు. ఎక్సైజ్ శాఖ పరంగా అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కూకట్‌పల్లి ప్రాంతంలో 19 మంది గత ఆదివారం కల్లు తాగారు. అయితే, మరుసటి రోజు ఉదయం నుంచి వారిలో ఒక్కొక్కరిగా అస్వస్థతకు గురయ్యారు. తీవ్రమైన వాంతులు, విరేచనాలతో ఇబ్బంది పడ్డారు. దీంతో వారి కుటుంబ సభ్యులు హుటాహుటిన బాధితులను ఆసుపత్రికి తరలించారు. నిమ్స్ లో 15 మంది చికిత్స పొందుతుండగా, గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇద్దరు మృతి చెందారు. అంతేకాకుండా మరో వ్యక్తి ఇంట్లోనే మృతి చెందారు. మృతులు తులసిరామ్ (47), బొజ్జయ్య (55), నారాయణమ్మ (65)గా గుర్తించారు. మృతులంతా హెచ్‌ఎంటీ- హిల్స్ సాయిచరణ్‌కాలనీకి చెందినవారిగా అధికారులు తెలిపారు.

## విశాఖలో అఖిలపక్ష కార్మిక సంఘాల భారీ ప్రద్రర్శన

- కార్మికులకునష్టం చేసేలా మోడీ విధానాలు

**విశాఖపట్టణం,జూలై9( వెలుతురు):**
కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ,ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా విశాఖ నగరంలో అఖిలపక్ష కార్మిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వేలాది మందితో బుధవారం ప్రదర్శన నిర్వహించారు. దొండపర్తి డిఆర్‌ఎం కార్యాలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ, సంఘం, శరత్ జంక్షన్, గురజాడ జంక్షన్, ఆసీలు మెట్ట జంక్షన్ మీదుగా సాగి జివిఎంసి గాంధీ విగ్రహం వద్దకు చేరింది. ఈ కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, అఖిలపక్ష కార్మిక సంఘాల జెఎసి చైర్మన్ ఎం.జగ్గు నాయుడు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె. ఎస్.వి కుమార్, ఉక్కు పరిరక్షణ పోరాట సమితి చైర్మన్ లు డి. ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎం. మన్మధరావు,ప్రధాన కార్యదర్శి జి.ఎస్.జె అచ్యుతరావు, సిఎఫ్ టియుఐ జాతీయ అధ్యక్షులు ఎన్. కనకారావు, ఐఎఫ్ టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. వెంకటేశ్వర్లు,ఎపిఎఫ్ టియు జిల్లా కార్యదర్శి కె. దేవా, ఎఫిడబ్ల్యూజెఎఫ్ జాతీయ కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, నగర అధ్యక్షులు పి.నారాయణ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. నర్సింగరావు మాట్లాడుతూ, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కార్మికులకు నష్టం చేసే విధానాలను అవలంభిస్తుందని, సంపదనంతా కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతోందని ఆరోపించారు. అందులో భాగంగా 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా




తీసుకువచ్చిందన్నారు. లేబర్ కోడ్స్ అమలు జరిగితే కార్మికులకు సమ్మె చేసే హక్కు, సంఘం పెట్టు-కునే హక్కు, జీతభత్యాలు బేరం ఆడుకునే ప్రాథమికమైన హక్కులు కోల్పోతారని చెప్పారు.అందుకే ఈరోజు దేశవ్యాప్తంగా కార్మిక చట్టాలను వ్యతిరేకిస్తూ సమ్మె జరుగుతుందన్నారు. ఉక్కు పరిరక్షణ పోరాట సమితి చైర్మన్ డి.ఆదినారాయణ మాట్లాడుతూ,మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను కార్మిక వర్గం ఐక్యంగా ఎదుర్కోవలసిన సమయం వచ్చిందన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడే మోడీ వంటి ప్రభుత్వం రాలేదని ఆరోపించారు. ఉక్కు పరిరక్షణ పోరాట సమితి చైర్మన్ మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ, లేబర్ కోడ్స్ రద్దు అయ్యే వరకు పోరాటాన్ని ఆపేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్,ఆటో వర్కర్స్, ఆశా, అంగన్వాడి, మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్, మధ్యాహ్న భోజన పథకం తదితర సంఘాల కార్మికులు, ముఖ్యంగా మహిళా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించి పేద ప్రజలను ఆదుకోవాలి..

- మాలల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెన్నం సుధాకర్

**ఆళ్లగడ్డ జూలై9( వెలుతురు):**
ఎస్సీ ఎస్టీ కులాల పైన నాయకులు వివక్షత చూపడం వెంటనే మానుకోవాలని రాష్ట్ర మాలల సంక్షేమ అభివృద్ధి సంఘం (పెన్నం సుధాకర్ వర్గం) రాష్ట్ర అధ్యక్షులు పెన్నం సుధాకర్ డిమాండ్ చేశారు. ఆళ్లగడ్డ లోని అంబేద్కర్ సర్కిల్ వద్ద బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరలు మండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పేద ప్రజలు ఏమీ కొని తినలేని పరిస్థితి ఏర్పడిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ధరలను తగ్గించాలని సూచించారు. గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి ఎందరో పేదలకు ఉచిత వైద్యం అందించగా ప్రస్తుతం ఆరోగ్యశ్రీ పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేయలేక నీరు కారుస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. పక్కనున్న తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ సేవలు అమలు చేస్తూ ముందంజలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షుడు కమతం నాగేష్ తాలూకా అధ్యక్షుడు యాదవాడ ఇమ్మానియేల్, వైస్ ప్రెసిడెంట్ కరుణాకర్, సెక్రటరీ ఓబులేసు ట్రెజరర్ గుర్రం సామెల్, గౌరవ అధ్యక్షుడు సాగర్, మహిళా అధ్యక్షురాలు సుజాత, నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగేష్, రాయలసీమ అధ్యక్షుడు నేగల యేసు , జిల్లా సెక్రటరీ వినోద్, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

## నటులు శ్రీకాంత్, కృష్ణలకు బెయిల్

- షరతలుతో కూడిన బెయిల్ ఇచ్చిన హైకోర్టు



**చెన్నై,జూలై9( వెలుతురు):**
డ్రగ్స్ కేసులో నటులు శ్రీకాంత్, కృష్ణకు మద్రాస్ హైకోర్ట్ షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. చిత్ర పరిశ్రమలో కలకలం రేపిన డ్రగ్స్ కేసులో నటులు శ్రీకాంత్, కృష్ణకు మద్రాస్ హైకోర్ట్ షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. డ్రగ్స్ సేవించిన ఆరోపణలతో గత జూన్‌లో శ్రీకాంత్, కృష్ణను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిద్దరి వ్యక్తిగత బెయిల్ పిటిషన్లపై బుధవారం మద్రాస్ హైకోర్టులో విచారణ జరిగింది. మరోవైపు, ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తు కొనసాగుతోంది. జూన్ 23వ తేదీన శ్రీకాంత్‌ను చెన్నై నగరంలోని డ్రగ్ నెట్‌వర్క్‌లో పాలుపంచుకున్నారనే ఆరోపణలతో నంగనల్లూరు పోలీసులు అరెస్ట్ చేశారు. వారం రోజుల తర్వాత కృష్ణ, ఆయన సహచరుడిని కూడా అదే కేసులో బ్యాంక్ లావాదేవీలు, సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా పోలీసులు అరెస్ట్ చేశారు. మద్రాసు హై కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో నటు-లు శ్రీకాంత్, కృష్ణ విడదల అయ్యారు.

## ఎసిబి వలలో మహిళా అధికారి

- 8 వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత

**హైదరాబాద్,జూలై9( వెలుతురు):**
రాష్ట్రంలో ఏసీబీ దూకుడు పెంచింది. వేలకు వేలు జీతాలు వస్తోన్న అడ్డదారుల్లో లంచాలు తీసుకుంటున్న అవినీతి అధికారుల భరతం పడుతోంది. ఈ క్రమంలోనే ఏసీబీ అధికారులకు మరో అవినీతి అధికారి చిక్కారు. పని మీద వచ్చిన ఓ వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మాదాపూర్ సర్కిల్ డిప్యూటీ స్టేట్ టాక్స్ ఆఫీసర్‌గా పని చేస్తోన్న సుధా ఓ కంపెనీకు సంబంధించిన జీఎస్టీ రిజిస్ట్రేషన్ ప్రాసెస్ చేయడానికి వచ్చిన వ్యక్తిని రూ.8 వేలు లంచం డిమాండ్ చేసింది. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఈ మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు హైదరాబాద్ నాంపల్లిలోని గగన్ విహార్‌లో సదరు వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా సుధాను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం గగన్ విహార్‌లో తనిఖీలు చేశారు. నిందితురాలు సుధాపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇటీవల ఏసీబీకి చిక్కుతున్న వారిలో ఎక్కువగా మహిళా ఆఫీసర్లు ఉండటం గమనార్హం.

## కార్మిక చట్టాలను నిర్వీర్యం చేయడం

- భగ్గుమన్న కార్మిక సంఘాలు

**కర్నూలు,జూలై9( వెలుతురు):**
పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేయడం కేంద్ర ప్రభుత్వానికి తగదు అంటూ కార్మిక సంఘాలు భగ్గుమన్నాయి. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఎర్రజెండాల చేతబూని నిర్వహించిన ప్రదర్శన ఆదోని వీధులు ఎరుపెక్కాయి. పట్టణంలోని అనంత మంగళం స్వామి ఆలయం నుండి సిఐటియుసి, ఏఐటీ-యూసీ, ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో సాగిన ర్యాలీలో మా కోరికలు న్యాయమైన అంటూ అంగన్వాడీలు ఆశ వర్కర్లు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజయ్ బాబు ఐఎప్టియు నాయకులు మల్లికార్జున మాట్లాడారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీ-కరణ చేయడం వల్ల ఉద్యోగులు నష్టపోతారన్నారు స్కీం లో పనిచేసే కార్మికులకు గుర్తించి కలిసి వేతనం అమలు చేయాలన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ రద్దుచేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు తిప్పన గోపాల్ రామాంజనేయులు వీరారెడ్డి ఏఐటియుసి నాయకులు వెంకప్ప ఐ ఎఫ్ టి యు నాయకులు వెంకప్ప, మణి నాయకులు ఈరన్న వీరేష్ లక్ష్మణ్ లింగన్న అజీమ్ ఖాన్ వీరేష్ , కృష్ణమూర్తి, సుదర్శన్, వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, అంగన్వాడి నాయకురాళ్లు వెంకటమ్మ, వరలక్ష్మి, సోమక్క, గీత, శారద ,జానకి, లక్ష్మి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాళ్ళు సుకన్య లావణ్య లతా రాజేశ్వరి ఆటో యూనియన్ నాయకులు హనుమంతు తదితరులు ఉన్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com